సూర్య 18వ వసంతంలోకి ...
www.suryaa.com
visit us @ http://epaper.suryaa.com
# సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
బుధవారం | 4 జూన్ 2025 | విజయవాడ సంపుటి 18 | సంచిక 222 | పేజీలు 8+8 | వెల: రూ. 6.50
Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

అనుగ్రహం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : ఉత్తరాయణం - వసంత ఋతువు, జ్యేష్ఠ శుద్ధ నవమి రా.1.44, ఉత్తర పూర్తి వర్జ్యం మ.11.34 నుంచి 1.17 వరకు
రాహుకాలం మ.12.00 నుంచి 1.30 వరకు దుర్ముహూర్తం ఉ.11.31 నుంచి 12.23 వరకు

## 18 ఏళ్ల నిరీక్షణకు తెర
# ఐపీఎల్ టైటిల్ ఆర్సీబీదే





- ఫైనల్లో పంజాబ్ కింగ్స్‌పై ఆర్సీబీ గెలుపు
- విరాట్ కోహ్లీ చిరకాల స్వప్నం సాకారం
- అహ్మదాబాద్‌లో బెంగళూరు అభిమానుల సంబరాలు
- లక్ష్య ఛేదనలో తడబడ్డ పంజాబ్
- కోహ్లీకి ఆనందం... శ్రేయాస్‌కు నిరాశ!
- ఉత్కంఠభరిత విజయం
- విరాట్ కోహ్లీ ఆనందభాష్పాలు
- ఆర్సీబీ గెలిచిన తరవాత భావోద్వేగానికి లోనైన కెప్టెన్
- షషాంక్ సింగ్ ధాటిగా పోరాడినా...
- జోష్ హేజిల్‌వుడ్ ఆఖరి ఓవర్ మ్యాజిక్



వివరాలు-9లో

### యుద్ధంలో నష్టాలు కాదు
## ఫలితాలే ముఖ్యం

- ఎనిమిది గంటల్లో ముగిసిన పాక్‌పై జరిపిన ఆపరేషన్లు
- పాక్ కాల్పుల విరమణకు పిలుపునివ్వాల్సి వచ్చింది
- భారత్‌పై విషం చిమ్మిన పాక్ ఆర్మీ చీఫ్

వివరాలు-6లో

# గ్లోబల్ డిజిటల్ లీడర్‌గా భారత్

- దేశంలో స్టార్టప్ అభివృద్ధి, టెలీ కమ్యూనికేషన్స్, డిజిటల్ స్కిల్స్‌కు ప్రోత్సాహం
- డేటా ప్రొటెక్షన్ చట్టంతో బ్రిక్స్ దేశాల మధ్య సైబర్ భద్రత మరింత బలోపేతం
- కేంద్ర కమ్యూనికేషన్స్, గ్రామీణాభివృద్ధి శాఖ సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని



6లో

## బ్రహ్మపుత్ర నీటిని ఆపేస్తారా?

- పాక్ కొత్త కుట్రలు చేస్తూ చైనాపై వత్తడి చేస్తోంది
- పాక్ వార్నింగ్‌పై భగ్గుమన్న అసోం సీఎం హిమంత బిశ్వశర్మ
- ఆ నదికి ఆయువుపట్టు భారతలోనే ఉందని తెలుసుకోండి



6లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

### ఫిషింగ్ హార్బర్లను రాష్ట్ర
# సంపదగా తీర్చిదిద్దండి



2లో

- తొలిదశలో కుప్పం, దగదుర్తి, అమరావతి, శ్రీకాకుళం ఎయిర్ పోర్టుల నిర్మాణం
- పీపీపీ విధానంలో రద్దీకి అనుగుణంగా రాష్ట్ర రహదారుల విస్తరణ
- పోర్టులు, ఎయిర్ పోర్టులు, ఫిషింగ్ హార్బర్లపై సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు

రాష్ట్రంలో నిర్మాణంలో ఉన్న మచిలీపట్నం, రామయపట్నం, మూలపేట పోర్టుల మొదటి దశ పనులు, అలాగే కాకినాడ గేట్ వే పోర్టు పనులు వచ్చే ఏడాది డిసెంబర్ కల్లా పూర్తి చేయాలని... మరో వైపు జువ్వలదిన్నె, నిజాంపట్నం, మచిలీపట్నం, ఉప్పాడ ఫిషింగ్ హర్బర్ల మొదటి దశ పనులు పూర్తి చేయాలని ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశిం చారు. పోర్టులు, ఫిషింగ్ హార్బర్లు మన రాష్ట్ర సంపదని... వాటి నిర్మాణం త్వరగా పూర్తిచేసి వినియోగంలోకి తీసుకురావాల్సిన అవసరం ఉందని చెప్పారు.

### అమెరికా అధ్యక్షుడికి
## లొంగిపోతారా?



6లో

- ట్రంప్ ఫోన్ కాల్‌తో కాల్పుల విరమణ ప్రకటించారు
- పాకిస్థాన్ ఉగ్రమూకల పీచమణిచేందుకు భారత సైన్యం చేసిన ఆపరేషన్ సిందూర్
- ప్రధాని మోడీపై కాంగ్రెస్ అగ్రనేత, ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఘాటు వ్యాఖ్యలు

### నైతికంగా
# పతనమైన జగన్

- సీఎం చంద్రబాబుపై నోరుజారితే తగిన గుణ పాఠం చెబుతామని హెచ్చరిక
- రౌటీ షీటర్లకు పరామర్శతో అరాచకాలకు ప్రోత్సాహమిచ్చినట్లే
- 5 ఏళ్ల అసమర్థ పాలనలో అన్ని వర్గాలకు అన్యాయం
- దళితులను ఏనాడూ పట్టించుకోలేదు
- ఉనికి కోసమే కుల, శవ రాజకీయాలు
- పథకాల అమలుపై చర్చకు సిద్ధమా : మంత్రి సవిత సవాల్

నిజాయితీకి నిలువెత్తురూపమైన సీఎం చంద్రబా బునాయుడు గురించి నోటికొచ్చిన మాట్లాడితే తగిన గుణపాఠం చెబుతాం... ఖబడ్దార్ జగర్ రెడ్డి అని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి సవిత హెచ్చరించారు.



2లో

## అంతా ఇంతే!




రెడ్ అంటే భయపడుతున్నారు ఎల్లో బుక్ రాద్దాం సార్

### విజయవాడలో
## రేషన్ షాపుల తనిఖీలు



3లో

- మూడు రోజుల్లో 42.14 శాతం మందికి రేషన్ సరఫరా
- వృద్ధులు, దివ్యాంగులకు ఇంటి వద్దనే రేషన్ అందజేత
- రేపు దీపావళి సంక్రాంతి కలిసినట్టు పండగ చేసుకుందాం
- పౌర సరఫరా శాఖామంత్రి నాదెండ్ల మనోహర్

### 9న సీమ జిల్లాల్లో
# షర్మిల పర్యటన

- స్థానిక ఎన్నికలకు సన్నాహం
- చిత్తూరులో తొలి సమావేశం
- 7చోట్ల జిల్లా పార్టీ సమావేశాలు



2లో

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షు రాలు వైఎస్ షర్మిల తమ పార్టీని రాబోయే స్థానిక ఎన్నికలకు సన్నద్ధం చేసే లక్ష్యంతో మొదలుపెట్టిన రాష్ట్ర పర్యటనను రాయ లసీమ నుంచి ప్రారంభించనున్నా రు. ఈనెల 9వ తేదీన చిత్తూరులో మొదలు పెట్టే ఆ పర్యటన అయిదు రోజులపాటు రాయలసీమ జిల్లాల్లో కొనసాగనున్నది. ఆసందర్భంగా రాయలసీమ పరిధిలోని జిల్లాల్లో 7చోట్ల జిల్లా పార్టీ కార్యవర్గ సమావేశాలు నిర్వహించనున్నారని ఆ పార్టీ వర్గాలు తెలిపాయి.

### దళితుల పట్ల
## జగన్ మొసలి కన్నీరు



3లో

- జగన్ చరిత్రను ఎవ్వరూ మర్చిపోలేదు
- తల్లి, చెల్లిని మోసం చేసిన వ్యక్తి
- మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి

వైసీపీ అధ్యక్షుడు మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి దళితులపై దాడులంటూ మొసలి కన్నీరు కారుస్తున్నారని.. దళితులను జగన్ దగా చేసిన చరిత్ర ఎవ్వరూ మర్చిపోలేరని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి అన్నారు. ఈ సందర్భంగా మంగళవారం ఉదయం మంత్రి అమరావతిలో మీడియాతో మాట్లాడారు.

### మంత్రి గొట్టిపాటితో
## ఆస్ట్రేలియన్ ప్రతినిధుల భేటీ



2లో

- పునరుత్పాదక విద్యుత్ రంగంలో నైపుణ్యాభివృద్ధిపై చర్చ
- ఉమ్మడి కార్యచరణతో నైపుణ్యాభివృద్ధి శిక్షణకు హామీ

గుంటూరు జిల్లా తాడేపల్లిలోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో మంగళవారం జరిగిన భేటీలో పలు అంశాలపై చర్చిం చారు. సోలార్ తో పాటు పునరుత్పాదక విద్యుత్ రంగాల్లో నైపుణ్యాభివృాఎద్ధికి ఉన్న అవకాశాలపై ఈ భేటీలో చర్చించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం పునరుత్పాదక విద్యుత్ ఉత్పత్తికి చాలా ప్రాధాన్యం ఇస్తుంది మంత్రి గొట్టిపాటి ఆస్ట్రేలియన్ కాన్సులేట్ ప్రతినిధులకు వివరించారు.



## రేషన్ కార్డుతో సంబంధం లేకుండా ఆరోగ్యశ్రీ కార్డుల జారీకై ప్రతిపాదనలు

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : తెల్ల రేషన్ కార్డుతో సంబందం లేకుండా ఎన్.టి.ఆర్.ఆరోగ్యశ్రీ కార్డులను జారీ చేస్తే రేషన్ బియ్యం స్మగ్లింగ్ ను పూర్తి స్థాయిలో అరికట్టే అవకాశం ఉంటుందని ఆంధ్రప్రదేశ్ శాసనసభ పిటిషన్ల కమిటీ అభిప్రాయ పడుతున్నట్లు ఆ కమిటీ చైర్మన్ మరియు ఆంధ్ర ప్రదేశ్ శాసనసభ డిప్యూటీ స్పీకర్ కె. రఘు రామకృష్ణ రాజు తెలిపారు. ఇదే విషయాన్ని ప్రస్తావిస్తూ రాష్ట్ర ప్రభుత్వానికి తమ కమిటీ త్వరలోనే ప్రతిపాదనలు పంపనున్నట్లు ఆయన తెలిపారు. మంగళవారం రాష్ట్ర శాసన సభలో ప్రాంగణంలోని తమ ఛాంబరులో కమిటీ సభ్యులు అనకాపల్లి ఎమ్మెల్యే కొణ తాల రామకృష్ణ మరియు విశాఖపట్నం ఉత్తర ఎమ్మెల్యే పి విష్ణు కుమార్ రాజుతో కలిసి ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ ఈ విషయాన్ని వెల్లడి చేశారు. రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగులు మినహా తెల్ల రేషన్ కార్డు కలిగిన కుటుంబాలకు ఏడాదికి రూ.25 లక్షల వరకూ ఆరోగ్య భీమాని ప్రభుత్వం కల్పి స్తున్న నేపథ్యంలో ఎన్.టి.ఆర్.ఆరోగ్యశ్రీ కార్డులను పొందేందుకు ప్రజలకు పెద్ద ఎత్తున మక్కువ చూపుతున్నారన్నారు. ప్రతి ప్రభుత్వ పథకాని తెల్ల రేషన్ కార్డే ప్రాతిపదికగా తీసుకోవడం వల్ల తెల్ల రేషన్ కార్డు అవసరం లేని వారు కూడా ఈ కార్డును తీసుకోవడం వల్ల రేషన్ బియ్యం దుర్వినియోగం అవ్వడమే కాకుండా భారీ ఎత్తున రేషన్ బియ్యం స్మగ్లింగ్ కు దారితీస్తున్నట్లు ఆయన తెలిపారు. ఇదే విషయాన్ని ఆయా శాఖల ఉన్నతాధికారులు కూడా ఒప్పు కుంటూ హెల్త్ కార్డు జారీ విషయంలో తెల్ల రేషన్ కార్డును డిలింక్ చేస్తే మంచి ఫలితాలు ఉంటాయన్ అభిప్రాయాన్ని వారు కూడా వ్యక్తం చేశారని ఆయన తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా దాదావు 1.70 కోట్ల ప్యామిలీలు ఉన్నా యని, వాటిలో దాదావు 1.48 కోట్ల కుటుంబాలకు తెల్ల రేషన్ కార్డులు ఉన్నట్లు ఆయ న తెలిపారు. ఎటు వంటి సహకారం లేకుండా రాష్ట్ర ప్రభుత్వం రేషన్ బియ్యం పంపిణీకై దాదావు రూ.5,100 కోట్లను వెచ్చిస్తున్నదని, దీనిలో దాదావు రూ.2 వేల కోట్ల వరకూ ఆదాచేసే అవకాశం ఉంటుందన్నారు. ఆ డబ్బులను విద్య, వైద్యంపై ఖర్చుపెట్టేందుకు అవకాశం ఏర్పడుతుందని ఆయన అభిప్రాయపడ్డారు.

# ఫిషింగ్ హార్బర్లను రాష్ట్ర సంపదగా తీర్చిదిద్దండి

**● వచ్చే ఏడాదికి 4 పోర్టులు, 4 హార్బర్లు సిద్ధం చేయండి ● తొలిదశలో కుప్పం, దగదుర్తి, అమరావతి, శ్రీకాకుళం ఎయిర్ పోర్టుల నిర్మాణం ● పీపీపీ విధానంలో రద్దీకి అనుగుణంగా రాష్ట్ర రహదారుల విస్తరణ ● జాతీయ రహదారులతో అన్ని రాష్ట్ర రహదారులు అనుసంధానం ● త్వరలో ఏపీ లాజిస్టిక్స్ కార్పొరేషన్ ఏర్పాటు ● పోర్టులు, ఎయిర్ పోర్టులు, ఫిషింగ్ హార్బర్లపై సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు**



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిది : రాష్ట్రంలో నిర్మాణంలో ఉన్న మచిలీపట్నం, రామయపట్నం, మూలపేట పోర్టుల మొదటి దశ పనులు, అలాగే కాకినాడ గేట్ వే పోర్టు పనులు వచ్చే ఏడాది డిసెంబర్ కల్లా పూర్తి చేయాలని... మరో వైపు జువ్వలదిన్నె, నిజాంపట్నం, మచిలీపట్నం, ఉప్పాడ ఫిషింగ్ హార్బర్ల మొదటి దశ పనులు పూర్తి చేయాలని ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశిం చారు. పోర్టులు, ఫిషింగ్ హార్బర్లు మన రాష్ట్ర సంపదని... వాటి నిర్మాణం త్వరగా పూర్తిచేసి వినియోగంలోకి తీసుకురావాల్సిన అవసరం ఉందని చెప్పారు. రాష్ట్రంలో ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న పోర్టులు, ఫిషింగ్ హార్బర్ల పనుల పురోగతిపై ముఖ్య మంత్రి మంగళవారం ఉండవల్లిలోని క్యాంపు కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. పోర్టుల ఆపరేషన్-మెయింటెనెన్స్‌పైనా అధికారులతో చర్చించారు. మత్స్యకారులకు ఎలాంటి ఇబ్బంది తలెత్తకుండా...ఆ ప్రాంతానికి మరింత ఆదాయం సమకూ ర్చేలా ఫిషింగ్ హార్బర్లను మైనర్ పోర్టులుగా అభివృాఎద్ధి చేసే అంశాన్ని పరిశీలించాలని అధికారులకు ముఖ్య మంత్రి సూచించారు. రాష్ట్రంలో కొత్తగా నిర్మించ తలపెట్టిన కుప్పం, దగదర్తి, అమరావతి, శ్రీకాకుళం(పలాస) ఎయిర్ పోర్టుల నిర్మాణం ముందుగా చేపట్టాలని ముఖ్యమంత్రి అధికారులకు నిర్దేశించారు. రాష్ట్రంలో పోర్టులు, ఫిషింగ్ హార్బర్లు మొత్తం కలిపి 20కి తగ్గకుండా, అలాగే 14 ఎయిర్ పోర్టులు ఉండేలా చూడాలని చెప్పారు. ట్రాఫిక్ రద్దీకి అనుగుణంగా రాష్ట్ర రహదారుల విస్తరణ చేపట్టాలని, వాటిని జాతీయ రహదా రులతో అనుసంధానించాలని ముఖ్యమంత్రి సూచించారు. పీపీపీ విధానంలో వీటిని అభివృాఎద్ధి చేయాల న్నారు. రోడ్లు, పోర్టులు, ఎయిర్ పోర్టులు, ఫిషింగ్ హార్బర్ల అభివృాఎద్ధే లక్ష్యంగా త్వరలో ఏపీ లాజిస్టిక్స్ కార్పొరేషన్ ఏర్పా ు చేయాలని అన్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో టూరిజం అభివృాఎద్ధి చెందేలా హెలీ పోర్టుల ఏర్పాటుకు ప్రణాళిక రూపొంది ంచాలని ఆదేశించారు. మచిలీపట్నం పోర్టు మొదటి దశ పనులు 43.25 శాతం పూర్తి కాగా వచ్చే ఏడాది నవంబర్ నాటికి మొత్తం పనులు పూర్తికానున్నాయని అధికారులు సీఎంకు వివరించారు. రామయపట్నం పోర్టు మొదటి దశ పనులు 63.89 శాతం, మూలపేట పోర్టు మొదటి దశ పనులు 46.59 శాతం, కాకినాడ గేట్ వే పోర్టు పనులు 29.92 శాతం పూర్తయ్యాయని తెలిపారు. అలాగే జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ మొదటి దశ నిర్మాణం పనులు 97.72 శాతం, నిజాంపట్నం ఫిషింగ్ హార్బర్ మొదటి దశ పనులు 81.17 శాతం, మచిలీపట్నం ఫిషింగ్ హార్బర్ మొదటి దశ పనులు 69.20 శాతం, ఉప్పాడ ఫిషింగ్ హార్బర్ మొదటి దశ పనులు 78.94 శాతం పూర్తయ్యాయని అధికారులకు సీఎంకు తెలియజేశారు.

## జూలై 2 నుంచి విజయవాడ-కర్నూలు
# విమాన సర్వీసులు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రాయలసీమను అన్నివిధాలా అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఎంతో కృషి చేస్తోందని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి.భరత్ అన్నారు. మంగళగిరిలోని ఏపీఐఐసీ కార్యాలయంలో మంత్రి టి.జి భరత్ విజయవాడ %-% కర్నూలు విమాన సర్వీసుల షెడ్యూల్ పోస్టర్‌లను విడుదల చేశారు. జూలై 2వ తేదీ నుండి విజయవాడ నుండి కర్నూలు జిల్లా ఓర్వకల్లు విమానాశ్రయానికి విమాన సర్వీసులు నడిపేందుకు ఇటీవలే కేంద్ర విమానయాన శాఖ అంగీకరించింది. వారంలో మూడు రోజుల పాటు ఈ విమాన సర్వీసు నడుస్తుందని ఇండిగో ప్రతినిధులు తెలిపారు. విజయవాడలో మధ్యాహ్నం 03.45 గంటలకు బయలుదేరి ఓర్వకల్లుకు 04.50 గంటలకు చేరుకుంటుందని, 05.10 గంటలకు ఓర్వకల్లులో బయలుదేరి విజయవాడకు 06.15 గంటలకు చేరుకుంటుందని తెలిపారు. విమాన టికెట్ ధర రూ.2533 నుండి మొదలవుతాయని చెప్పారు. ఈ సందర్భంగా మంత్రి టి.జి భరత్ మాట్లాడుతూ%ా% రాయలసీమలో భారీగా పరిశ్రమలు రానున్నాయని తెలిపారు. లేపాక్షి నుండి కొప్పర్తి, ఓర్వకల్లు వరకు ఇండస్ట్రియల్ కారిడార్ ఎంతో అభివృద్ధి చెందనుందని చెప్పారు. ఈ ప్రాంతంలో డిఫెన్స్, డ్రోన్, ఎలక్ట్రిక్, గ్రీన్ ఎనర్జీకి సంబంధించిన పరిశ్రమలు వస్తాయన్నారు. ఇప్పటికే వేల కోట్ల రూపాయల పెట్టుబడులు వచ్చినట్లు తెలిపారు. ఓర్వకల్లులో సెమీకండక్టర్ల పరిశ్రమ రాబోతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం 2.%ా% పాలసీ విడుదల చేసిన వెంటనే ఈ పరిశ్రమకు సంబంధించిన పనులు ప్రారంభమవుతాయన్నారు. ఓర్వకల్లుకు విమాన సర్వీసు ఉండటం వల్ల పారిశ్రామికవేత్తలు, సీనియర్ ఐఏఎస్ అధికారుల రాకపోకలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. త్వరలోనే హైకోర్టు బెంచ్ కర్నూలులో ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి టి.జి భరత్ తెలిపారు. హైకోర్టు బెంచ్ ఏర్పాటు ప్రక్రియ కొనసాగుతోందన్నారు. మొదటగా ప్రతి సోమ, బుధ, శు క్రవారాల్లో ఇండిగో విమాన సర్వీసు నడుస్తుందన్నారు. రానున్న రోజుల్లో ప్రతి రోజూ విమాన సర్వీసు అందుబాటులో ఉండేలా తమ ప్రభుత్వం కృషి చేస్తుందని మంత్రి టి.జి భరత్ చెప్పారు. ఈ కార్యక్రమంలో ఇండిగో విజయవాడ సేల్స్ మేనేజర్ మోహిత్ కృష్ణ, కర్నూలు సేల్స్ మేనేజర్ రవిబాబు, విమానాశ్రయ అసిస్టెంట్ మేనేజర్ సుభాని, సుజన్ పాల్గొన్నారు.

# నైతికంగా పతనమైన జగన్



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : నీతి, నిజాయితీకి నిలువెత్తురూపమైన సీఎం చంద్రబా బునాయుడు గురించి నోటికొచ్చిన మాట్లాడితే తగిన గుణపాఠం చెబుతాం... ఖబడ్దార్ జగన్ రెడ్డి అని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి సవిత హెచ్చరి ంచారు. రౌడీ షీటర్లకు, గంజాయి గ్యాంగ్ కు పరామర్శ చేసి నైతికంగా పతనమైన రాజకీయ నాయకుడివని మండిపడ్డారు. అమరావతిలోని రాష్ట్ర సచివాలయంలో మంగళవారం నిర్వహి ంచిన విలేకరుల సమావేశంలో మంత్రి సవిత మాట్లాడారు. దెయ్యాలు వేదాలు వల్లిస్తున్నట్లు జగన్ రెడ్డి రాజ్యాంగం, చట్టం గురించి మాట్లాడు తున్నారని ఎద్దేవా చేశారు. ప్రజలు సైతం జగన్ రెడ్డి మాటలను విని నవ్వుకుం టున్నా రన్నారు. అయిదేళ్ల పాలనలో నా ఎస్సీలు, నా ఎస్టీ లు, నా బీసీలు, నా మైనార్టీలంటూ అన్ని వర్గాల నూ జగన్ మోసం చేశారన్నారు. దళితులను అన్ని విధాలా అన్యాయం చేశారన్నారు. ఎస్సీ సబ్ ప్లాన్ నిధులను దారి మళ్లించారన్నారు. ఎస్సీ కార్పొ రేషన్‌ను నిర్వీర్యం చేశారన్నారు. 2014-19లో అమలు చేసిన 27 పథకాలను, దళిత యువతకు స్వయం ఉపాధి పథకాలను నిలిపేశారని మండిపడ్డారు. జగన్ పాలనలో గతంలో ఎన్నడూ లేనంతగా దళితులపై దాడులు జరిగాయన్నారు. దళిత మహిళలపై అఘాయి త్యాలు సైతం చోటుచేసుకున్నాయ న్నారు. ఇన్ని జరిగినా ఏనాడూ దళితులను పరామర్శించిన పాపాన జగన్ పోలేదన్నారు. మాస్క్ అడిగిన పాపానికి దళిత వైద్యుడు డాక్టర్ సుధాకర్ ను మానసికంగా హింసించి చంపారన్నారు. దళిత డ్రైవర్ ను డోర్ డెలవరీ చేసిన ఘనత కూడా వైసీపీ నాయకుడి దేనన్నారు. జగన్ కు కుల, శవ రాజకీయాలు చేయడం అలవాటైపోయిందని, అందుకే ఆయ నను ప్రజలు పక్కనబెట్టారని అన్నా రు. దిగజా రుడు రాజకీయాలు మానుకోవాలని హితవు పలికారు. జగన్ పరామర్శించిన వారి దాడిలో గాయపడిన కానిస్టేబుల్ కూడా దళితుడేనన్నారు. ఆయననెందుకు పరామర్శిం చలేదని ప్రశ్నిం చారు. అయిదేళ్లలో ఎంతమంది దళితులను జగన్ రెడ్డి పరామర్శించాడో చర్చించడానికి సిద్ధమా..? అని మంత్రి సవిత సవాల్ విసిరారు.

**అరాచకాలకు జగన్ ప్రోత్సాహం**

జగన్ రౌడీ షీటర్‌లను పరామర్శించడం అంటే అరాచకాలను ప్రోత్సహించడమే అని మంత్రి సవిత తెలిపారు. జగన్ పరామర్శించిన చేబ్రోలు జాన్ విక్టర్‌పై 9, నవీన్ అలియాస్ కిల్లర్‌పై 11, దోమ రాకేష్‌పై 8 కేసులు ఉన్నాయన్నారు. అటువంటి క్రిమినల్స్ ను పరామర్శించడం జగన్ కే చెల్లిందన్నారు. తండ్రి శవాన్ని పక్కనబెట్టుకుని, కుర్చీ కోసం పాకులాడరన్నారు. బాబాయిపై గొడ్డలిపోటు వేసి, నారా వారి రక్త చరిత్ర అంటూ తప్పుడు కథనాన్ని ప్రచురించి, సానుభూతి రాజకీయాలు చేశాడన్నారు. అన్నమయ్య జిల్లాలో డ్యాం కొట్టుకుపోయి 42 మంది చనిపోతే ఎందుకు పరామర్శించ లేదని ప్రశ్నించారు. తల్లికి, చెల్లికి వెన్నుపోటు పొడిచింది జగన్ కాదా..? అని ప్రశ్నించారు. ప్రజలు ఎందుకు బుద్ధి చెప్పారో జగన్ ఇప్పటికైనా తెలుసుకోవాలని హితవు పలికారు. వైఎస్ వివేకా హత్య కేసులో ఎందుకు న్యాయం చేయలేదని నిలదీశారు.

**ఖబడ్దార్ జగన్...**

నిజాయితీకి నిలువెత్తు నిదర్శనం సీఎం చంద్రబాబు అని, ఆయన ఇష్టారాజ్యంగా నోరుజారి మాట్లాడితే సరైన గుణపాఠం చెబుతామని...ఖబడ్దార్ జగన్ అని మంత్రి సవిత హెచ్చరించారు. సీఎం చంద్రబాబును అక్రమ కేసులతో అరెస్టు చేసినప్పుడు ప్రపంచ వ్యాప్తంగా ఎటువంటి వచ్చిన స్పందన వచ్చిందో తెలియదా..? జగన్ అని ప్రశ్నించారు. సీఎం చంద్రబాబు గురించి మాట్లాడే అర్హత జగన్ రెడ్డికి లేదన్నారు.

## 9న సీమ జిల్లాల్లో షర్మిల పర్యటన ప్రారంభం



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్యప్రధాన ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షు రాలు వైఎస్ షర్మిల తమ పార్టీని రాబోయే స్థానిక ఎన్నికలకు సన్నద్ధం చేసే లక్ష్యంతో మొదలుపెట్టిన రాష్ట్ర పర్యటనను రాయ లసీమ నుంచి ప్రారంభించనున్నా రు. ఈనెల 9వ తేదీన చిత్తూరులో మొదలు పెట్టే ఆ పర్యటన అయిదు రోజులపాటు రాయలసీమ జిల్లాల్లో కొనసాగనున్నది. ఆసందర్భంగా రాయలసీమ పరిధిలోని జిల్లాల్లో 7చోట్ల జిల్లా పార్టీ కార్యవర్గ సమావేశాలు నిర్వహించనున్నారని ఆ పార్టీ వర్గాలు తెలిపాయి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన అనంతరం రాష్ట్రంలో 2014, 2019 వరుస ఎన్నికల్లో ఘోర పరాజయాలను చవిచూసిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకత్వాన్ని స్వీకరించిన వైఎస్ షర్మిల 2024 ఎన్నికల్లో కూడా పార్టీని ఓటమి నుంచి కాపాడలేకపోయారు. ఆ ఎన్నికల్లో కడప లోక్ సభ నియోజకవర్గం నుంచి పోటీ చేసిన షర్మిల మూడో స్థానానికి పరిమితం కావాల్సివచ్చింది. అన్నింటికన్నా ముఖ్యంగా దశాబ్దాల తరబడి రాష్ట్రాన్ని ఏలిన కాంగ్రెస్ పార్టీ గత పదేళ్ల మధ్య కాలంలో జరిగిన స్థానిక ఎన్నికల్లో నామమాత్రపు పోటీకి పరిమితం కావడం ఆ పార్టీ దుస్థితికి అద్దం పడుతుంది. మరోవైపు పార్టీకి పూర్వవైభవం తీసుకురావాలని దీక్షబూనిన షర్మిల 2024 ఎన్నికల అనంతరం గత ఏడాది మధ్యకాలంలో మీడియా ప్రకటనలకు, ఎంపిక చేసుకున్న సమస్యలపై పోరాడేందుకు పరిమితమయ్యారు. వచ్చే ఏడాది రాష్ట్రంలో జరిగే స్థానిక ఎన్నికలకు పార్టీని సంసిద్ధం చేసే లక్ష్యంతో జిల్లాల స్థాయి సమావేశాలు నిర్వహించడానికి పర్యటించాలని నిర్ణయించారు. ఆమేరకు ఈనెల 9వ తేదీన షర్మిల రాష్ట్ర స్థాయి పర్యటనను రాయలసీమ జిల్లాల నుంచి మొదలు పెట్టనున్నారు.

# ఇంధన మంత్రి గొట్టిపాటితో ఆస్ట్రేలియన్ కాన్సులేట్ ప్రతినిధుల భేటీ

**● పునరుత్పాదక విద్యుత్ రంగంలో నైపుణ్యాభివృద్ధిపై చర్చ ● ఉమ్మడి కార్యచరణతో నైపుణ్యాభివృద్ధి శిక్షణకు హామీ**



తాడేపల్లి: ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తో ఆస్ట్రేలియన్ కాన్సు లేట్ జనరల్ సిలైజకి, డిప్యూటీ జనరల్ డేవిడ్ ఈగిల్టన్ లు మర్యాద పూర్వకంగా భేటీ అయ్యారు. గుంటూరు జిల్లా తాడేపల్లి లోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో మంగళవారం జరిగిన భేటీలో పలు అంశాలపై చర్చిం చారు. సోలార్ తో పాటు వునరుత్పాదక విద్యుత్ రంగాల్లో నైవుణ్యాభివృాఎద్ధికి ఉన్న అవకాశాలపై ఈ భేటీలో చర్చించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం వునరుత్పాదక విద్యుత్ ఉత్పత్తికి చాలా ప్రాధాన్యం ఇస్తుంది మంత్రి గొట్టిపాటి రవి కుమార్ ఆస్ట్రేలి యన్ కాన్యూలేట్ ప్రతినిధులకు వివరించారు. దీనితో పాటు గ్రీన్ ఎనర్జీ రంగంలో ఏపీలో ఉన్న అపార అవకాశాలను పైన చర్చించారు. మంత్రి గొట్టిపాటితో భేటీపై సంతృాఎప్తి వ్యక్తం చేసిన ఆస్ట్రేలియా కాన్సులేట్ జనరల్ సిలైజకి.. వునరుత్పాదక ఇంధన రంగంలో రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి పని చేసేందుకు తాము సిద్ధంగా ఉన్నామని తెలిపారు. సోలార్ విద్యుత్ ఉత్పత్తిలో నైవుణ్యాభివృాఎద్ధి శిక్షణకు ఉన్న అవకాశాలను ఆస్ట్రేలియన్ ప్రతినిధులు మంత్రి గొట్టిపాటికి వివరించారు. అదే విధంగా మహిళలకు, గిరిజన ప్రాంత యువతకు ఉమ్మడి కార్యచరణతో నైవుణ్యాభివృాఎద్ధి శిక్షణ ఇవ్వడంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి తాము పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని మంత్రి గొట్టిపాటికి కాన్సులేట్ జనరల్ తెలిపారు. వీటితో పాటు గిరిజన ప్రాంత విశ్వ విద్యాలయాలకు ఆర్థిక సహాయం చేస్తామని పేర్కొన్నారు.

## తుని రైలు దహనం
# కేసుపై అప్పీలుకు వెళ్లడం లేదు

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : తుని రైలు దహనం కేసు లో అప్పీల్ వెళ్ళుందన్న వార్త నేప్థ్యంలో కూట్మి ప్రస్కార్ కీల్క నిర్ణ్యం తీసుకుంది. ఈ కేసును రీ ఓపెన్ చేసే అలోచ్న లేద్ని తేల్చి చెప్పింది.. అప్పీల్ కోసం విడుద్ల చేసిన ఉత్ర్వ్యుల్ను కొట్టి వేస్తూ నేడు ప్ర్భుత్వ ప్రొ జీవోను విడుద్ల చేసింది.. వాస్త్వంగా అప్పీల్ కు విడుద్ల చేసిన జీవోపై పూర్తి విర్వాలు ఇవ్వాల్ని సంబంధిత అధికారుల్ను ప్ర్భుత్వం కోరింది. కావు ఉద్యమనేత ముద్రగడ పద్మనాభం కావులను బీసీల్లో చేర్చాలంటూ 2016 జనవరి 31న బహిరంగ సభ నిర్వహించారు. ఆ సమయంలో అటుగా వస్తున్న రైలును దహనం చేశారు. ఆ కేసుకు సంబంధించి సుదీర్ఘంగా విచారణ జరిగింది. ఈ కేసుకు సంబంధించి రైల్వే పోలీసులు సరైన ఆధారాలు సమర్పించలేదని పేర్కొంటూ 2023 మే 1న రైల్వే కోర్టు ఈ కేసు కొట్టివేసింది. ఈ వ్యవహారంలో ముద్రగడ సహా పలువురిపై నోమ్దైన కేసులు కొట్టివేస్తూ గతంలో విజయవాడ రైల్వే కోర్టు తీర్పు ఇచ్చింది.



ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని సినీ హీరో అక్కినేని నాగార్జున ఉండవల్లి క్యాంప్ కార్యాలయంలో మంగళవారం కలిశారు. తన చిన్నకొడుకు అఖిల్ వివాహ ఆహ్వాన పత్రికను సీఎం చంద్రబాబుకు నాగార్జున అందించారు.

# చంద్రబాబుపై కూడా కేసులున్నాయి

**● ఆయన్నీ కొడతారా ● రెడ్ బుక్ రాజ్యాంగంలో పాలన అదుపు తప్పింది ● తెనాలిలో వైసీపీ అధినేత జగన్**



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రెడ్ బుక్ రాజ్యాంగంలో రాష్ట్ర పాలన అదువు తప్పిందని, పోలీసు వ్యవస్థ దిగజారిపోయిందని వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అన్నారు. తెనాలిలోని నడివీధిలో ముగ్గురు యువకులను పోలీసులు చితకకొట్టిన ఘట నలో బాధితులను పరామర్శించేందుకు మంగళవారం ఆయన తెనాలికి వచ్చారు. ముగ్గురు యువకులు కుటుంబాలను ఆయన పరామర్శించారు. ఈ సందర్భ ంగా జగన్ మోహన్ రెడ్డి విలేఖరులతో మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం, సీఎం చంద్రబాబు అన్యాయాలు ఇలానే కొనసాగితే రాష్ట్ర ప్రజలకు తీరని నష్టం జరుగుతుంని, వీరి మోసాలు, పరిపాలన మీద, అబద్దవు హామీలతో ప్రజలను మోసం చేయడంపై నిరసనగా జూన్ 4న వెన్నుపోటు దినం కార్యక్రమాలు చేపట్టమని, ప్రజలంతా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

**చంద్రబాబుపై కేసులుంటే .. కొడతారా?**

ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు మీద 24 కేసులు న్నాయి.. అలా కేసులు ఉన్నాయని చెప్పి చంద్రబాబును రోడ్డుపైకి తీసుకొచ్చి తన్నడం ధర్మమేనా? అలా చేయడం ధర్మం అవుతుందా? అని జగన్‌మోహన్ రెడ్డి ప్రశ్నించారు. మరి తెనాలి ఘటనలో పోలీసులు ఎందు కు అంత దారుణంగా వ్యవహరించారని నిలదీశారు. కూటమి ప్రభుత్వం, సీఎం చంద్రబాబు పాలన, రెడ్ బుక్ రాజ్యాంగంపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. తెనాలి ఘటన బాధితులు రాకేష్, విక్టర్, కరీముల్లాతో పాటు వారి కుటుంబ సభ్యులు కూడా ఉన్నత చదువులు చదువుకున్న వారే అని, పోలీసులు వారి కుటుంబాల పరువును అన్యాయంగా బజారుకీ డ్చారని ధ్వజమెత్తారు.

**ప్రశ్నించటమే తప్పా**

సివిల్ డ్రెస్‌లో ఉన్న కానిస్టేబుల్‌ను ప్రశ్నించడం వీరు చేసిన తప్పా? అని ప్రశ్నించారు. ఏప్రిల్ 24న కానిస్టేబుల్‌ను యువకులు ప్రశ్నిస్తే.. 25న పోలీసులు మంగళగిరి వెళ్లి జాన్ విక్టర్‌ను, కరీముల్లాను కొటు కుంటూ తీసుకొచ్చారని, తర్వాత తెనాలి పోలీసు స్టేషన్‌లో కూడా పడేసి మరీ కొట్టారని, ఏప్రిల్ 26న తెనాలి ఐతానగర్ నడిరోడ్డు మీద పడేసి ముగ్గురి చితక బాదారని, ఇదెక్కడ న్యాయమని జగన్ ప్రశ్నించారు. 24 గంటల్లో కోర్టులో ఎందుకు హాజరు పరచలేదని నిలదీశారు. కోర్టుకు ప్రవేశపెట్టే ముందు వీరిని ఆసుపత్రికి ఎందుకు తీసుకెళ్లారని, ఆసుపత్రిలో వైద్యులు బాధితులకు ఉన్న గాయాలను ఎందుకు గుర్తించలేదని నిలదీశారు.

**ప్రజా సంఘాలు నిరసన**

తెనాలిలో వైసీపీ అధినేత జగన్మోహన్‌రెడ్డి పర్యటనను వ్యతిరేకిస్తూ దళిత, ప్రజాసంఘాలు రాస్తారోకో నిర్వహి ంచాయి. తెనాలి మార్కెట్ సెంటర్‌లో మానవహారంగా ఏర్పడి ఆందోళన చేపట్టారు. వైసీపీ హయాంలో హత్య కు గురైన నూతక్కి కిరణ్‌ను జగన్ పరామర్శించలేదని రౌడీషీటర్లకు మద్దతుగా నిలవడం దారుణమంటూ దళిత, ప్రజాసంఘాలు నినాదాలు చేశాయి.


## ఆర్థిక పరిపాలన గురించి
# మాట్లాడే అర్హత జగన్‌కు లేదు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : మంగళవారం మంగళగిరిలోని టీడీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ...జగన్ వరుసగా నాలుగు ఐదు ట్వీట్లు చేశారు. వాటిలో ఒక్కటి కూడా వాస్తవం లేదు. వైఎస్సార్సీపీ తమ ఐదేళ్ల పాలనలో ఆర్థిక రంగాన్ని బ్రహ్మాండంగా అభివృాఎద్ధి చేశామని భ్రమలో ఉన్నారు. కూటమి ప్రభుత్వం పది నెలల్లో అప్పులు చేస్తోందన్న ఆరోపణల్లో అసలు ఆధారాలేమీ లేవు. జగన్ ఆ వ్యాఖ్యలు చేయడంలో ఆయన ఫ్రస్టేషన్ స్పష్టంగా కనిపిస్తోంది. అద్దాల మేడలో ఉన్నవాళ్లు రాళ్లు వేయకూడదు, అంటూ విజయ్ కుమార్ వ్యాఖ్యానించారు. జగన్ హయాంలో భారీ స్థాయిలో ఆర్థిక అవినీతి జరిగింది. ఆయన నడిపిన ఆర్థిక పరిపాలన అస్థవ్యస్థంగా, ప్రపంచంలో ఎక్కడా చూడని రీతిలో ఉందని విమర్శించారు. కూటమి ప్రభుత్వం వైసీపీలాగ పారిపోయే రకం కాదు. ఒక్కో ట్వీట్‌కు నిజమైన సమాధానం ఇస్తాం అని చెబుతూ, టీడీపీ కూటమి ప్రభుత్వం ఆర్థిక పరిపాలనను సమర్థవంతంగా నడుపుతోందని స్పష్టం చేశారు. వైఎస్సార్సీపీ ట్వీట్లు చేసే ముందు ఆర్థిక నిపుణుల సలహాలు తీసుకోవాల్సిందిగా సూచించారు. వైఎస్సార్సీపీలో తిమ్మిని బమ్మిని చేసే ఆర్థిక వేత్తలు ఉన్నారు, అంటూ ఆయన ఎద్దేవా చేశారు. వైఎస్సార్సీపీ ప్రభుత్వం 4 లక్షల కోట్ల రూపాయలకు మించి అప్పులు చేశారని, అవి ఉత్పాదక వ్యయాలకు కాకుండా, ఇతర ప్రయోజనాల కోసం ఉపయోగించారని విమర్శించారు. రెండు నెలల్లోనే 22 వేల కోట్లు అప్పు చేసినవారు ఇప్పుడు ఆర్థిక ప్రమాణాల గురించి మాట్లాడడం విడ్డూరంగా ఉంది, అన్నారు. జీఎస్‌డీపీపై వైఎస్సార్సీపీ ట్వీట్లు తప్పుదోవ పట్టించేవిగా ఉన్నాయని, కోవిడ్ సమయంలో వచ్చిన ఆర్థిక ఒత్తిళ్లను అసత్యంగా విపరీతంగా చూపించారని మండిపడ్డారు. పోతు పోతుగా అప్పుల బరువు మా నెత్తిన పెట్టారు. ఇప్పటికీ వాటిని తీర్చాల్సిన పరిస్థితి ఉంది, అని వ్యాఖ్యానించారు. వైఎస్సార్సీపీ ప్రభుత్వం తప్పుడు ప్రచారాలకే ఎక్కువ ప్రాధాన్యం ఇస్తోందని, నిజాలను ప్రజలకు స్పష్టంగా తెలియజేయడం తమ బాధ్యతగా తీసుకుంటామని తెలిపారు. వైఎస్సార్సీపీ ప్రభుత్వ కాలంలో జీఎస్‌డీపీకి సగటు లోటు నిష్పత్తి 4.08%గా ఉండగా, టిడిపి కూటమి ప్రభుత్వం మొదటి సంవత్సరంలో 5.12%కి పెరిగిందన్న వాదన పూర్తిగా అవాస్తవం అని చెప్పారు.

# వెన్నుపోట్లు, గొడ్డలివేట్లు జగన్‌కే చెల్లు

**పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాసులు రెడ్డి**



జూన్ 4, 2024 లో టీడీపీ, కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఘన విజయం సాధించింది. దీంతో రేపటితో సంవత్సరం కాబోతోంది. అదే రోజు వెన్నుపోటు దినమంటూ జగన్ ఒక కొత్త డ్రామాకు తెరలేపారు. ఎవరు ఎవర్ని వెన్నుపోటు పొడిచారో చెప్పాలంటే చాలా ఉంది. వైఎస్ ఫ్యామిలీ వెన్నుపోట్లకు పేటెంట్ రైట్ గా తీసుకొంది. గొడ్డలిపోట్లు జగన్ కే చెల్లు. ఇవన్నీ చూస్తుంటే దొంగే దొంగ దొంగ అని అరచిన ట్లుంది. వెన్నుపోట్లు జగన్ నాన్న, తాత కాలం నుండి ప్రారంభమయ్యాయి. జగన్ తాత రాజారెడ్డి వెంకట నరసయ్య అనే వ్యక్తి వద్ద మంగంపేట మైన్స్‌లో పనిచేసేవాడు. యజమా నినే హత్య చేసి మంగంపేట మైన్స్ ను లాక్కున్నది వెన్నుపోటు కాదా? కాంగ్రెస్ పార్టీ వైఎస్ రాజశేఖర్ రెడ్డికి అంతపెద్ద పొజిషన్ ఇస్తే అప్పటి ప్రధాని పీవీ నరసింహారావుపై చెప్పులు వేయించారు. ఇది వెన్నుపోటు కాదా? జగన్.. తన చెల్లెలి ఆస్తులు లాక్కొని ఆమెను నడిరోడ్డుపై వదిలేయడం వెన్ను పోటు కాదా? జగన్ చిన్నాన్న వివేకానందరెడ్డిని హత్య చేసినవారు యదేచ్ఛగా తిరుగుతుంటే వారిని రక్షించిన వ్యక్తి జగన్. చెల్లెల్ని వెన్నుపోటు పొడిచారు. అన్ని రకాలుగా వ్యక్తి గతంగా వెన్నుపోటు పొడిచిన చరిత్ర జగన్ ది. 5 సంవత్స రాలపాటు అధికారం ఇస్తే ప్రజల్ని వెన్నుపోటు పొడిచారు. హామీలిచ్చి అమలు చేయకపోవడం ప్రజల్ని వెన్నుపోటు పొడినట్లే కదా?. అధికారంలోకి రాగానే మద్యనిషేదం విధిస్తానని చెప్పి అధికారంలోకి రాగానే మద్య నిషేదం విధించకపోవడం వెన్నుపోటు కాదా? నాసిరకం మద్యం అమ్మి ప్రజల్ని అనారోగ్యం పాలు చేశా రు. వారి మరణాలకు కారకుల య్యారు. కూటమి ప్రభుత్వం ప్రజాస్వామ్యబద్ధంగా నడుచు కుంటోంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదికాలంలోనే 70 శాతం హామీలు అమలుపరచింది. అలాంటి ప్రభుత్వంపై వెన్నుపోటు ముద్ర వేస్తారా? జగన్ వ్యక్తిగత జీవితంలోనూ వెన్నుపోట్లే, ప్రజల 5 సంవత్స రాలు అధికారమిస్తే వారి జీవితాలతో ఆడుకు న్నారు. అన్ని రకాలుగా వెన్నుపోట్లు పొడచిన ప్రభుత్వం ఏదైనా ఉందంటే అది వైసీపీనే. ఆస్తి కోసం తల్లి, చెల్లిని రోడ్డుపాలు చేశారు. జగనే ఒక పెద్ద వెన్నుపోటుదారుడు. ప్రతి యేడాది డిఎస్సీ నిర్వహిస్తానని జగన్ ప్రజలకు మాటిచ్చి ఈ 5 సంవత్సరాల్లో ఒక్క డిఎస్సీ అయినా నిర్వహించారా? కూటమి ప్రభుత్వం వచ్చాక 16 వేల పైచిలుకు డిఎస్సీ పోస్టులకు నోటిఫికేషన్ ఇచ్చి జూన్ నెలాఖరులోగా భర్తీ చేయనుంది. చిత్తశుద్ధి గల కూటమి ప్రభుత్వాన్ని వెన్నుపోటు ప్రభుత్వం అంటారా? ప్రతి సంవత్సరం డిఎస్సీ పెడతానని చెప్పి పెట్టకపోవడం వెన్నుపోటు కాదా? అన్నా క్యాంటిన్లను రద్దు చేసి పేదవాడి కడుపు కొట్టారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, సబ్ ప్లాన్ నిధులు దారి మళ్లించారు. సామాజిక న్యాయానికి వెన్నుపోటు పొడిచారు. అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే 70% హామీలు అమలు చేశాం. అధికారంలోకి రాకముందు 3వేల పింఛన్ ను 4 వేలు చేస్తామన్నాం చేశాం. ఇలా ఏ రాష్ట్రంలో కూడా అమలు చేయడంలేదు. అధికారంలోకి వచ్చిన వెంటనే సూపర్ సిక్స్ లో భాగంగా 3000 నుంచి 4000 రూపాయ పెన్షన్ అమలు చేస్తామని హామి ఇచ్చామో ఆ హామిని ఈరోజు స్వచ్ఛందంగా అమలు జరుగుతోంది. కూటమి ప్రభుత్వ పాలనలో వృాఎద్ధులు, వితంతువులు, వికలాంగులు సంతోషంగా ఉన్నారు. ఒకటవ తేదీ పొద్దునే ఏడు గంటలకు ఇంటికి వెళ్లి వృా ఎద్ధుల చేతుల్లో పెన్షన్ డబ్బులు చేరుతున్నాయి. మొదటి నెలలోనే మొదటి సంతకం మెగా డిఎస్సి మీద పెట్టడం జరిగింది. 16,347 పోస్టులకు మొదటి సంతకం పెట్టిన ముఖ్యమంత్రి చంద్ర బాబు. దీపం పథకం కింద మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నాం. ఒక కోటి సిలిండర్లు ఇచ్చాం. ఇప్పటికే ఈ పథకం ఏడాదికి 2684 కోట్లు ఖర్చు పెడుతున్నాం. గుంతలు పడిన రోడ్లకై ఇప్పటికే 1200 కోట్లు ఖర్చు చేసి దాదావు 20000 కిలోమీటర్ల మేర గుంతలు లేని రోడ్లుగా చేశాం. ప్రజలకు కష్టాలు లేకుండా చేసిన ప్రభుత్వం కూటమి ప్రభుత్వం. మత్యకారుల ఉపాధికి దెబ్బతీసే జీవోను రద్దు చేశం. వాళ్ళ సేవలో మత్స్యాకార పథకం ద్వారా 20వేల ఆర్థిక సహాయం కింద 260 కోట్లు ఈ ప్రభుత్వం ఖర్చు చేస్తోంది. అన్నా క్యాంటీన్లను జగన్ ప్రభుత్వం రద్దు చేసింది. 203 అన్నా క్యాంటీన్లను వునరుద్ధరించాం. ఉచిత ఇసుక పథకాన్ని కొనసాగిస్తున్నాం.



# బందరులో సినీ హీరోల సందడి ...

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్యప్రధాన ప్రతినిధి : కృష్ణాజిల్లా కేంద్రమైన మచిలీపట్నంలో సినీ హీరోలు సందడి చేశారు. ఈనెల 5 నుంచి 8 వరకు జరుగనున్న మసుల బీచ్ ఫెస్టివల్ విజయవంతం కావాలని కోరుతూ మంగళవారం మచిలీపట్నంలో 2కె రన్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అతిథులుగా భైరవం సినిమా హీరోలు మంచు మనోజ్, నారా రోహిత్ హాజరయ్యారు. మచిలీపట్నంలోని కోనేరు సెంటర్ నుంచి లక్ష్మీ టాకీస్ సెంటర్ వరకు ఈ రన్ కొనసాగింది . హీరోలతో పాటు రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర, మచిలీపట్నం పార్లమెంటు సభ్యులు వల్లభనేని బాలశౌరి, మాజీ ఎంపీ అర్జీస్ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు, ఎస్పీ గంగాధర్ తదితరులు ఈ 2కె రన్ లో పాల్గొన్నారు. ప్రాచీన చరిత్ర గల మచిలీపట్నంలో అడుగుపెట్టడం ఆనందంగా ఉందని హీరో మంచు మనోజ్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ ప్రాంతంలో ఎన్నో పురాతన కట్టడాలు నిర్మాణాలు ఉన్నాయని ముఖ్యంగా మచిలీపట్నం పోర్టు ఈ ప్రాంతానికి వెన్నుముక కానుందని అన్నారు. ఈ పోర్టు పునర్నిర్మాణానికి కృషిచేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

### మసుల బీచ్ ఫెస్టివల్ విజయవంతం కోరుతూ 2కే రన్

హీరో నారా రోహిత్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ కొత్త అభివృద్ధిని చవిచూస్తుందన్నారు. దానిలో భాగంగానే పర్యాటక రంగాన్ని ప్రభుత్వం ఎంతో అభివృద్ధి చేస్తుందన్నారు. మచిలీపట్నం ప్రాంతంలోని మంగినపూడి బీచ్ లో జరిగే మసుల బీచ్ ఫెస్టివల్ ను విజయవంతం చేయాలని ఆయన కోరారు. రాష్ట్ర అభివృద్ధికి పాటుపడుతున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మచిలీపట్నం అభివృద్ధికి కృషిచేస్తున్న మంత్రి కొల్లు రవీంద్ర ల్ని అభినందనీయులు అన్నారు. హీరోలు పాల్గొనడంతో ఈ 2కె రన్ ఉత్సాహం సందడిగా కొనసాగింది . ఈ కార్యక్రమంలో మంత్రి కొల్లు రవీంద్ర దాన్స్ చేయడం హైలైట్ అయింది.

# వ్యాపారవేత్తలుగా కుల వృత్తుదారులు

- రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత
- ఆదరణ-3 కింద అధునాతన పరికరాల అందజేత
- కుట్టు శిక్షణతో మహిళలకు ఆర్థిక భరోసా
- శిక్షణా కేంద్రాలను తరుచూ సందర్శించండి
- ఈడీలకు మంత్రి సవిత ఆదేశం

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : కుల వృత్తుదారులను వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని, దీనిలో భాగంగా మూడో విడత ఆదరణ పథకం కింద అధునాతన పరికరాలు అందివ్వనున్నామని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్, చేనేత మరియు జౌళి సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత వెల్లడించారు. అమరావతిలోని రాష్ట్ర సచివాలయంలో వివిధ జిల్లాలకు ఈడీలతో మంత్రి మంగళవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ముందుగా రాష్ట్ర వ్యాప్తంగా మహిళలకు అందిస్తున్న ఉచిత కుట్టు శిక్షణ గురించి జిల్లాల వారీగా అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ, మహిళలకు ఆర్థిక భరోసా కల్పించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం ఉచిత టైలరింగ్ శిక్షణతో కుట్టు మిషన్లు అందజేస్తోందన్నారు. కుట్టు శిక్షణకు హాజరవుతున్న మహిళలను పథకంపై సంతృప్తి వ్యక్తం చేస్తుండడంపై మంత్రి ఆనందం వ్యక్తం చేశారు.

కుట్టు శిక్షణా కేంద్రాలను తరుచూ సందర్శించాలని ఈడీలకు మంత్రి సవిత ఆదేశించారు. లబ్ధిదారుల హాజరు వంద శాతం ఉండేలా చూడాలని, పకడ్బందీగా ఎఫ్.ఆర్.సి చేయించాలని స్పష్టంచేశారు. మహిళలకు అత్యుత్తమ శిక్షణ అందివ్వడంతో పాటు వారు తయారు చేసే వస్త్రాలకు మార్కెట్ సదుపాయం కూడా కల్పించేలా చర్యలు తీసుకోవాలని మంత్రి సవిత ఆదేశించారు.

**అధునాతన ఆదరణ పరికరాలు...**

మూడో విడత ఆదరణ పథకం కింద కుల వృత్తుదారులకు సంప్రదాయ పరికరాలకు బదులు అధునాతన పరికరాలు అందివ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందని మంత్రి సవిత తెలిపారు. కుల వృత్తుదారులను వ్యాపారులుగా తీర్చిదిద్దే లక్ష్యంలో భాగంగా ఆదరణ-3 అమలు చేస్తున్నట్లు వెల్లడించారు. ప్రాంతాల వారీగా లబ్ధిదారులు ఎటువంటి పరికరాలు ఆశిస్తున్నారో వివరాలు సేకరించాలన్నారు. ఆ వివరాలను రాష్ట్ర బీసీ కార్పొరేషన్ అధికారులకు



ఎప్పటికప్పుడు అందజేయాలన్నారు. కుల వృత్తుదారులకు సద్వినియోగమయ్యేలా ఆదరణ-3 అమలు చేయబోతున్నట్లు మంత్రి సవిత వెల్లడించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శి సత్యనారాయణ, డైరెక్టర్ మల్లికార్జున, ఉమ్మడి జిల్లాలకు ఈడీలు, బీసీ కార్పొరేషన్ అధికారులు హాజరయ్యారు.

## విజయవాడలో రేషన్ షాపులను తనిఖీ చేసిన మంత్రి నాదెండ్ల



విజయవాడ : ఖచ్చితమైన తూకంతో రేషన్ సరుకులు అందిస్తామని ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్న కూటమి ప్రభుత్వం అని మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. విజయవాడ విద్యాధరపురం సర్కిల్ లో షాప్ నెంబర్ 10, మరియు 15 చౌక దుకాణాలను మంత్రి నాదెండ్ల మనోహర్, కమిషనర్ సౌరబ్ గౌర్ తో కలిసి ఆకస్మిక తనిఖీ నిర్వహించారు.తొలుత విజయవాడ విద్యాధరపురంలో వృద్ధ దంపతుల ఇంటికి వెళ్లిన మంత్రి స్వయంగా రేషన్ సరుకులు అందజేశారు. కొద్దిసేపు వృద్ధ దంపతులతో మాట్లాడారు.. కొత్త రేషన్ విధానం అమలుపై ప్రజల అభిప్రాయాలు అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా డీలర్లు ఇచ్చే బియ్యం నాణ్యతపై స్థానికుల అభిప్రాయాన్ని అడిగి తెలుసుకున్నారు.అనంతరం విద్యాధరపురం చెరువు సెంటర్ నందున రెండు షాపులను మంత్రి తనిఖీ చేశారు. బయట డిస్లే బోర్డు ఏర్పాటు. ఇంటర్నెట్ సౌకర్యం, సర్వర్ పనితీరును అడిగి తెలుసుకున్నారు.డీలర్ల అందిస్తున్న మెటీరియల్ నిల్వలు పరిశీలించారు.ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ ఇంటింటికీ సేవ లక్ష్యంతో ముందుకు సాగుతున్నాం అన్నారు. ఎనీ టైం రేషన్ అదేవిధంగా ప్రతి నెల ఒకటో తేదీ నుంచి 15 తేదీల్లోపు ఉదయం సాయంత్రం వేళల్లో రేషన్ షాప్ నుంచి లబ్ధిదారులు వారి అనుకూలమైన సమయంలో రేషన్ సరుకులు తీసుకున్న సౌకర్యం కల్పించామన్నారు.జూన్ ఒకటో తేదీ నుంచి ఇప్పటికి మూడు రోజుల్లో 62 లక్షల 14 వేల కార్డుదారుల కుటుంబాలకు రేషన్ సరుకులను అందించమన్నారు. అంటే దాదాపు 42.14 శాతం మందికి మూడు రోజుల్లో సరుకులు అందజేసినట్టు తెలిపారు. అదేవిధంగా 65 సంవత్సరముల పైబడిన వృద్ధులు, దివ్యాంగులకు ప్రతి నెల ఒకటో తేదీ నుంచి ఐదో తేదీ లోపు వారి ఇంటి వద్దకే సరుకులు అందజేస్తామని మాటిచ్చామని అన్నారు... అందులో భాగంగా మూడు రోజుల్లో ఆరు లక్షల మందికి వారి ఇంటి వద్దనే సరుకులు అందజేసినట్లు తెలిపారు. ఈనెల 5వ తేదీ లోపు మిగిలిన వృద్ధులు దివ్యాంగులకు వారి ఇంటి వద్దకే వెళ్లి సరుకులు అందజేస్తామని వివరించారు.రేషన్ షాప్లలో వినియోగదారుల కోసం సౌకర్యవంతమైన వ్యవస్థ ఏర్పాటు చేశామన్నారు. గతంలో ఉన్న పాత విధానాన్ని మళ్లీ ప్రవేశపెట్టాం అని గుర్తు చేశారు. రేషన్ సరఫరాలో పొరపాట్లకు తావులేకుండా సేవా భావంతో పని చేయాలని డీలర్లకు సూచించారు.కూటమి ప్రభుత్వం పారదర్శకంగా, పొరపాట్లు లేకుండా రేషన్ పంపిణీ చేస్తుందన్నారు. ప్రజలు వారికి అనుకూలమైన సమయానికి, అనుగుణంగా రేషన్ తీసుకునే వెసులుబాటు కల్పించామన్నారు.వైసీపీ ఐదేళ్లు చేసిన అరాచకాలు అన్ని ఇన్ని కావు అని మంత్రి నాదెండ్ల పేర్కొన్నారు.సంక్షేమం పేరుతో అవినీతి చేశారు కనుకే ప్రజలు తిరస్కరించారన్నారు.

## ఆయనే నేరస్తుడు-అందుకే నేరస్తులకు మద్దతు ఇస్తున్నాడు : రఘురామ



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : నేర చరిత్ర కలిగిన వ్యక్తులను జగన్ పరామర్శించడం దిగజారుడు ఓట్ల రాజకీయాలకు నిదర్శనమని శాసనసభ డిప్యూటీ స్పీకర్ కే.రఘురామ కృష్ణం రాజు అన్నారు. అమరావతిలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెనాలిలో నేడు రౌడీ షీటర్లకు, గంజాయ్ బ్యాచ్ కు జగన్ అండగా నిలవడాన్ని ఆయన తప్పు పట్టారు.రాజకీయాల్లో ఆత్మహత్యలే తప్ప హత్యలు ఉండవనేది జగన్ లాంటి వారిని చూసే పుట్టింది. గంజాయి బ్యాచ్ను పరామర్శించి ఆయన రాజకీయంగా ఆత్మహత్య చేసుకున్నారు అని రఘురామ వ్యాఖ్యానించారు. నిందితులకు జగన్ అండదండలు అందించడం వంటి చర్యల ద్వారా జగన్ ప్రజలకు ఏం సందేశం ఇవ్వాలనుకుంటున్నారని నిలదీశారు.గతంలో తాను పార్లమెంటు సభ్యుడిగా ఉన్నప్పుడు, జగనే తనను కస్టడీలో కొట్టించారని రఘురామ సంచలన ఆరోపణ చేశారు. ప్రస్తుత పరిస్థితుల్లో జగన్ను చూసి జాలిపడటం తప్ప ఏమీ చేయలేమని ఆయన అన్నారు. నేరగాళ్లను వెనకేసుకొచ్చే నాయకుడు దొరకడం వైసీపీ నేతల అదృష్టం అంటూ రఘురామ ఎద్దేవా చేశారు. నేరస్తుడు ఎప్పుడూ నేరస్థులకే అండగా ఉంటారనేది జగన్ వైఖరితో మరోసారి రుజువైందని అన్నారు.. ఇటువంటి చర్యలు ప్రజాస్వామ్యానికి మంచిది కాదని అన్నారు.

# జగన్ మొసలి కన్నీరు దళితులు నమ్మరు



- జగన్ చరిత్రను ఎవ్వరూ మర్చిపోలేదు
- తల్లి, చెల్లిని మోసం చేసిన వ్యక్తి
- మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : వైసీపీ అధ్యక్షుడు మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి దళితులపై దాడులంటూ మొసలి కన్నీరు కారుస్తున్నారని.. దళితులను జగన్ దగా చేసిన చరిత్ర ఎవ్వరూ మర్చిపోలేరని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి అన్నారు. ఈ సందర్భంగా మంగళవారం ఉదయం మంత్రి అమరావతిలో మీడియాతో మాట్లాడారు. దళితుల్ని అడ్డం పెట్టుకుని జగన్ చేసే కుట్ర పూరిత రాజకీయాలు ఇకనైనా మానుకోవాలని సూచించారు. ఎస్సీ, ఎస్టీ విద్యార్థులను అన్ని విధాలా మోసం చేసిన జగన్‌కు వారి గురించి మాట్లాడే నైతిక హక్కు లేదన్నారు. అసెంబ్లీలో ఎస్సీ ఎమ్మెల్యే అయిన తనపై ఆనాడు వైసీపీ ఎమ్మెల్యేలు దాడి చేస్తుంటే వెకిలి నవ్వు నవ్వుకుంటూ జగన్ కూర్చున్నారని.. ఇప్పటికైనా తీరు మారకుంటే ఆ 11 కూడా రావని గుర్తు పెట్టుకోవాలని అన్నారు. అల్లరి మూకలతో శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే ప్రభుత్వం చూస్తూ ఊరుకోదని, శాంతిభద్రతల పరిరక్షణ విషయంలో ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహరిస్తోందని మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి స్పష్టం చేశారు.

**వైసీపీ ప్రజల తీర్పు జీర్ణించుకోలేక.. :** ఏపీలో అరాచక పాలనను ప్రజలు తరిమికొట్టి సరైన తీర్పు ఇచ్చిన రోజు జూన్ 4 అని, వైసీపీ అవినీతి సామ్రాజ్యాన్ని కూకటి వేళ్ళతో సహా ప్రజలు తరిమికొట్టారని మంత్రి డోల బాల వీరాంజనేయ స్వామి ఆదివారం ప్రకాశంలో ఈ వ్యాఖ్యలు చేశారు. ప్రజలు ఇచ్చిన తీర్పులో వైసీపీకి 11 సీట్లు వచ్చాయని, ప్రజల తీర్పు జీర్ణించుకోలేక జూన్ 4 వెన్నుపోటు దినంగా చెబుతున్నారని మండిపడ్డారు. చేసిన తప్పుడు పనులకు వెన్నుపోటు పొడవక కొనసాగిస్తారనుకోవడం వైసీపీ భ్రమ అని మంత్రి అన్నారు.

**ఏ పథకం సక్రమంగా అమలు కాలేదు..:** ప్రజల మీద వైసీపీ ధర్నాలు చేయడం సరికాదని, జగన్ ప్రభుత్వంలో ఏ పథకం కూడా సక్రమంగా అమలు కాలేదని మంత్రి బాల వీరాంజనేయ స్వామి విమర్శించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు అమలు చేస్తున్నామని చెప్పారు. ఆగస్టు 15వ తేదీ నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకం అమలు చేస్తామని చెప్పారు. ఎవరినీ తాము వేధించడం లేదని, వైసీపీ ప్రభుత్వంలో తప్పుడు కేసులు పెట్టి వేధించారని మంత్రి విమర్శించారు. వైసీపీ హయాంలో రాష్ట్రంలో ఉన్న పెట్టుబడులు తరిమికొడితే... అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వంలో తిరిగి పెట్టుబడులు తీసుకువస్తున్నామన్నారు.

## తూచ్...తుని రైలు దహనం కేసుపై అప్పీలుకు వెళ్లడం లేదు ప్రభుత్వం స్పష్టీకరణ

### అప్పీలు కోసం విడుదల చేసిన ఉత్తర్వులను కొట్టివేసిన ప్రభుత్వం

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : తుని రైలు దహనం కేసు లో అప్పీల్ వెళ్లనుందనే వార్తల నేపథ్యంలో కూటమి సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ కేసును రీ ఓపెన్ చేసే అలోచన లేదని తేల్చి చెప్పింది..

అప్పీల్ కోసం విడుదల చేసిన ఉత్వర్వులను కొట్టి వేస్తూ నేడు ప్రభుత్వ మరో జీవోను విడుదల చేసింది.. వాస్తవంగా అప్పీల్ కు విడుదల చేసిన జీవోపై పూర్తి వివరాలు ఇవ్వాలని సంబంధిత అధికారులను ప్రభుత్వం కోరింది. కాపు ఉద్యమనేత ముద్రగడ పద్మనాభం కాపులను బీసీల్లో చేర్చాలంటూ 2016 జనవరి 31న బహిరంగ సభ నిర్వహించారు. ఆ సమయంలో అటుగా వస్తున్న రైలును దహనం చేశారు. ఆ కేసుకు సంబంధించి సుదీర్ఘంగా విచారణ జరిగింది. ఈ కేసుకు సంబంధించి రైల్వే పోలీసులు సరైన ఆధారాలు సమర్పించలేదని పేర్కొంటూ 2023 మే 1న రైల్వే కోర్టు ఈ కేసు కొట్టివేసింది. ఈ వ్యవహారంలో ముద్రగడ సహా పలువురిపై నమోదైన కేసులు కొట్టివేస్తూ గతంలో విజయవాడ రైల్వే కోర్టు తీర్పు ఇచ్చింది.

# మహిళా ఎంటర్ ప్రెన్యూర్‌లుగా వీర నారీ మణులు

- దేశ రక్షణలో సైనికుల సేవలు మరువలేం
- వీర నారీ మణుల కుటుంబాలకు వీర రత్న ఫౌండేషన్ సేవలు
- వి. వెంకటరెడ్డి, డైరెక్టర్, రాష్ట్ర సైనిక వెల్ఫేర్ డిపార్ట్ మెంట్

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : కర్ణాటక రాష్ట్రంలో దేశ రక్షణలో సైనిక కల్నల్ చనిపోవటం స్ఫూర్తిగా తీసుకొని వారి కుటుంబాలకు ఆదరణ కల్పించేందుకు వీర రత్న ఫౌండేషన్ ను స్థాపించడం జరిగిందని రాష్ట్ర సైనిక వెల్ఫేర్ డిపార్ట్ మెంట్ డైరెక్టర్ బ్రిగేడియర్ వి. వెంకటరెడ్డి తెలిపారు. రాష్ట్ర సైనిక వెల్ఫేర్ డిపార్ట్ మెంట్ ఆధ్వర్యంలో వీర నారీ మణులను చైతన్యవంతులను చేసే అవగాహన కార్యక్రమాన్ని కర్ణాటకకు చెందిన వీర రత్న ఫౌండేషన్ ఆధ్వర్యంలో, గ్రాండ్ మినర్వ హోటల్ లో మంగళవారం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా డైరెక్టర్ బ్రిగేడియర్ వి. వెంకటరెడ్డి వీర నారీ మణులను ఉద్దేశించి మాట్లాడుతూ దేశ రక్షణలో వీర మరణం పొందిన సైనికుల కుటుంబాలే వీర నారీ మణులు అని వారిలో చైతన్యం తీసుకురావడంతోపాటు వారి కుటుంబాలకు మేమున్నామని ఆదరణ కల్పించేందుకు ఈ కార్యక్రమం ఉద్దేశ్యం అన్నారు. దేశం కోసం ప్రాణాలర్పించిన సైనికుల కుటుంబాలకు కావాల్సిన వనరులను అందించి, వారి కుటుంబాల్లోని వీర నారీ మణులను మహిళా ఎంటర్ ప్రెన్యూర్ లుగా తీర్చిదిద్ది, వారి కుటుంబాలకు ఆసరాగా నిలచేందుకు వీర రత్న ఫౌండేషన్ కృషి చేస్తుందన్నారు. ఈ సంస్థ కర్ణాటక, మహారాష్ట్ర, గుజరాత్ రాష్ట్రాలతోపాటు ఆంధ్రపదేశ్ లోను వారి సేవలను విస్తరించే విధంగా వీర నారీ మణులతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇప్పటికే ఈ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అనేక రాష్ట్రాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు.

దేశ సరిహద్దుల్లో దేశం కోసం ప్రాణాలర్పించిన సైనికుల కుటుంబాలను ఆదుకుంటూ వారు ఏ విధంగా ఆర్థికంగా, కుటుంబ పరంగా ముందుకు వెళ్లాలో సలహాలు సూచనలు ఇస్తూ వారిని మరింత దృఢంగా తయారు చేయడమే లక్ష్యంగా సైనిక సంక్షేమ కార్యాలయం పనిచేస్తుందన్నారు.

ఆంధ్రపదేశ్ లో కూడా ఈ ఫౌండేషన్ యొక్క సేవలు వీర నారీ మహిళలకు ఉపయోగపడే విధంగా చేయాలనే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గతంలో దేశ రక్షణ కోసం ప్రాణాలర్పించిన సైనికులకు రాష్ట్ర ప్రభుత్వం ఐదు లక్షల ఆర్థిక సహకారాన్ని అందిస్తుండగా ఇప్పుడు ఆ మొత్తాన్ని 50 లక్షల వరకు పెంచడం అభినందించదగిన విషయం అన్నారు. అంతేకాకుండా 300 గజాల ఇళ్ల స్థలం, రెండున్నర ఎకరాల మాగాణి లేదా ఐదు ఎకరాల మెట్ట భూమిని ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఇప్పటివరకు దేశ రక్షణలో ప్రాణాలు అర్పించిన సైనికుల కుటుంబాలకు తమ వంతు సహాయ సహకారాలు అందించామని, పెండింగ్ కేసులు ఏమీ లేవన్నారు. సైనికుల పిల్లల చదువు, ఆరోగ్యం మరియు ఇతర విషయాల్లో సహాయ, సహకారాలు అందిస్తున్నామన్నారు. ఇటీవల నాబర్డ్ తో కలిసి మేనేజ్ అనే ప్రోగ్రాం ద్వారా నారీమణులకు వివిధ కోర్సుల్లో శిక్షణను అందిస్తున్నామన్నారు. శిక్షణ పూర్తి చేసిన వారు ఆసక్తి మరియు నైపుణ్యాలతో వ్యాపారవేత్తలుగా రాణిస్తున్నారన్నారు. దేశ రక్షణలో అమరులైన కుటుంబాలకు నుంచి మహిళా పోలీసులుగా 25 నుంచి 35 సంవత్సరాల వయస్సు ఉన్న వీర నారీ మణులకు అవకాశాలు కల్పించారన్నారు. పెళ్లి అయిన వారు, పిల్లలు ఉన్నవారు కూడా ఈ పోస్టులకు అర్హులే అని అన్నారు. ఇప్పటి వరకు 13 మంది ఈ పోస్టులకు అప్లై చేసుకున్నారన్నారు. వీర రత్న ఫౌండేషన్ సీఈవో అర్చన చక్రవర్తి మాట్లాడుతూ కర్ణాటక, మహారాష్ట్ర, మరియు గుజరాత్ రాష్ట్రాలలో వీర నారీ మణుల కుటుంబాలకు మా ఫౌండేషన్ ద్వార సేవలు అందిస్తున్నామని, దేశ వ్యాప్తంగా వారి సేవలు విస్తరించి అందరికీ తోడ్పాటును అందించేలా చేయాలనుకుంటున్నామన్నారు. ఆంధ్రపదేశ్ లో వారి సేవలను అందించడానికి, సైనిక్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ వారు ఆహ్వానించడం ఆనందించదగిన విషయం అన్నారు. సరిహద్దుల్లో చనిపోయిన సైనికుల కుటుంబాల పిల్లలకు వారి చదువు విషయంలో, ఆరోగ్యం, తదితర విషయాల్లో తమ సేవలు అందిస్తామన్నారు. పలు అంశాలు, వృత్తులు మరియు నైపుణ్యాలపై శిక్షణ ఇచ్చి వారు జీవితాల్లో ఆర్థికంగా, మానసికంగా స్థిరపడే విధంగా తోడ్పాటునందిస్తామన్నారు. మా సంస్థ తరఫున సైనిక మెమోరియల్ అవార్డు పేరు మీద వారు చదివిన స్కూల్స్ లో వీర నారీ మణుల చేతుల మీదుగా అందిస్తామన్నారు. కార్యక్రమంలో సైనిక్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ అడిషనల్ డైరెక్టర్ శివ ప్రసాద్, జిల్లా అధికారులు, వీర రత్న ఫౌండేషన్ సిబ్బంది మరియు వివిధ జిల్లాల నుంచి దేశ సరిహద్దుల్లో మరణించిన జవాన్ల కుటుంబాలు తదితరులు పాల్గొన్నారు.

# పొగరాయుళ్లకు నకిలీ సిగరెట్ల సెగ

- అసలుని పోలినట్లు నకిలీ సిగరెట్ ప్యాకెట్లు
- గుంటూరు జిల్లాలో జోరుగా నకిలీ సిగరెట్ల వ్యాపారం
- కొరియర్, పార్సిల్, భారీ లారీల్లో నకిలీ సిగరెట్ల రవాణా
- ఇటీవల ఒక వ్యాపారి వద్ద రూ.1.50 కోట్ల విలువగల నకిలీ సిగరెట్లు పట్టివేత
- లోపించిన నిఘా







గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : బ్రాండెడ్కు ఏమాత్రం తీసిపోని నకిలీ సిగరెట్ల వ్యాపారం గుంటూరు జిల్లాలో జోరుగా సాగుతుంది. ఇటీవల ఒక వ్యాపారిపై గుంటూరులో విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు దాడులు చేసి దాదాపు రూ.1.50 కోట్ల విలువచేసే నకిలీ సిగరెట్లు పట్టుకోవటం విశేషం. ఒక్క వ్యక్తి కోటికి పైగా విలువచేసే నకిలీ సిగరెట్లు అమ్ముతున్నాడంటే పరిస్థితి ఎలా ఉందో అవగతం చేసుకోవచ్చు.

ఇలా నకిలీ సిగరెట్లు విక్రయిస్తున్న వ్యాపారులు గుంటూరు జిల్లాలో కోకోల్లలుగా ఉన్నట్లు తెలుస్తోంది.గత కొన్ని సంవత్సరాల నుండి గుంటూరు జిల్లాలో ఈ వ్యాపారం జోరుగా సాగుతున్నా పట్టించుకున్న దాఖలాలు లేవు. ఒకప్పుడు పట్టణాల్లోనే ఇలాంటి వ్యాపారం సాగేది. నేడు నకిలీ సిగరెట్లు వికరించే వ్యాపారులు తమ కార్యకలాపాలను గ్రామీణ ప్రాంతాలకు కూడా విస్తరింపజేశారు. ప్రాణాంతకమైన ఈ నకిలీ సిగరెట్లు గ్రామాల్లో కూడా దర్శనమిస్తున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా ఈ సిగరెట్ల వ్యాపారం జోరుగా సాగుతున్నా పోలీసులు ఏమాత్రం పట్టించుకోవడం లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కొందరు కొరియర్లు, పార్శిళ్ల మాటున అక్రమ రవాణను గుట్టు చప్పుడు కాకుండా బీహార్, గుజరాత్, ఉత్తర ప్రదేశ్. రాజస్థాన్, మహారాష్ట్ర, తెలంగాణ , మయన్మార్ ప్రాంతాల్లో నకిలీ సిగరెట్లు పోసుకుంటున్నాయి. అక్కడ తయారైన సిగరెట్లు గుంటూరు జిల్లాలో జోరుగా అమ్మకాలు జరుగుతున్నట్లు తెలుస్తోంది. అన్ని రాష్ట్రాలసరిహద్దులు దాటి సిగరెట్లు గుంటూరు, పల్నాడు, కృష్ణాజిల్లాల్లోకి ప్రవేశిస్తున్నట్లు సమాచారం. బ్రాండెడ్ ముసుగులో ఫేక్ సిగరెట్లు విక్రయిస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. పైన పేర్కొన్న రాష్ట్రాల్లోఅచ్చం బ్రాండెడ్ సిగరెట్లకు ఏమాత్రం తీసిపోని విధంగా నకిలీ సిగరెట్లు చుట్టేస్తున్నారు. తక్కువ ధరకు విక్రయిస్తుండటంతో వినియోగదారులు కూడా అధిక మొత్తంలో కొనుగోలు చేస్తున్నారు. ఒక్క ఉమ్మడి గుంటూరు జిల్లాలో ఏడాదికి ఏకంగారూ.100.కోట్ల విలువైన నకిలీ సిగరెట్ల వ్యాపారం సాగుతున్నట్లు సమాచారం....


ఉమ్మడి గుంటూరు జిల్లా వ్యాప్తంగా నకిలీ సిగరెట్లు హల్చల్ చేస్తున్నాయి. కొందరు వ్యాపారులు నకిలీ సిగరెట్లను జిల్లాకు తెచ్చి జోరుగా వ్యాపారం చేస్తున్నారు.కోల్కతా లైన్ కేంద్రంగా ఢిల్లీ, బిహార్, రాయ్పూర్ నుంచి ఖరీదైన సిగరెట్ స్థానంలో నకిలీ రంగ ప్రవేశం చేస్తోంది. ఇటీవల విశాఖ రైల్వే స్టేషన్లో బండిల్స్ కొద్దీ దొరికిన ఫేక్ సిగరెట్ బండిల్స్ ఇందుకు నిదర్శనంగా నిలుస్తున్నాయి. ఇక్కడి నుంచి నకిలీ సిగరెట్లు గుంటూరు కూడా తరలివస్తున్నట్లు సమాచారం. బ్రాండెడ్కు దగ్గరగా ఉంటూ ధూమపాన ప్రియులను తక్కువ ధరలతో ఇట్టే ఆకట్టుకుంటున్నాయి. ఇండియన్ టొబాకో కంపెనీ(ఐటీసీ) ద్వారా మాత్రమే నాణ్యమైన పొగాకుని కొనుగోలు చేసి బ్రాండెడ్ కంపెనీలు సిగరెట్స్ని తయారు చేస్తుంటాయి. గతంలో ఐటీసీ గుర్తింపు పొందిన కంపెనీల సిగరెట్స్ మాత్రమే మార్కెట్లో దర్శనమిచ్చేవి. కేంద్రం విధించిన పన్ను భారంతో బ్రాండెడ్ సిగరెట్స్ ఖరీదైపోవడంతో నకిలీ సిగరెట్లు ఇప్పుడు హల్చల్ చేస్తున్నాయి. ఒకప్పుడు గుంటూరు కే పరిమితమైన ఈ నకిలీ సిగరెట్ల వ్యాపారం నేడు జిల్లాలోని మండల కేంద్రాలు, గ్రామాల్లో కూడా వ్యాపించి ప్రజా ఆరోగ్యానికి పెద్ద ఎత్తున గండి కొడుతున్నాయి.

**నకిలీ సిగరెట్ తయారీ ఇలా?**

బ్రాండెడ్ కంపెనీలు వాడే పొగాకులో నాసిరకం పొగాకుని అతి తక్కువ ధరకు వ్యాపారులు కొనుగోలు చేసుకుంటారు. పొగాకుతో పాటు రంపపు పొట్టుని కూడా కలిపేసి చవగ్గా సిగరెట్స్ తయారు చేసేసి.. వాటిని మార్కెట్లోని బ్రాండెడ్ సిగరెట్స్ ప్యాకెట్స్ మాదిరిగా సిద్ధం చేసేస్తున్నారు. ఆ ప్యాకెట్స్ని ఎక్కడ తయారవుతున్నాయి.? వాటి కంపెనీ ఏమిటి.? అనే వివరాలు మాత్రం కనిపించవు. కొందరు తెలివిగా.. బ్రాండెడ్ ప్యాకెట్స్ని ఉన్న టోల్ఫ్రీ నంబర్లనే ముద్రించి విక్రయిస్తున్నారు.

**ఎలా వచ్చేస్తున్నాయ్..?**

గతంలో బంగ్లాదేశ్, నేపాల్ నుంచి నకిలీ సిగరెట్లు వచ్చేవి. ఇప్పుడు దేశంలోని వివిధ ప్రాంతాల్లో వీటిని తయారు చేసేస్తున్నారు. ఢిల్లీ, బిహార్, సూరత్, రాయ్పూర్, చండీగఢ్, కోల్కతా వంటి నగరాల్లో అసలు బ్రాండ్లను పోలిన సిగరెట్లు తయారవుతున్నాయి. వీటిని కోల్కతా కేంద్రంగా వివిధ మార్గాల్లో రవాణా చేస్తున్నారు. తెలుగు రాష్ట్రాల్లోకి మాత్రం రైలు మార్గంలోనే ఎక్కువగా రవాణా చేస్తున్నట్లు స్పష్టమవుతోంది. ఇటీవల విశాఖ డివిజన్ రాష్ట్ర పన్నుల శాఖ అధికారులు రూ. లక్షల విలువ చేసే నకిలీ సిగరెట్లను పట్టుకున్నారు. వాటిని ఎవరు ఆర్డర్ చేశారన్నది మాత్రం ఇప్పటికీ ప్రశ్నార్థకంగానే మిగిలింది. ఎవరి ద్వారా ఈ సిగరెట్లు పొరుగు రాష్ట్రాల సరిహద్దులు దాటి కోస్తాలోని అన్ని జిల్లాల్లోకి ప్రవేశిస్తున్నాయో తెలిసి కూడా పోలీసులు బయటపెట్టడం లేదనే ఆరోపణలు వినవస్తున్నాయి.




**నకిలీ పొగ.. ప్రాణాంతకం**

సాధారణంగా బ్రాండెడ్ సిగరెట్లు తాగితేనే క్యాన్సర్, గుండెజబ్బులు, నరాల బలహీనతలు, ఊపిరితిత్తుల వ్యాధులు సంక్రమిస్తుంటాయి. అలాంటిది నకిలీ సిగరెట్లు తాగడం వల్ల.. ఈ వ్యాధులు వేగంగా శరీరాన్ని దెబ్బతీస్తాయని వైద్యులు హెచ్చరిస్తున్నారు. సిగరెట్స్ తయారైన ఆరు నెలల్లోపే వినియోగించాలి. ఆ తర్వాత అందులో ఫంగస్ చేరి.. మనిషి ఆయువుని తీసేస్తుందని.. సిగరెట్లకు దూరంగా ఉండాలని సూచిస్తున్నారు. కొంతమంది కొరియర్లు, భారీ వాహనాల్లో నకిలీ సిగరెట్లను రవాణా చేస్తున్నారు. నిబంధనల ప్రకారం కొరియర్ సంస్థలు పార్శిల్ పంపే వారి వివరాలు, అందులో ఏ వస్తువు ఉందో తెలుసుకోవాలి. అయితే కొన్ని కొరియర్ సంస్థలు నిబంధనలను గాలికి వదిలేయడంతో ఫేక్ సిగరెట్లు ఉమ్మడి గుంటూరు జిల్లాలో ప్రవేశిస్తున్నాయి. ఇక్కడినుంచి కొంతమంది వ్యాపారులు వేరే జిల్లాలకు ఈ సిగరెట్లు తరలించి వ్యాపారం చేసుకుంటున్నారు . తెల్లవారుజామున శివారు ప్రాంతాల్లోకి సరుకును తీసుకొస్తారు. అక్కడ నుంచి రిటైలర్లు, డీలర్లు ఆటోల్లో దుకాణాలకు తరలించుకుంటారు. పట్టుబడితే కీలక నిందితుల పేరు బయటకు పొక్కకుండా మిన్నకుండటంతో సూత్రధారులను పట్టుకోవడం కష్టతరంగా మారింది. ఇటీవల గుంటూరులో ఒక లారీ సిగరెట్ సరుకుని విజిలెన్స్ అధికారులు చాకచక్యంగా పట్టుకుని గోడౌన్ యజమాని, సిగరెట్ల లారీ తెప్పించిన వారిని పట్టుకున్నారు. వారిని పూర్తిగా విచారిస్తే ఈ నకిలీ సిగరెట్లు ను గుట్టు చప్పుడు కాకుండా విక్రయిస్తున్న ఘనులు మరికొంతమంది బయటపడే అవకాశం ఉంది. పోలీసులు ఈ ఒక్క ఆధారంతో లోతైన విచారణ జరపాల్సిన అవసరం ఉంది. కీలక నిందితులను పట్టుకోకపోవడం వల్లే ఈ దందా దర్జాగా సాగిపోతున్నట్లు తెలుస్తోంది. గతంలో విజయవాడ శివార్లలోని అజిత్సింగ్ నగర్, అంబాపురం, ముస్తాబాద, గన్నవరంలో కొరియర్ సంస్థలకు సంబంధించిన గోడౌన్లలో జీఎస్టీ అధికారులు తనిఖీ చేశారు. కోట్ల రూపాయల విలువైన నకిలీ సిగరెట్లు, ఖైనీ ప్యాకెట్లను సీజ్ చేశారు. భారీ ఎత్తున నకిలీ సిగరెట్ల వ్యాపారం జరుగుతోందంటే ఇందులో చాలా మందికి ఇందులో చాలామంది వాటాలు ఉన్నారనే బలమైన అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.. ఎంతో మంది కలిసి ఈ వ్యాపారం చేస్తున్నట్లు సమాచారం

ఎక్కడో చిన్న ముఠాని పట్టుకుని ప్రచారం చేసుకుంటున్నాము. కానీ దీనికి చెయ్యాల్సింది చాలా ఉంది. చెక్పోస్టుల దగ్గర వాహనాల్లో లోడ్ ఏది వెళ్తుందో అనేది తెలుసుకునే విధంగా నూతన టెక్నాలజీని.

ప్రవేశపెట్టాల్సిన అవసరం ఉంది.సిగరెట్ల అక్రమ రవాణాను నిలువరించేందుకు పోలీసులు, జీఎస్టీ అధికారులు జి అప్పుడప్పుడు ప్రయత్నిస్తున్నా ఎలాంటి ఉపయోగం లేదు. సీజీఎస్టీ, కస్టమ్స్ అధికారులు సరుకు పట్టుకున్నప్పుడు చేసే హడావుడి కేసు దర్యాప్తులో చూపించటం లేదు. డ్రైవర్లను, కమీషన్ ఏజెంట్లను మాత్రమే అరెస్ట్ చేసి చేతులు దులుపుకుంటున్నారు. అసలు మాఫియా వెనకున్న కీలక నిందితులను పట్టుకోకపోవడం వల్లే దర్జాగా దందా సాగుతోందన్న ఆరోపణలున్నాయి. నకిలీ సిగరెట్ల వ్యాపారాన్ని నిర్వహిస్తున్న వ్యక్తులతో పాటు. కోట్లాది రూపాయల విలువచేసే వాటిని తయారు చేస్తున్న కంపెనీలపై గట్టిగా మెగా పెట్టి పట్టుకోవాల్సిన బాధ్యత పోలీసులు, ఇన్కమ్ టాక్స్, జీఎస్టీ, విజిలెన్స్ అధికారులపై ఎంతో ఉంది.

## మా ఆస్తులు ఎమ్మెల్యే అనుచరులు కబ్జా చేశారు

- చంపేస్తామంటూ బెదిరిస్తున్నారు
- మమ్మల్ని కాపాడండి, న్యాయం చేయండి
- తల్లి తండ్రితో కలిసి ప్రెస్ మీట్ లో గోడు వెళ్ల బోసుకున్న బాధితుడు
- ప్రభుత్వ అధికారులు కేసు పట్టించుకోవడం లేదు
- హైదరాబాద్ మీడియా ముందు ఎన్నారై కుటుంబం ఆవేదన




తెలంగాణ బ్యూరో ప్రతినిధి: సాయికార్తీక్ సిటీ సెంటర్ షాపింగ్ కాంప్లెక్స్ను ఆగస్టు 5, 2024 నుంచి స్థానిక రాజకీయ నాయకులు, వారి అనుచరులు అక్రమంగా ఆక్రమించినట్లు ఆరోపణలు వెల్లువెత్తాయి. ఈ కాంప్లెక్స్ యజమాని, అమెరికాలో ఉద్యోగం చేస్తున్న ఎన్ఆర్ఐ రావి మురళి మోహన్, తన జీవిత సంపాదనతో నిర్మించిన ఈ 60 కోట్ల విలువైన ఆస్తిని తెలుగుదేశం పార్టీ (టీడీపీ) నాయకులు, మాజీ మంత్రి పత్తిపాటి పుల్లారావు అనుచరులు కబ్జా చేసినట్లు ఆరోపించారు. ఈ విషయంపై న్యాయం కోసం పోలీసులు, జాతీయ మానవ హక్కుల కమిషన్, హైకోర్టును ఆశ్రయించినప్పటికీ, స్థానిక అధికారుల సహకారం లభించడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సాయికార్తీక్ సిటీ సెంటర్లో రెండు థియేటర్లు, రెండు ఫంక్షన్ హాళ్లు, రెండు అంతస్తుల వాణిజ్య సముదాయాలు ఉన్నాయి. ఈ కాంప్లెక్స్ను ఆక్రమించిన వ్యక్తులు ఎవరినీ లోపలికి అనుమతించకుండా ఆంక్షలు విధించారు. మురళి రావి తెలిపిన వివరాల ప్రకారం, తన తండ్రి కందిమల్ల అంజిబాబు అనే వ్యక్తి నుంచి 97 లక్షల రూపాయల అప్పు తీసుకున్నారని, దాని ఆధారంగా కొందరు ఈ ఆస్తిని ఆక్రమించారని ఆరోపణలు చేస్తున్నారు. అయితే, ఈ అప్పుకు సంబంధించిన ఎలాంటి ఆధారాలు ఆక్రమణదారులు అందించలేదని, అప్పు నిజమైతే చెల్లించేందుకు తాను సిద్ధంగా ఉన్నానని మురళి రావి స్పష్టం చేశారు.


ఈ ఆక్రమణ కారణంగా కాంప్లెక్స్లో పనిచేసే 40 మందికి పైగా ఉద్యోగులు జీవనోపాధిని కోల్పోయారు. పక్కనే ఉన్న ఐస్ ఫ్యాక్టరీ కూడా మూతపడటంతో అక్కడి కార్మికులు కూడా ఆదాయం కోల్పోతున్నారు. మురళి రావి తల్లి, క్యాన్సర్ సర్వైవర్, ఈ ఆస్తి పక్కనే ఒంటరిగా నివసిస్తుండగా, ఆక్రమణదారులు ఆమెకు ఆహారం, ఔషధాలు అందకుండా అడ్డుకుంటున్నారని ఆయన ఆరోపించారు. సీసీటీవీ వైర్లు ధ్వంసం, ఇంటర్నెట్ సౌకర్యం నిలిపివేత వంటి చర్యలతో ఆక్రమణదారులు ఆస్తిని పూర్తిగా నియంత్రణలోకి తీసుకున్నారని ఆయన తెలిపారు. మురళి రావి ఈ విషయంపై చిలకలూరిపేట పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినప్పటికీ, పోలీసులు దీనిని సివిల్ విషయంగా పరిగణించి చర్యలు తీసుకోలేదని ఆయన ఆరోపించారు. దీంతో ఆయన జాతీయ మానవ హక్కుల కమిషన్, హైకోర్టును ఆశ్రయించారు. కోర్టు తీర్పు తమకు అనుకూలంగా వచ్చినప్పటికీ, స్థానిక పోలీసులు దానిని అమలు చేయడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక ఎమ్మెల్యే అనుచరుల ప్రమేయం కారణంగా పోలీసులు సహకరించడం లేదని, తనపై, కుటుంబ సభ్యులపై అక్రమ కేసులు పెడుతూ హైదరాబాద్ మీడియా ముందు మురళి రావి తల్లి, తండ్రితో కలిసి తమ గోడు వెళ్ళబోసుకున్నారు. మురళి రావి ఈ విషయంపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్లకు ఫిర్యాదు చేశారు. అయితే, స్థానిక ఇన్స్పెక్టర్, టీడీపీ నాయకుల బినామీలు తీవ్ర ఒత్తిడి తెస్తున్నారని ఆయన ఆరోపించారు. ఈ వివాదం వెనుక రాజకీయ ఒత్తిళ్లు, స్థానిక పోలీసుల నిర్లక్ష్యం ఉన్నాయని ఆరోపిస్తూ, న్యాయం కోసం పోరాటం కొనసాగిస్తానని మురళి రావి పేర్కొన్నారు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర చర్చనీయాంశంగా మారింది. అధికారులు, ప్రజాప్రతినిధులు ఈ విషయంపై స్పందించి, బాధితులకు న్యాయం చేయాలని పలువురు కోరారు.

# బంగారం రియల్ ఎస్టేట్ కి పోటి అవుతుందా ?

గోల్డ్మాన్ సాక్స్ తాజా నివేదికల ప్రకారం, 2025 చివరికి బంగారం ధరలు భారీగా పెరిగే అవకాశం ఉంది. ఈ నివేదికలలో, బంగారం ధరలు $3,100 నుండి $3,300 పౌన్సుకు చేరవచ్చని అంచనా వేయబడింది, ఇది భారతీయ మార్కెట్లో 10 గ్రాముల బంగారం ధరను రూ. 1.25 లక్షల వరకు తీసుకెళ్లే అవకాశం ఉంది.
ఈ ధరల పెరుగుదల వెనుక ప్రధాన కారణం కేంద్ర బ్యాంకుల బంగారం కొనుగోలు. గోల్డ్మాన్ సాక్స్ నివేదికల ప్రకారం, నెలకు సగటున 50 టన్నుల బంగారం కొనుగోలు జరుగుతుంది, ఇది గత సంవత్సరాలతో పోలిస్తే గణనీయమైన పెరుగుదల. ఈ కొనుగోళ్లతో పాటు, వడ్డీ రేట్ల తగ్గింపు, అమెరికా డాలర్ బలహీనత, మరియు ఆర్థిక అనిశ్చితి వంటి అంశాలు బంగారం ధరలను పెంచుతున్నాయి.
గత శతాబ్దంలో బంగారం ధరలు భారతదేశంలో గణనీయమైన పెరుగుదల చూపించాయి. 1960లలో 10 గ్రాముల బంగారం ధర సుమారు ₹100 నుండి ₹150 మధ్య ఉండేది. అయితే, ఆర్థిక మార్పులు, గ్లోబల్ సంఘటనలు, మరియు పెట్టుబడిదారుల ప్రవర్తన కారణంగా, ఈ ధరలు క్రమంగా పెరిగాయి.
1970లలో, బంగారం ధరలు ₹150 నుండి ₹500 వరకు పెరిగాయి. 1980లలో, ఈ ధరలు ₹500 నుండి ₹3,200 వరకు చేరాయి. 1990లలో, భారతదేశం ఆర్థిక లిబరలైజేషన్ ప్రారంభించడంతో, బంగారం ధరలు ₹3,200 నుండి ₹4,400 వరకు పెరిగాయి. 2000లలో, గ్లోబల్ ఆర్థిక సంక్షోభాలు మరియు పెట్టుబడిదారుల ఆసక్తి కారణంగా, ధరలు ₹4,400 నుండి ₹18,500 వరకు పెరిగాయి. 2010లలో, ధరలు ₹18,500 నుండి ₹40,000 వరకు చేరాయి. 2020లలో, COVID-19 మహమ్మారి, గ్లోబల్ ఆర్థిక అనిశ్చితి, మరియు కేంద్ర బ్యాంకుల బంగారం కొనుగోళ్లు వంటి కారణాలతో, బంగారం ధరలు ₹40,000 నుండి ₹85,000 పైగా పెరిగాయి
ఈ ధరల పెరుగుదల వెనుక అనేక కారణాలు ఉన్నాయి. భారతీయులు బంగారాన్ని సంపద, భద్రత, మరియు సంప్రదాయాల సంకేతంగా పరిగణిస్తారు. వివాహాలు, పండుగలు, మరియు ఇతర ముఖ్యమైన సందర్భాలలో బంగారం కొనుగోలు చేయడం సాధారణం. అంతేకాకుండా, ఆర్థిక అనిశ్చితి సమయంలో పెట్టుబడిదారులు బంగారాన్ని సురక్షిత ఆస్తిగా పరిగణించి, దానిలో పెట్టుబడి పెడతారు. కేంద్ర బ్యాంకులు కూడా తమ బంగారం నిల్వలను పెంచుకోవడం ద్వారా ధరలపై ప్రభావం చూపుతాయి.గోల్డ్మాన్ సాక్స్ నివేదిక ప్రకారం, 2025 చివరికి బంగారం ధరలు ₹1.25 లక్షల వరకు చేరవచ్చని అంచనా ఉంది. ఇది బంగారాన్ని స్థిరాస్తి (రియల్ ఎస్టేట్)తో సమానమైన పెట్టుబడి ఎంపికగా చేస్తుంది. స్థిరాస్తిలో పెట్టుబడి పెట్టడం కోసం పెద్ద మొత్తంలో మూలధనం అవసరం, అలాగే నిర్వహణ ఖర్చులు, పన్నులు, – ఇతర బాధ్యతలు ఉంటాయి. కానీ, బంగారం కొనుగోలు సులభం, ద్రవ్యత ఎక్కువ, అవసరమైనప్పుడు తక్షణమే విక్రయించవచ్చు. ఈ కారణాల వల్ల, బంగారం స్థిరాస్తితో సమానమైన లేదా మరింత ఆకర్షణీయమైన పెట్టుబడి ఎంపికగా మారుతోంది.
వెండి ధరలు కూడా బంగారం ధరల పెరుగుదలతో పాటు పెరిగే అవకాశం ఉంది. పారిశ్రామిక వినియోగం పెరుగుదల, పెట్టుబడిదారుల ఆసక్తి, మరియు ఆర్థిక అనిశ్చితి వంటి కారణాలు వెండి ధరలను కూడా పెంచే అవకాశం ఉంది.
ఈ నేపథ్యంలో, పెట్టుబడిదారులు తమ పెట్టుబడులను సమీక్షించి, బంగారం మరియు వెండి వంటి ధాతువులలో పెట్టుబడి పెట్టడం ద్వారా తమ సంపదను రక్షించుకోవచ్చు. స్థిరాస్తితో పోలిస్తే, బంగారం మరియు వెండి పెట్టుబడులు ఎక్కువ ద్రవ్యత, తక్కువ నిర్వహణ ఖర్చులు, మరియు సులభమైన లావాదేవీలు అందిస్తాయి. అందువల్ల, బంగారం మరియు వెండి పెట్టుబడులు స్థిరాస్తితో సమానమైన లేదా మరింత ప్రయోజనకరమైన ఎంపికలుగా పరిగణించబడుతున్నాయి.
సారాంశంగా, గత శతాబ్దంలో బంగారం ధరలు భారతదేశంలో గణనీయమైన పెరుగుదల చూపించాయి. ఇది ఆర్థిక, సామాజిక, మరియు సాంస్కృతిక కారణాల సమ్మేళనంతో సాధ్యమైంది. భవిష్యత్తులో కూడా, బంగారం పెట్టుబడిదారులకు సురక్షిత మరియు లాభదాయకమైన ఆస్తిగా కొనసాగే అవకాశం ఉంది.
బంగారం ధరలు పెరుగుతున్న నేపథ్యంలో, ఇది స్థిరాస్తి (రియల్ ఎస్టేట్)తో సమానమైన పెట్టుబడి ఎంపికగా మారుతోంది. స్థిరాస్తిలో పెట్టుబడి పెట్టడం కోసం పెద్ద మొత్తంలో మూలధనం అవసరం, అలాగే నిర్వహణ ఖర్చులు, పన్నులు, మరియు ఇతర బాధ్యతలు ఉంటాయి. కానీ, బంగారం కొనుగోలు సులభం, ద్రవ్యత ఎక్కువ, మరియు అవసరమైనప్పుడు తక్షణమే విక్రయించవచ్చు. ఈ కారణాల వల్ల, బంగారం స్థిరాస్తితో సమానమైన లేదా మరింత ఆకర్షణీయమైన పెట్టుబడి ఎంపికగా మారుతోంది.వెండి ధరలు కూడా బంగారం ధరల పెరుగుదలతో పాటు పెరిగే అవకాశం ఉంది. పారిశ్రామిక వినియోగం పెరుగుదల, పెట్టుబడిదారుల ఆసక్తి, మరియు ఆర్థిక అనిశ్చితి వంటి కారణాలు వెండి ధరలను కూడా పెంచే అవకాశం ఉంది.
ఈ నేపథ్యంలో, పెట్టుబడిదారులు తమ పెట్టుబడులను సమీక్షించి, బంగారం మరియు వెండి వంటి ధాతువులలో పెట్టుబడి పెట్టడం ద్వారా తమ సంపదను రక్షించుకోవచ్చు. స్థిరాస్తితో పోలిస్తే, బంగారం మరియు వెండి పెట్టుబడులు ఎక్కువ ద్రవ్యత, తక్కువ నిర్వహణ ఖర్చులు, మరియు సులభమైన లావాదేవీలు అందిస్తాయి. అందువల్ల, బంగారం మరియు వెండి పెట్టుబడులు స్థిరాస్తితో సమానమైన లేదా మరింత ప్రయోజనకరమైన ఎంపికలుగా పరిగణించబడుతున్నాయి.
భారతదేశంలో స్థిరాస్తిలో పెట్టుబడి పెట్టడం అంటే పెద్ద మొత్తంలో మూలధనం అవసరం. ఓ మధ్యతరగతి కుటుంబం కనీసం ₹50 లక్షల నుండి ₹1 కోటి వరకూ ఖర్చు పెట్టాల్సి వస్తుంది. కానీ బంగారం పెట్టుబడి రూ. 5,000 నుంచి కూడా ప్రారంభించవచ్చు. తక్కువ స్థాయిలో ప్రారంభించి, అవసరమైన సమయంలో దాన్ని పెంచుకోవచ్చు. ఇది చిన్న పెట్టుబడిదారులకు సౌలభ్యంగా ఉంటుంది.స్థిరాస్తి పెట్టుబడికి సంబంధించిన లావాదేవీలలో ప్రభుత్వం నుండి అనేక అనుమతులు, రిజిస్ట్రేషన్లు, పన్నులు ఉండే అవకాశం ఉంటుంది. అలాగే, నిర్వహణ ఖర్చులు, రీను, ఎలక్ట్రిసిటీ బిల్లులు వంటి అదనపు భారం కూడా ఉంటుంది. కానీ బంగారాన్ని బ్యాంక్లో లేదా ప్రైవేట్ లాకర్లో భద్రంగా నిల్వ చేయవచ్చు. దీనికి నిర్వహణ ఖర్చు చాలా తక్కువ.ఇంకా ముఖ్యమైన విషయం ఏమిటంటే, బంగారం లిక్విడ్ ఆస్తి. అంటే, మీరు దీన్ని తక్షణంగా నగదుగా మార్చుకోవచ్చు. కొన్ని నిమిషాల్లోనే మీరు బంగారం అమ్మి డబ్బు పొందవచ్చు. కానీ స్థిరాస్తిని విక్రయించడం అంటే కాలం పట్టే ప్రక్రియ. సరైన కొనుగోలుదారుడు దొరకడం, చట్టపరమైన ప్రక్రియలు పూర్తి కావడం వంటి సమస్యలు ఉంటాయి.
ఇటీవలి కాలంలో బంగారం ధరలు గణనీయంగా పెరిగాయి. గోల్డ్మాన్ సాక్స్ సంస్థ తాజా అంచనాల ప్రకారం, 2025 చివరికల్లా 10 గ్రాముల బంగారం ధర ₹1.5 లక్షలకు చేరవచ్చని వారు పేర్కొన్నారు. అంటే బంగారంలో పెట్టుబడి పెట్టే వారికి భారీ లాభాలు రావొచ్చు. ఇది స్థిరాస్తిలో సాధారణంగా వచ్చే లాభాల కంటే ఎక్కువ కావచ్చు. అంతేకాదు, బంగారం పైన పన్నుల భారం కూడా స్థిరాస్తితో పోలిస్తే తక్కువగా ఉంటుంది.మరో ముఖ్యమైన అంశం ఏమిటంటే, బంగారం యొక్క అంతర్జాతీయ విలువ. స్థిరాస్తి విలువ దేశానికే పరిమితమైనది. కానీ బంగారం ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన ఆస్తి. మీరు విదేశాల్లోకి వెళ్ళినప్పుడు కూడా బంగారం అమ్మి డబ్బుగా మార్చుకోవచ్చు. ఈ ప్రత్యేకత బంగారాన్ని అంతర్జాతీయ స్థాయిలో విలువైన పెట్టుబడి ఆస్తిగా నిలిపింది.
తద్వారా, ప్రస్తుతం ఉన్న గ్లోబల్ ఆర్థిక పరిస్థితులు కూడా బంగారం పట్ల ఆసక్తిని పెంచుతున్నాయి. ఉక్రెయిన్–రష్యా యుద్ధం, ఇజ్రాయెల్–గాజా సమస్య, ప్రపంచ బ్యాంకింగ్ వ్యవస్థలపై నమ్మకం తగ్గడం వంటి పరిణామాలు బంగారాన్ని "సేఫ్ హావెన్ అసెట్"గా మార్చాయి. పెట్టుబడిదారులు ఆర్థిక అనిశ్చితి సమయంలో ఎక్కువగా బంగారంపైనే ఆధారపడుతున్నారు.
ఈ నేపథ్యంలో, స్థిరాస్తి వంటి పెద్ద పెట్టుబడి చేయలేని వారు, లేదా తక్షణ లిక్విడిటీ అవసరమున్న వారు, లేదా అంతర్జాతీయ స్థాయిలో విలువ ఉన్న ఆస్తి కావాలనుకునే వారు – వీరందరికీ బంగారం అత్యుత్తమ ఎంపిక. ఇది సులభంగా కొనుగోలు చేయదగినది, అవసరమైనప్పుడు అమ్మదగినది, ఎక్కువ నిర్వహణ అవసరం లేని ఆస్తి. పైగా, బంగారం ధరల పెరుగుదల చూసినప్పుడు, దీని లాంగ్టర్మ్ రిటర్న్లు కూడా మంచి స్థాయిలో ఉంటున్నాయి.

# భారత్ అంటే అమెరికాకి ఎందుకు భయం ?

■ స్థిరంగా అనేక అంశాల్లో ఎదుగుతున్న భారత్ ■ ఆర్థిక స్థిరత్వం, సాంకేతిక పరిజ్ఞానం, మానవ వనరుల లో ఎదుగుదల ■ రక్షణ రంగ అభివృద్ధి, యువత శక్తి లో అగ్రస్థానానికి ■ అమెరికాను మించిపోయిన కొనుగోలు శక్తి సమతుల్యత ■ ఆర్థిక రంగంలో గ్లోబల్ గేమ్ చేంజర్ గా మారిన భారతావని



**తేజస్వి**
**హైదరాబాద్**

అమెరికా సూపర్ పవర్ స్థానంలో ఉన్నప్పటికీ స్థిరంగా ఎదుగుతున్న భారత్ ని చూసి అనేక అంశాల్లో భయపడుతూనే ఉంది. వివిధ ఆర్థిక అనిశ్చితులను ,యుద్ధాలను,ప్రతికూల పరిస్థితులను తట్టుకుంటూ భారత్ ఆర్థికంగా ఎదుగుతూ ప్రపంచంలో ఒక గొప్ప శక్తివంతమైన దేశంగా ఎదుగుతున్న క్రమం కొంత అమెరికా వెన్నులో వణుకు పుట్టిస్తుంది.
ప్రపంచం వ్యాప్తంగా ఎన్నో దేశాలు ఉండగా, ప్రతీ దేశం తమదైన ప్రత్యేకతలు కలిగి ఉంటాయి. ఆ దేశాల మధ్య శక్తి, ఆర్థిక స్థిరత్వం, సాంకేతిక పరిజ్ఞానం, మానవ వనరుల పరిమితి వంటి అంశాల ఆధా రంగా పోలికలు చేయబడతాయి. గత శతాబ్దాలలో అమెరికా ప్రపంచ రాజకీయ, ఆర్థిక, సాంకేతిక రంగాలలో అగ్రగణ్యమైన దేశంగా ఎదిగిం ది. అయితే, 21వ శతాబ్దంలో భారతదేశం శక్తివంతమైన, అంతర్జాతీయ స్థాయిలో తలనుంచి నిలిచే దేశంగా ఎదుగుతోంది. భారత్ యొక్క విశాల జనాభా, వేగవంతమైన ఆర్థిక వృద్ధి, సాంకేతికతలో పెట్టుబడులు, రక్షణ రంగ అభివృద్ధి, యువత శక్తి వంటి అంశాలు ప్రపంచంలో ఇతర పెద్ద దేశాలతో పోల్చితే భిన్నమైన శక్తిని సృష్టిస్తున్నాయి.

**ఆర్థిక రంగంలో భారతదేశం శక్తి**

**1. ద్రవ్యోల్బణం నియంత్రణ మరియు స్థిర జీడిపి వృద్ధి**

భారతదేశ ఆర్థిక వ్యవస్థ గత కొన్ని దశాబ్దాలలో వాతావరణ మార్పులకు సరిపడే స్థిరతను సాధించింది. 1991 లో ఆర్థిక సంస్కరణలు తర్వాత దేశం వేగంగా వృద్ధి చెందుతూ, వరుసగా 6–8% మధ్య జీడీపీ వృద్ధిని సాధిస్తోంది. ఈ వృద్ధి రేటు అమెరికా వృద్ధితో పోలిస్తే ఎక్కువగా ఉంటుంది. అమెరికా అధిక జీడీపీ ఉన్నప్పటికీ, వారి వృద్ధి రేటు కొంతమంది సంవత్సరాలలో 2–3% మధ్య గడుస్తుంటుంది. భారతదేశం సాంకేతికత, సేవలు, కృషి, తయారీ రంగాలలో గణనీయమైన వృద్ధిని సాధించడం వల్ల అది గ్లోబల్ ఆర్థిక వ్యవస్థలో కీలక భాగంగా మారింది.

**2. కొనుగోలు శక్తి సమతుల్యత :** ప్రపంచ బ్యాంకు, ఐ ఎం ఎఫ్ వంటి సంస్థల నివేదికల ప్రకారం, భారతదేశం కొనుగోలు శక్తి సమతుల్యత ఆధారంగా అమెరికాను మించిపోయింది. అంటే, ఒక వ్యక్తి భారతదేశంలో కొనుగోలు చేసే వస్తువులు, సేవలు విలువ తక్కువగా ఉండడం వల్ల, తగిన ఉత్పాదకతతో దేశ ఆర్థిక శక్తి పెరిగింది.

**3. విదేశీ పెట్టుబడులు :** భారతదేశం వరుసగా విదేశీ పెట్టుబడుల ఆకర్షణలో టాప్ స్థానంలో నిలుస్తోంది. డిజిటల్ ఇండియా, ఆత్మనిర్భర భారత్ వంటి పథకాల ద్వారా సాంకేతిక రంగం అభివృద్ధి చెందుతోంది. ఇది అంతర్జాతీయ పెట్టుబడిదారులకు, నూతన వ్యాపారాలకు భారతదేశం అందుబాటులో ఉందనే ధృవీకరణ.

**మానవ వనరుల శక్తి**

**1. యువత శక్తి :** భారతదేశం ప్రపంచంలో అతి పెద్ద యువ జనాభా దేశంగా నిలుస్తోంది. సుమారు 65% జనాభా 35 ఏళ్లలోపు వయస్సులో ఉండటం, పాఠశాలల నుండి సాంకేతిక విద్య వరకు విస్తృత విద్యా అవకాశాలు అందించడం వల్ల భారత్ ఒక నూతన శక్తిగా రూపాంతరం అవుతోంది.

**2. విద్యారంగ అభివృద్ధి :**దేశ వ్యాప్తంగా ఐఐటి లు, ఐఐఎమ్ లు, మెడికల్, న్యాయ విద్య, రీసెర్చ్ ఇన్స్టిట్యూట్లు వేగంగా అభివృద్ధి చెందుతూ, ప్రపంచ ప్రమాణాలకు తగిన విద్యార్థులను తయారు చేస్తున్నాయి. అమెరికా విద్యా సంస్థలు పట్ల భారతీయ విద్యార్థుల ఆకర్షణ పెరుగుతోంది, ఇది భారత విద్యా ప్రమాణాల పెరుగుదల సంకేతం.

**సాంకేతిక రంగంలో భారతదేశం**

**1. ఐటీ రంగం మరియు స్టార్ట్–అప్స్ :** భారతదేశం ఐటీ, సాఫ్ట్వేర్ రంగంలో ప్రపంచంలో అగ్రగణ్యమైన దేశంగా పేరొందింది. టెక్ దిగ్గజాలు భారత్కు భారీ పెట్టుబడులు పెట్టడం, నూతన స్టార్ట్–అప్ సంస్థలు రూపొంది ప్రపంచ మార్కెట్లలో పోటీ ఇస్తున్నాయి.

**2. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డేటా సైన్స్, అంతరిక్ష పరిశోధనలు**

భారతదేశం AI, మెషీన్ లెర్నింగ్ వంటి ఆధునిక సాంకేతిక రంగాల్లో పెట్టుబడులు పెంచుకుంటోంది. ISRO ద్వారా అంతరిక్ష పరిశోధనల్లో నూతన ఆవిష్కరణలు సాధించడం, అంతర్జాతీయ స్థాయిలో గౌరవాన్ని పొందడమే కాకుండా, సాంకేతిక స్వాతంత్ర్యాన్ని కూడా సూచిస్తుంది.

**రక్షణ రంగంలో భారతదేశం శక్తి**

**1. సైనిక సామర్థ్యం :** భారతదేశం ప్రపంచంలో 4వ అగ్రసైనిక శక్తిగా నిలుస్తోంది. స్వదేశీ ఆయుధ తయారీ, ఆధునిక టెక్నాలజీ వినియోగం ద్వారా భారత రక్షణ వ్యవస్థ మరింత బలవంతమవుతోంది.

**2. రక్షణ పరిశ్రమలో స్వాతంత్ర్యం :**'ఆత్మనిర్భర భారత్' ఉద్దేశ్యంతో భారత దేశం ఆయుధాలు, వాయు యానాలు, యుద్ధ నౌకలను స్వదేశీ సాంకే తికతతో తయారు చేయడంలో గణనీయమైన పురోగతి సాధించింది.

**అంతర్జాతీయ స్థాయిలో భారతదేశం :** భారతదేశం అంతర్జాతీయంగా పటి ష్టం చేసుకుంటూ, పలు అంతర్జాతీయ సంస్థలలో కీలక పాత్ర పోషిస్తోంది. భారతదేశం విదేశాంగ విధానంలో సమతుల్య శక్తుల మధ్య సంతులనం చక్కదిద్దుతూ, ఆర్థిక, రక్షణ రంగాలలో మైత్రి పెంచుకుంటోంది. భారతదేశం ఆర్థిక రంగంలో గ్లోబల్ గేమ్చేంజర్ గా మారింది. 1991 ఆర్థిక సంస్కరణల తరువాత, దేశం ఆర్థిక స్వాతంత్ర్యం, మార్కెట్ ఆధారిత విధానాలు, మరియు వాణిజ్య ప్రోత్సాహకాలు అందుకున్నది. ప్రస్తుతం భారత జీడీపీ సుమారు 3.7 ట్రిలియన్ డాలర్లు కాగా, 2050 లో అది 10 ట్రిలియన్ డాలర్లకు చేరుకోవచ్చని అనేక అంతర్జాతీయ ఆర్థిక సంస్థలు అంచనా వేస్తున్నాయి. అమెరికా వృద్ధి తక్కువ స్థాయిలో ఉండటం, పెద్ద రుణాలు, కరెన్సీ అస్థిరత వంటి సవాళ్లకు గురవుతుంది. భారతదేశం మాత్రం అధిక వృద్ధి రేటుతో సమర్థవంతంగా వృద్ధి చెందుతోంది.
భారతదేశం అనేది ఒక ప్రాచీన నాగరికతతో పాటు, నేటి ప్రపంచంలో వేగంగా ఎదుగుతున్న సాంకేతిక, ఆర్థిక, సైనిక మరియు మానవ వనరుల పరంగా అగ్రగణ్య శక్తిగా ఉంది. తన నిరంతర పోరాటం, కృషి, సృజనాత్మకత మరియు సంఘర్షణల ద్వారా భారతదేశం ప్రపంచ వ్యాప్తంగా గౌరవనీయమైన స్థానం సాధించింది.
అమెరికా వంటి సూపర్ పవర్ ఉన్నప్పటికీ, భారత్ తన ప్రత్యేకతలతో, యువశక్తితో, ఆర్థిక స్వాతంత్ర్యంతో, డిజిటల్ విప్లవంతో, సైనిక సామర్థ్యంతో, అంతర్జాతీయ రాజకీయాలలో తన ప్రభావంతో ప్రపంచంలోని ఇతర దేశాలకు కొత్త అద్దం చూపుతోంది. భారతదేశం కేవలం పరిమిత భౌగోళిక హద్దులు మాత్రమే కాదు, సాంస్కృతిక వైవిధ్యం, మానవ సాధనాల పరంగా కూడా ఒక అపారమైన శక్తి సింబల్ గా నిలుస్తోంది. భారతదేశం క్రమంగా ప్రపంచ ఆర్థిక, సాంకేతిక, వ్యూహాత్మక మైదానాల్లో తన బలాన్ని పెంచుతూ, గ్లోబల్ లీడర్ గా ఎదుగుతుంది. అమెరికా సహా అనేక దేశాలు భారతదేశ అభివృద్ధి, సామర్థ్యం పై ఆశ్చర్యపడి, కొంత భయంతో కూడిన గౌరవాన్ని చూపుతున్నాయి.
ఈ నేపథ్యంలో, భారతదేశం ప్రపంచ వేదికపై తన సొంత శక్తి, సమర్థత, సామరస్యంతో ఒక అగ్రస్థానాన్ని సొంతం చేసుకుంటోంది. దేశానికి ఉన్న విశ్వాసం, దృఢ సంకల్పం మరింత అభివృద్ధికి దారి తీస్తుంది. భారతదేశం ప్రపంచ శాంతి, అభివృద్ధి మరియు సమృద్ధికి ఒక వెలుగు కిరణంగా నిలవనుంది.

# శాంతికి చరమాంకం- విధ్వంసానికి శ్రీకారం

**-సుంకవల్లి సత్తిరాజు**
**9704903463**

■ యుద్ధాలు వినాశనానికి హేతువులు అనటంలో సందేహం లేదు ■ ప్రజల పాలిట శాపంగా మారుతున్న యుద్ధాలు ■ యుద్ధాలను నియంత్రించడంలో సహకరించని అగ్రరాజ్యాలు ■ ప్రపంచ ఉద్రిక్తతలకు దారితీస్తున్న రష్యా- ఉక్రెయిన్ల మధ్య యుద్ధం ■ యుద్ధాలకు తెగించడం వల్ల ఆర్థిక మాంద్యంతో అల్లకల్లోలం

యుద్ధాలు ఎప్పుడూ సత్ఫలితాలనివ్వవు. యుద్ధాలు వినాశనానికి హేతువులు. యుద్ధమంటేనే విధ్వంసం. యుద్ధమంటే మారణహోమం. యుద్ధం వలన వినాశనమే తప్ప ఒనగూరే ప్రయోజనం శూన్యం. అయినప్పటికీ యుద్ధాలు జరుగుతూనే ఉన్నాయి. మానవ ప్రాణాలు గాలిలో కలిసిపోతూనే ఉన్నాయి. పరాయి దేశాల సంపద కోసమో, భూభాగాల కోసమో, ఆధిపత్యం కోసమో జరుగుతున్న యుద్ధాలు ప్రజల పాలిట శాపంగా మారుతున్నాయి. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం సంతరించుకున్న అణ్వాయుధాలు, క్షిపణులు,డ్రోన్లు, యుద్ధ విమానాలు శత్రుదేశాల రక్షణ వ్యవస్థలను తునాతునకలు చేస్తున్నాయి. యుద్ధంలో గెలిచిన వారు విజేతలూ కారు,ఓడిన వారు పరాజితులు కాదు. అపారమైన ప్రాణ నష్టం,ఆస్తి నష్టం సంభవించిన తర్వాత,ఆర్థికంగా పతనమై పోయిన తర్వాత యుద్ధాల వలన జరిగే అనర్థాల గురించి వాపోవడం విజ్ఞత కాబోదు.
గతంలో అగ్రరాజ్యాలు యుద్ధాలను నియంత్రించడంలో సహకరించేవి. ప్రస్తుతం ఆ పరిస్థితులు మారిపోయాయి. యుద్ధాలను ప్రోత్సహించి, ఆయుధాలను అమ్ముకునే దుస్థితి ఏర్పడింది. అణ్వాయుధ ప్రయోగాల గురించి హెచ్చరికలు వెలువడుతున్నా ఎవరూ ఆందోళన చెందడం లేదు. హిరోషిమా,నాగసాకి నగరాలపై జరిగిన అణుదాడులు సృష్టించిన విలయాన్ని మరచిపోయి, అణ్వాయుధాలు ప్రయోగిస్తామంటూ శత్రుదేశాలకు హెచ్చరికలు చేయడం అత్యంత బాధ్యతా రాహిత్యం. ఇటీవల పాక్ ఉగ్రమూకలపై భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్ కు పాక్ పాలకులు బెంబేలెత్తి తాము భారత్ పై అణుదాడులు చేస్తామని బెదిరించిన విషయం తెలిసిందే. గతంలో ఉత్తర కొరియా అధ్యక్షుడు కిమ్ జంగ్–ఉన్ కూడా అణ్వస్త్రాల గురించి ఇలాగే మాట్లాడారు.
ప్రస్తుతం రష్యా- ఉక్రెయిన్ల మధ్య జరుగుతున్న యుద్ధం తీవ్రమైన ఉద్రిక్తతలకు దారితీస్తున్నది. ఉక్రెయిన్ ఉన్మాదానికి ప్రతీకారేచ్ఛతో రగిలిపోతున్న రష్యా కూడా ఉక్రెయిన్ పై అణ్వాయుధ దాడి జరపడానికి సంసిద్ధంగా ఉన్నట్టు తెలుస్తున్నది. సుదీర్ఘంగా కొనసాగుతున్న రష్యా–ఉక్రెయిన్ల మధ్య యుద్ధాన్ని నిలువరించకపోతే మూడవ మహా సంగ్రామం జరగవచ్చు. శాంతికి తిలోదకాలిచ్చి, యుద్ధాలకు తెగించడం ఆర్థిక మాంద్యంతో అల్లకల్లోలంగా మారిన ప్రపంచాన్ని పెనం మీద నుంచి పొయ్యిలో పడేయడమే. యుద్ధాలకు శాంతియుత పరిష్కారం అవసరం. అయితే శాంతి చర్చలకు తూట్లు పొడిచి, యుద్ధాన్ని కొనసాగిం చడం అవివేకం. ఇటీవల తుర్కియే లో రష్యా- ఉక్రెయిన్ ల మధ్య జరిగిన శాంతి చర్చల్లో యుద్ధ విరమణకు సంబంధించి ఎలాంటి పురోగతి కనిపించలేదు. కనీసం కాల్పుల విరమణకు సైతం ఇరుదేశాలు అంగీకరించలేదు. దీనికి కారణం ఉక్రెయిన్ యుద్ధోన్మాదమే కారణమని చెప్పక తప్పదు. మాస్కో, కీవ్ ల మధ్య ఇస్తాంబుల్ లో శాంతి చర్చలకు సన్నద్ధమైన సందర్భంలో ఉక్రెయిన్ సంయమనం పాటించకుండా ఉక్రోషంతో రష్యా పై వైమానికి దాడులకు తెగబడింది. రష్యా భూభాగంలోకి చొచ్చుకుపోయి, ఆ దేశం లోని ఎయిర్ బేస్లపై దాడులు చేసి 40 కి పైగా రష్యా యుద్ధ విమానాలను ధ్వంసం చేసి, సైనిక శిక్షణా శిబిరంపై విరుచుకు పడింది. రష్యా ఎయిర్ బేస్ వ్యవస్థలో సుమారు 30 శాతం ధ్వంసం చేశామని ఉక్రెయిన్ ప్రకటించింది. రష్యా కూడా ఉక్రెయిన్ పై వందలాది డ్రోన్లను ప్రయోగించి భారీ నష్టం కలుగచేసింది.ప్రశాంతమైన వాతావరణంలో శాంతి చర్చలు జరగబోయే తరుణంలో ఈ చర్చలకు విఘాతం కలిగిస్తూ ఉక్రెయిన్ ఎవరూ ఊహించని విధంగా రష్యాపై పెను విధ్వంసాన్ని సాగించింది. యుద్ధం వలన



ఏర్పడిన రక్తపాతాన్ని, మారణహోమాన్ని వ్యతిరేకిస్తున్న రష్యా ప్రజానీకం పుతిన్ కు సంఘీభావం తెలుపుతూ ఉక్రెయిన్ ను చావు దెబ్బతీయాలని ఎలుగెత్తి చాటడం గమనార్హం. అత్యంత ఆధునిక టెక్నాలజీ గల రష్యా ఉక్రెయిన్ ఆకస్మిక దాడిని పసిగట్టకపోవడం, పదుల సంఖ్య లో యుద్ధ విమానాలను కోల్పోవడం ఆశ్చర్యకరం. ఉక్రెయిన్ చర్యకు రష్యా రిటాలియేషన్ తీవ్రంగా ఉండే అవకాశాలున్నాయి. మొదటి నుంచి జెలెన్ స్కీ మొండి వైఖరిని ప్రదర్శించడ వలనే రష్యా ఉక్రెయిన్ పై యుద్ధానికి తలపడింది. రష్యాకు శత్రుదేశాలైన నాటో కూటమిలో ఉక్రెయిన్ చేరాలని తపించడం పెద్ద పొరపాటు. ఇది రష్యా సార్వభౌమత్వానికి పెద్ద సవాల్. అందుకే పుతిన్ ఉక్రెయిన్ చర్యను వ్యతిరేకించి ఉక్రెయిన్ పై యుద్ధానికి తలపడ్డాడు. యుద్ధానికి ముగింపు పలకాలనే లక్ష్యంతో ఇస్తాంబుల్లో శాంతి చర్చలు జరగడానికి ముందు జెలెన్ స్కీ రష్యా పై దాడులకు తెగబడడం సముచితం కాదు.
అణ్వాయుధాలతో దాడికి సైతం రష్యా సిద్ధంగా ఉంది.అతి పెద్ద అణ్వస్త్ర దేశం రష్యా వద్ద 5 వేలకు పైగా అణ్వాయుధాలు,1700 లకు పైగా క్షిపణులున్నాయి.ఉక్రెయిన్ కు ఎలాంటి ఆయుధ,ఆర్థిక సహాయం చేయబోనని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఇటీవల ప్రకటించిన నేపథ్యంలో ఉక్రెయిన్ పతనం తప్పదని,ప్రపంచమంతా భావిస్తున్న తరుణంలో ఇంత భీకరంగా ఉక్రెయిన్ రష్యాపై తిరగబడుతుందని ఎవరూ ఊహించ లేదు. అమెరికా,ఉక్రెయిన్ల మధ్య కేవలం ఉక్రెయిన్ ఖనిజ సంపదను దోచుకోవ దానికి మాత్రమే ఒప్పందం కుదిరింది. యుద్ధానంతరం ఉక్రెయిన్ పునర్నిర్మాణానికి అమెరికా సహకరిస్తుందని ఆ ఒప్పందంలో ఉంది.ఉక్రెయిన్ భద్రత విషయంలో అమెరికా వైఖరి ప్రస్ఫుటం కాలేదు. వైట్ హౌస్ లో ట్రంప్,జెలెన్ స్కీ ల సంభాషణల్లో చోటుచేసుకున్న సందిగ్ధత వలన ఉక్రెయిన్, రష్యాల మధ్య శాంతి ఒప్పందం కుదరకపోగా, ఇరు దేశాల మధ్య యుద్ధం తీవ్ర స్థాయికి చేరింది. తాను అధికారంలోకి వస్తే యుద్ధాన్ని ఆపుతానని శాంతి దూత తరహాలో మాట్లాడిన ట్రంప్ ఇటీవల ఉక్రెయిన్–,రష్యాల మధ్య జరిగిన భీభత్సమైన దాడుల గురించి మాట్లాడితే బాగుంటుంది. ఇస్తాంబుల్ లో జరిగిన శాంతి చర్చలు ఫలించలేదు. ఉక్రెయిన్- రష్యాల మధ్య కాల్పుల విరమణ జరగలేదు. కేవలం యుద్ధ ఖైదీల మార్పిడి కోసమే ఇరుదేశాల మధ్య అంగీకారం కుదిరింది.గత మూడు సంవత్సరాలకు పైగా సాగుతున్న యుద్ధం వలన ఇరు దేశాలు తీవ్రంగా నష్టపోయాయి. పుతిన్, జెలెన్ స్కీ ల అహంభావం ప్రపంచాన్ని మూడవ ప్రపంచ యుద్ధం వైపు నెడుతున్నది. భారీ విధ్వంసకరమైన ఆయుధాలతో వినాశనాన్ని చవిచూస్తున్న ఇరు దేశాల ప్రజల పరిస్థితి ఎవరికీ పట్టడం లేదు. ఎన్నికలు జరపకుండా యుద్ధం పేరుతో జెలెన్ స్కీ తన అధికారాన్ని నిలబెట్టుకోవాలని చూడడం బాధాకరం. నాటో కూటమి లో చేరాలని జెలెన్స్కీ ఆరాటపడడం రష్యా మనుగడకు ఇబ్బందికరమని తెలిసినా, తన మొండి వైఖరిని విడనాడక పోవడం ఆశ్చర్యకరం. యుద్ధాన్ని నిలువరిస్తానని వాగ్దానం చేసిన ట్రంప్ పూటకో మాట మార్చే ఫక్తు వ్యాపారవేత్తలా మారి పోయాడు. ట్రంప్ అమెరికా అధ్యక్ష పదవిలో కొనసాగడం వలన ప్రపంచానికి ఎలాంటి మేలు ఒనగూరేలా లేదు. ఒక వైపు ఉక్రెయిన్ లోని రేర్ ఎర్త్ మినరల్స్ కోసం ట్రంప్ ఆరాటపడుతుంటే, మరో వైపు ఉక్రెయిన్ లోని మైనింగ్ ప్రాంతాన్ని, ఆర్థిక వనరులను తన వశం చేసుకోవాలని పుతిన్ ఆరాట పడుతున్నాడు.43 లక్షల కోట్ల రూపాయల విలువైన అరుదైన టైటానియం,లిథియం,యురేనియం, గ్రాఫైట్ వంటి అపారమైన భూగర్భ ఖనిజ సంపదను కొల్లగొట్టడానికి అమెరికా చేసిన ప్రయత్నాల్లో జెలెన్ స్కీ ఒక పావులా మారిపోయాడు.
మూడేళ్లుగా ఉక్రెయి న్ కు అందించిన యుద్ధ సహాయానికి బదులుగా ఉక్రెయిన్ ఖనిజ సంపద అమెరికా వశం కానున్నది. అమెరికా ఉక్రెయిన్ల మధ్య కుదిరిన మినరల్ వెల్త్ డీల్ ఉక్రెయిన్ పునర్నిర్మాణానికి దోహదం చేస్తుందనే వాదనలో నిజమెంత? ఆఫ్ఘన్ లో అనుసరించిన విధానమే ఉక్రెయిన్కు అమెరికా వర్తింపచేస్తుందా? ఆఫ్ఘన్ లో తాలిబాన్లను ఎదిరించి, అక్కడ విద్య,రక్షణ,ఉపాధి రంగాలకు ప్రోత్సాహమిచ్చిన అమెరికా అర్థాంతరంగా ఆఫ్ఘన్ను వదలి పెట్టి పోయింది. వేలాది మంది సైన్యాన్ని కోల్పోయి, లక్షల కోట్ల రూపాయలు ఖర్చు పెట్టిన అమెరికా, ఉక్రెయిన్ విషయంలో కూడా ఇదే విధంగా తలదూర్చి ఆర్థికంగా తీవ్రసంక్షోభానికి గురైనది. అమెరికా అహంభావం ఆ దేశ ఆర్థిక దివాళాకు దారితీసింది. ఆర్థికంగా నష్టపోయిన అమెరికా ప్రస్తుతం ట్రంప్ సారథ్యంలో వ్యాపార దృక్పథానికి తెరతీసింది. భారత్ తో సహా ఇతర దేశాలను తన వ్యాపార చట్రంలో ఇరికించి లబ్ధి పొందాలని ప్రయత్నాలు చేస్తున్నది. ఉక్రెయిన్ యుద్ధం అమెరికాకు ప్రయోజనకారిగా మారింది. జెలెన్ స్కీ తప్పిదాలు అమెరికా వ్యాపారానికి ఆయాచిత వరంగా మారాయి. ఇలాంటి పరిస్థితుల నేపథ్యంలో పుతిన్ ను ఒప్పించి, ఉక్రెయిన్- రష్యా మధ్య యుద్ధానికి అమెరికా ముగింపు పలుకుతుందా? రష్యా అందుకు అంగీకరిస్తుందా? రష్యా కు ఏ మాత్రం సరితూగని ఉక్రెయిన్ ఇంత భారీ స్థాయిలో సంవత్సరాల తరబడి యుద్ధం చేయడం వెనుక అమెరికా ప్రోద్బలముంది. అప్పటి అమెరికా అధ్యక్షుడు జో బైడెన్, నాటో మిత్ర దేశాలతో కలిసి రష్యా పై యుద్ధానికి ఉక్రెయిన్ ను పురిగొల్పడం, ట్రంప్ అధికారం లోకి వచ్చాక జెలెన్ స్కీని బెదిరించి, యుద్ధాన్ని ఆపడానికి ప్రయత్నించి విఫలం కావడం విదితమే. పుతిన్ తో ట్రంప్ కు గల రహస్య స్నేహం వలన ఉక్రెయిన్ కు నష్టం జరుగుతుందని ఊహించిన జెలెన్ స్కీ అమెరికా తో వాదనకు దిగడంతో రష్యా–ఉక్రెయిన్ ల మధ్య శాంతి ఒప్పందం కుదరలేదు. ఇరుదేశాల మధ్య కొంతకాలం కాల్పుల విరమణ జరిగినా మరలా యుద్ధాన్ని తీవ్రతరం చేయడం ఆశ్చర్యకరం. ట్రంప్ మధ్య వర్తిత్వానికి రష్యా కూడా సంసిద్ధంగా లేదు. అందుకే ట్రంప్ తన వైఖరిని మార్చుకున్నట్టుగా భావించడంలో తప్పులేదు. రష్యా,ఉక్రెయిన్ల మధ్య యుద్ధం ఇలాగే కొనసాగితే ఇరుదేశాలే కాకుండా ప్రపంచ దేశాలన్నీ మరింత ఆర్థిక మాంద్యం లోకి నెట్టబడతాయి. ఇరుదేశాల అహంకార పూరిత వైఖరి అణు యుద్ధానికి,మూడవ ప్రపంచ యుద్ధానికి దారితీసే అవకాశాలను తోసి పుచ్చలేం.

# ఫిర్యాదులు చెయ్యటం దండుగ

ప్రజలకు కాగితాలు వేస్టు. పోస్టాల్ ఖర్చులు వేస్ట్. శుద్ధదండగ. అందుకు ఉపయోగించిన టైం వేస్ట్. అధికారులు పనిచెయ్యటంలేదని పిర్యాదు చేస్తే ,స్పందించకుండా పై అదికారులు దున్నపోతుమీద వర్షంపడిన చందంగా వ్యవహరిస్తూ , తోటి అధికారులనురక్షిస్తూ , ఉంటే ఎన్ని పిర్యా దులుచేస్తేమాత్రం ఉపయోగమేమిటి ? పిర్యాదులకున్యాయం చెయ్యలేకపోతే పిర్యాదులవిభాగం మూసివేయండి.
ప్రభుత్వ అధికారులు సరిగాపనిచెయ్యకపోతే, పైఅధికారులకు గాని , మంత్రులకు గాని పిర్యాదుచేయండి క్షణాలలో మీసమస్యతీరుతుంది అంటు ప్రభుత్వము, ప్రకటనలు ఇస్తుంది. అంతా దండగ , అదికారులు ఒకరినొకరు కాపాడుకుంటూ ఉంటారు అన్నది రుజువు అవుతుంది. రెపు నేనుతప్పుచేసినా , నన్ను పైఅధికారి రక్షిస్తాడు అన్నచందంగా ప్రభుత్వ యంత్రాగం తీరు ఉంది . గత కొన్నినెలలుగా ముఖ్యమంత్రి కార్యాలయానికి , ముఖ్య అధికారులకు యెన్నోపిర్యాదులు చేశాను . 2021 లో అప్పటి ప్రిన్సిపల్ సెక్రటరి ఉషారాణిగారు మెమో నంబరు 15358 క్రింద నెల్లూరి జిల్లా గుడ్లూరు మండలంలో రామదూత అనే దొంగస్వామి ఆక్రమించిన సర్వేనంబరు 879 లోని చెరువు పొరంబోకును , సర్వేనంబరు 883 లోని అటవీభూమిని స్వాదీనం చేసుకొవాలని అదేశించింది. ఇంతవరకు అతీగతిలేదు.
మండలస్థాయి అధికారులు , జిల్లాస్థాయి అధికారులు దొంగస్వామి యొక్క వత్తిళ్లకు , ప్రలోభాలకు లోనై , ప్రిన్సిపల్ సెక్రటరి అదేశాలు లెక్కచెయ్యకుండా , ఎదోకరకంగా ప్రభుత్వభూమిని దొంగస్వామికి దారాదత్తం చేసేందుకు అశ్రమంవారితో అధికారులు కుమ్మక్కై ప్రిన్సిపల్ సెక్రటరి మెమోను నీరుగార్చేందుకు ప్రయత్నిస్తున్నారు.
ఇదేవిషయమై ముఖ్యమంత్రి కార్యాలయానికి చాలాసార్లు పిర్యాదు చెయ్యటం జరిగింది . అయితే మీపిర్యాదు స్వీకరించాము , అధికారులకు పంపాము అని మెసేజ్ వస్తుంది . అంతే ! పనికాదు. ప్రిన్సిపల్ సెక్రటరి ఆదేశాలను సైతం లెక్కచెయ్యకుండా , ఆ ఆదేశాలకే దొడ్డిదారి వెతికి దొంగస్వామికే లబ్దిచేకూరేవిధంగా అధికారులు వ్యవహరిస్తున్నారు . కనుక ఇప్పటికయినా రాష్ట్రస్థాయి అధికారులు , కిందస్థాయి అధికారులు ఎలావ్యవహరిస్తున్నారో విచారించి ప్రభుత్వభూములను దొంగలపాలు కాకుండా చూడాలి .

**నార్నెవెంకటసుబ్బయ్య .**
**9290617819**

# బిజినెస్

## వరి సాగు కోసం రైస్‌యాక్ట్ ఆవిష్కరించిన క్రిస్టల్ క్రాప్

**హైదరాబాద్** : భారతదేశంలోని ప్రముఖ వ్యవసాయ-రసాయన ఉత్పత్తుల సంస్థ క్రిస్టల్ క్రాప్ ప్రొటెక్షన్ లిమిటెడ్ (సీసీపీఎల్) ఈరోజు రెండు ప్రధాన పరిశోధన-ఆధారిత కలుపు మందు మరియు పురుగుమందు రకాలను ఆవిష్కరించినట్లు ప్రకటించింది. ఈ ఆవిష్కరణలో భాగంగా, క్రిస్టల్ మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్, గుజరాత్, కర్ణాటక, రాజస్థాన్, హరియాణా, పశ్చిమ బెంగాల్‌లోని కీలక మార్కెట్లలో రైస్‌యాక్ట్ మరియు జివోరా రెండింటినీ ప్రవేశపెడుతోంది.రైస్‌యాక్ట్ అనేది శక్తివంతమైన, ఎర్లీ పోస్ట్ ఎమర్జెన్స్ (కలుపు వచ్చి, పంట మొక్కలు ఇంకా పూర్తిగా మొల వక ముందు ఉపయోగించేద) కలుపు మందు. ఇది రెండు అత్యంత ప్రభావవంతమైన క్రియా శీల పదార్థాల – “ట్రయాఫమోన్” (20%), “ఇథాక్సిసల్ఫ్యూరాన్” (10%) సమ్మిళితంగా ఉంటుంది. ఇది ఆకు, నేల ఆధారిత నియంత్రణను అందించే బలమైన ద్వంద్వ చర్యను అందిస్తుంది. ఇది నాట్లతో వేసిన, నేరుగా విత్తనం వేసిన వరి పంటలలో సమర్థవంతంగా పనిచేస్తుంది. వరి దిగుబడి, లాభదాయకతను గణనీయంగా ప్రభా వితం చేసే గడ్డి, తుంగ, వెడల్పాటి ఆకు కలుపు మొక్కల విస్తృత శ్రేణిని అరికడుతుంది.క్రిస్టల్ క్రాప్ ప్రొటెక్షన్ మేనేజింగ్ డైరెక్టర్ అంకుర్ అగర్వాల్ మాట్లాడుతూ, “క్రిస్టల్ భారతదేశ వ్యవసాయ దృశ్యా న్ని మార్చుడానికి లోతుగా కట్టుబడి ఉంది. మా అత్యాధునిక పరిశోధనతో, మేము రైస్‌యాక్ట్ ని అందిస్తు న్నాం. ఇది వినూత్నతను పనితీరుతో మిళితం చేసే అధునాతన పరిష్కారం. తద్వారా మా రైతులు తమ పంటలను బాగా రక్షించుకోవడానికి, నష్టాలను తగ్గించడానికి, రాబడిని పెంచడానికి వీలు కల్పిస్తుంది. జివోరాతో, భారతదేశ పత్తి రైతులకు ఆరోగ్యకరమైన పంటలు, మెరుగైన లాభదాయకతకు మేం హామీ ఇస్తున్నాం. దాని ద్వంద్వ-చర్య విధానం, ఫైటో-టానిక్ ప్రభావంతో, జివోరా తెగుళ్ళను తొలగిస్తూ మొక్కల ఆరోగ్యాన్ని బలపరుస్తుంది” అని అన్నారు.

## అపోలో మైక్రో సిస్టమ్స్ ప్రిఫరెన్షియల్ కేటాయింపు




**హైదరాబాద్** : ఏరోస్పేస్, రక్షణ మరియు హోంల్యాండ్ సెక్యూరిటీ రంగాలలో ప్రముఖ సాంకేతికత ఆధారిత సంస్థ అయిన అపోలో మైక్రో సిస్టమ్స్ లిమిటెడ్ , ఈక్విటీ షేర్లు మరియు కన్వర్టిబుల్ వారెంట్ల ప్రిఫరెన్షియల్ కేటాయింపును విజయవంతంగా పూర్తి చేసినట్లు ప్రకటించడానికి సంతోషంగా ఉంది, వ్యూహాత్మక పెట్టుబడుల ద్వారా ప్రారంభంలో మొత్తం ₹416 కోట్లకు పైగా సేకరించింది. కన్వర్టిబుల్ ఈక్విటీ వారెంట్ల యొక్క 75% బ్యాలెన్స్ ఆదాయంగా అదనంగా ₹325.50 కోట్లు 6 నెలల్లో కంపెనీలోకి వస్తాయి. ఈ మూలధన ఇన్ఫ్యూషన్ బలమైన పెట్టుబడిదారుల విశ్వాసాన్ని ప్రదర్శిస్తుంది మరియు ప్రమోటర్ గ్రూప్, ఎల్ఐసి మ్యూచువల్ ఫండ్ మరియు నాన్-ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఆదిత్య కుమార్ హల్వాసియా నుండి అర్థవంతమైన భాగస్వామ్యాన్ని కలిగి ఉంటుంది.

## లిసియస్ లో మరిన్ని సముద్ర ఆహారాలు

**హైదరాబాద్ :** భారతదేశ తీరాలలో సీజనల్ ఫిషింగ్ నిషేధాలు అమలులోకి వచ్చినందున, డి2సి మాంసం, సముద్ర ఆహార బ్రాండ్ లిసియస్ బహుళ రాష్ట్రాలలో సరఫరా తగ్గుదల మరియు ధరల పెరుగుదల మధ్య పట్టణ మార్కెట్లలో సముద్ర ఆహార లభ్యతను కొనసాగించడానికి బహుళ చురుకైన తీరాల నుండి సేకరణను మార్చింది. లిసియస్ సరఫరా గొలుసు వ్యూహం రోజువారీ డిమాండ్ అంచనా, ప్రాంతీయ రీరూటింగ్ మరియు భారతదేశంలోని మొట్టమొదటి మరియు అత్యంత అధునాతన 0-4 డిగ్రీల సెంటీగ్రేడ్ కోల్డ్ చైన్లలో ఒకదాన్ని మిళితం చేస్తుంది, ఇతరులు తగ్గించినప్పుడు నిరంతర లభ్యతను అనుమతిస్తుంది. “మా లక్ష్యం వ్యవస్థను దాటవేయడం కాదు, దానిలో పనిచేయడం. 20ం నగరాల్లో కస్టమర్ డిమాండ్ను తీర్చేటప్పుడు చిన్న పడవల నుండి అదే రోజు క్యాచ్ను సేకరించడానికి మరియు యాంత్రిక ట్రాలింగ్ విషయానికి వస్తే అన్ని ప్రభుత్వ నిబంధనలను అనుసరించడానికి మేము ఎంచుకుంటాము. నిషేధ సమయంలో, చురుకైన సరఫరా గొలుసు కోసం మేము మా అంతర్గత ప్రణాళిక మరియు డిమాండ్ అంచనా విధానాలను ఉపయోగిస్తాము. ఆచరణలో, అంటే రాత్రిపూట కొచ్చి నుండి ఢిల్లీకి చేపలను తరలించడం లేదా తూర్పు తీర కేంద్రాలు పరిమితం చేయబడినప్పుడు టుటికోరిన్ ద్వారా రీరూట్ చేయడం, ”అని లిసియస్ వ్యవస్థాపకులు అభయ్ హంజురా మరియు వివేక్ గుప్తా అన్నారు.




కేరళ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, పశ్చిమ బెంగాల్, కర్ణాటక, గుజరాత్, మహారాష్ట్ర, ఒడిశా మరియు గోవా అంతటా బహుళ ల్యాండింగ్ సైట్ల నుండి లిసియస్ వనరులు – ఓవర్ ఫిషింగ్ను తగ్గించడం మరియు 150ం కట్స్ చేపలు మరియు సముద్ర ఆహారాలతో లభ్యతను నిర్ధారించడం. ఈ కంపెనీ తన ఇన్వెంటరీని ట్రక్, రైలు మరియు వాయు రవాణా కలయికను ఉపయోగించి తరలిస్తుంది, దీనికి మద్దతుగా 0-4ళీ వద్ద నిర్వహించబడే జాతీయ కోల్డ్ చైన్ మౌలిక సదుపాయాలు ఉత్పత్తులను తాజాగా ఉంచుతాయి మరియు స్తంభింపజేయవు.


## కంప్యూటర్ అక్షరాస్యత అందుబాటులోకి తెస్తున్న ఆర్యమన్




**హైదరాబాద్:** దేశం అంతటా లక్షలాది మంది నిరుపేద విద్యార్థులకు కంప్యూటర్ విద్యను అందించే విధానాన్ని మార్చగల నిశ్శబ్ద విప్లవం దీనికి కేంద్రంగా ఉంది. కంప్యూటర్ అక్షరాస్యతను అందుబాటులోకి తీసుకురావడం, ఆకర్షణీయంగా మరియు నిజంగా భారతీయంగా మార్చడం లక్ష్యంగా స్మార్ట్భారత్ను స్థాపించిన 17 ఏళ్ల మార్పు సృష్టికర్త ఆర్యమన్ దీని కేంద్రంగా ఉన్నారు. డిసెంబర్ 2023లో ప్రారంభించబడిన స్మార్ట్భారత్ ఇప్పటికే తెలంగాణలో సంచలనాలు సృష్టిస్తోంది, ఇక్కడ ఎనిమిది ప్రభుత్వ పాఠశాలలు ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా పైలట్ చేశాయి. ఈ చొరవ గేమిఫైడ్, స్టోరీ-ఆధారిత కంప్యూటర్ ప్రోగ్రామింగ్ పాఠాలను అందిస్తుంది – ఏఐ ద్వారా ప్రాంతీయ భారతీయ భాషల్లోకి అనువదించబడింది – తద్వారా విద్యార్థులు తమకు అత్యంత సౌకర్యవంతమైన భాషలో నేర్చుకోగలరు. స్మార్ట్భారత్ను ప్రత్యేకంగా చేసేది కంటెంట్ను స్థానికీకరించడానికి అత్యాధునికఏఐ ని ఉపయోగించడం మాత్రమే కాదు, అది హైదరాబాద్ యొక్క ఆవిష్కరణ మరియు విద్య యొక్క శక్తివంతమైన పర్యావరణ వ్యవస్థ నుండి పుట్టింది. “సాంకేతికత ఒక ప్రత్యేక హక్కుగా ఉండకూడదు – అది ఒక హక్కుగా ఉండాలి. భారతదేశంలో ఎక్కడ ఉన్నా, ప్రతి బిడ్డకు భవిష్యత్తు భాషను నేర్చుకునే అవకాశం లభించేలా మేము స్మార్ట్భారత్ను నిర్మిస్తున్నాము” అని ఆర్యమన్ చెప్పారు.

## బీయింగ్ హ్యూమన్ - ఎస్ ఎస్25 క్యాంపెయిన్

బాలీవుడ్ సూపర్ స్టార్ సల్మాన్ ఖాన్ యొక్క క్లోతింగ్ బ్రాండ్ బీయింగ్ హ్యూమన్. ఆకట్టుకునే డిజైన్స్, లేటెస్ట్ ఫ్యాషన్స్ తో పాటు ఎప్పటి ట్రెండ్ కు తగ్గట్లుగా క్లోతింగ్ అందించే బీయింగ్ హ్యూమన్... రియల్ స్టోరీస్, బోల్డ్ ఛాయిస్ యొక్క వేడుక అయినటువంటి ఎస్ఎస్25 క్యాంపెయిన్ను ప్రారంభించినట్లు ప్రకటించింది. ఫ్యాషన్ను మరింత అందంగా, ఆసక్తికరంగా మార్చాలనే బ్రాండ్ యొక్క అల్టిమేట్ లక్ష్యంతో ఈ హ్యూమన్ 25 క్యాంపెయిన్ మొదలవుతుంది. ఈ క్యాంపెయిన్ ఒక చేతన కంపెనీగా ఉండటానికి బీయింగ్ హ్యూమన్ యొక్క నిబద్ధతను నొక్కి చెబుతుంది. ఈ ప్రయాణంలో భాగంగా, బ్రాండ్ దాని ఎన్విరాన్మెంటల్ ఫుట్ ప్రింట్ ను తగ్గించడానికి మరియు సానుకూల ప్రభావాన్ని పెంచడానికి చిన్న కానీ ముఖ్యమైన చర్యలు ఎప్పటికప్పుడు తీసుకుంటూనే ఉంది. బీయింగ్ హ్యూమన్ యొక్క లేటెస్ట్ కలెక్షన్ 100% ఫెయిర్ ట్రేడ్, ఆర్గానిక్ మరియు రీసైకిల్ చేసిన కాటన్, రీసైకిల్ చేయబడినప్లాస్టిక్ బాటిళ్ల నుండి తయారు చేయబడిన డెనిమ్లను కలిగి ఉన్నాయి. ఈ పదార్థాలు పర్యావరణ స్పృహతో కూడిన ఫ్యాషన్ పట్ల బ్రాండ్ యొక్క అంకితభావాన్ని మరియు బాధ్యతాయుతమైన తయారీపై నమ్మకాన్ని ప్రతిబింబిస్తాయి. ఈ స్ఫూర్తికి అనుగుణంగా, బీయింగ్ హ్యూమన్ దాని ఫెయిర్ట్రేడ్ కలెక్షన్ ను విస్తరించింది, పత్తి రైతులకు సరసమైన ధర మరియు మెరుగైన పని పరిస్థితులతో మద్దతు ఇస్తుంది. పొలం నుండి ఫ్యాషన్ వరకు గౌరవం మరియు స్థిరత్వాన్ని నిర్ధారిస్తుంది.




# నష్టాల్లో దేశీయ స్టాక్ మార్కెట్

## సెన్సెక్స్ 636 పాయింట్లు, నిఫ్టీ 174 పాయింట్లు చొప్పున నష్టం

**ముంబయి:**
దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు నష్టాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్లలో సానుకూల సంకేతాల నడుమ ఉదయం లాభాల్లో ప్రారంభమైన సూచీలు ఆరంభంలోనే తీవ్ర ఒడుదొడుకులకు లోనయ్యాయి. ఐటీ, ఫైనాన్షియల్ షేర్లలో అమ్మకాలు సూచీలను కిందకు లాగాయి. గరిష్ఠాల వద్ద లాభాల స్వీకరణ దీనికి తోడైంది. దీంతో ఆరంభంలో లాభాల్లో కదలాడిన సూచీలు.. చివరకు నష్టాల్లో ముగిశాయి. సెన్సెక్స్ ఉదయం 81,492.50 పాయింట్ల (క్రితం ముగింపు 81,373.75) వద్ద లాభాల్లో ప్రారంభమైంది. ఓ మోస్తరు శ్రేణిలో కదలాడిన సూచీ ఇంట్రాడేలో 81,774.23 వద్ద గరిష్ఠాన్ని తాకింది. ప్రధాన షేర్లలో అమ్మకాలతో డీలా పడిన సూచీ 80,575.09 వద్ద కనిష్ఠాన్ని తాకింది. చివరకు 636 పాయింట్ల నష్టంతో 80,737 వద్ద ముగిసింది. నిఫ్టీ 174 పాయింట్ల నష్టంతో 24,542.50 వద్ద ముగిసింది.
108 ఎంపీ కెమెరాతో ఇన్ఫినిక్స్ గేమింగ్ **ఫోన్.. ధర ఎంతంటే?**
సెన్సెక్స్ 30 సూచీలో అదానీ పోర్ట్స్,




బజాజ్ఫిన్సర్వ్, బజాజ్ఫైనాన్స్, పవర్గ్రిడ్ కార్పొరేషన్, ఎటర్నల్, ఇండస్ఇండ్ బ్యాంక్, టీసీఎస్, మారుతీ సుజుకీ, అల్ట్రాటెక్ సిమెంట్, యాక్సిస్ బ్యాంక్, ఎన్టీపీసీ, టాటా మోటార్స్, టాటా స్టీల్ షేర్లు నష్టాల్లో ముగిశాయి. ఎంఅండ్ఎం షేరు మాత్రమే లాభపడింది. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 64.56 డాలర్ల వద్ద ట్రేడవుతుండగా.. బంగారం ఔన్సు 3,355 డాలర్ల వద్ద కొనసాగుతోంది.

**ఆల్టైం గరిష్ఠానికి బ్యాంక్ నిఫ్టీ**
హెచ్డీఎఫ్సీ బ్యాంక్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వంటి ప్రధాన షేర్లు రాణించడంతో బ్యాంక్ నిఫ్టీ ఆల్ టైం గరిష్ఠాన్ని తాకింది. ఉదయం 9:30 గంటల సమయంలో 56,161.40 వద్ద తాజా రికార్డును నెలకొల్పింది. తర్వాత మదుపర్లు లాభాల స్వీకరణకు దిగడంతో నష్టాల్లోకి జారుకుంది.

**కారణాలు ఇవే..**
కొన్ని రోజులుగా కొనుగోళ్లవైపు మొగ్గుచూపిన విదేశీ సంస్థాగత మదుపర్లు (ఫీ××) గత రెండు ట్రేడింగ్ సెషన్ల నుంచి వరుసగా అమ్మకాలకు దిగారు. సోమవారం రూ.2,589 కోట్ల విలువైన షేర్లను విక్రయించారు. ఇది స్టాక్ మార్కెట్లపై ఒత్తిడి పెంచింది. అంతర్జాతీయ మార్కెట్లలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ 0.57 శాతం పెరిగి 65 డాలర్లకు చేరింది. ఒపెక్ం దేశాల నుంచి ఊహించిన దానికంటే తక్కువ ఉత్పత్తి నమోదు కావడం, రష్యా-ఉక్రెయిన్ యుద్ధ ఆందోళనలు.. వంటివి మదుపర్ల సెంటిమెంట్ను దెబ్బ తీశాయి.
ఆర్బీఐ మానిటరీ పాలసీ కమిటీకి సంబంధించిన నిర్ణయాలు జూన్ 6న వెలువడనున్నాయి. గత రెండు సమావేశాల్లో రెపో రేటును ఆర్బీఐ తగ్గించింది. మరోసారి కూడా ఈ రేట్లు తగ్గనున్నాయని మార్కెట్ వర్గాలు భావిస్తున్నాయి. అయినప్పటికీ ద్రవ్యోల్బణంపై ఆందోళనలు నెలకొన్నాయి.

# ₹2800 కోట్లతో కోకా-కోలా ఇండియా లిమ్కా వృద్ధి

లిమ్కా, కోకా-కోలా ఇండియాకు చెందిన ఐకానిక్ స్వదేశీ పానీయం, 2024లో ₹2800 కోట్ల మార్కును అధిగమించింది. ఇది లెమన్-లైమ్ విభాగాన్ని దేశవ్యాప్తంగా వేగంగా పెరుగుతున్న శ్రేణిలోకి నడిపించిన ప్రధాన బ్రాండ్గా నిలిచింది. ఇది గత ఐదు దశాబ్దాలుగా వేసవిలో తక్షణ ఉల్లాసానికి మారుపేరుగా నిలుస్తూ, లిమ్కా తన ప్రత్యేకమైన బుడగలు మరియు స్పష్టమైన లైమ్ ‘ఎన్’ మెమోని రుచితో వినియోగదారుల హృదయాల్లో స్థానం సంపాదించుకున్న. 1971లో ప్రారంభమైనప్పటి నుండి, లిమ్కా పట్టణ మరియు గ్రామీణ మార్కెట్లలో పెరుగుతున్న డిమాండ్కు అనుగుణంగా, కోకా-కోలా ఇండియాలో మెరిసే పోర్ట్ఫోలియోను బలోపేతం చేయడంలో కీలక పాత్ర పోషిస్తూ వస్తోంది. ఈ రోజు, లిమ్కాబ్రాండ్ ఢిల్లీ, పంజాబ్ మరియు హర్యానా వంటి ముఖ్యమైన రాష్ట్రాల్లో బలమైన రెండంకెల వృద్ధి నమోదు చేస్తోంది. ఇది సంప్రదాయ వాణిజ్య మోడళ్లతో పాటు అభివృద్ధి చెందుతున్న రిటైల్ ఫార్మాట్లలోనూ




తన మార్కెట్ వాటా విస్తరిస్తోంది.
వినయ్ నాయర్, వైస్ ప్రెసిడెంట్, ఫ్రాంఛైజీ ఆపరేషన్, డెవలపింగ్ మార్కెట్, కోకా-కోలా ఇండియా మరియు నైరుతి ఆసియా ఇలా అన్నారు, “మా ప్రధాన లక్ష్యం ఉత్పత్తి మించి, రోజువారీ జీవనశైలి మరియు సమాజంలో దీర్ఘకాలం నిలిచే బ్రాండ్లను నిర్మించడం. లిమ్కా బ్రాండ్ విజయానికి ఆధారం స్థిరత్వం, పునరుజ్జీవనం మరియు సమాజంపై దీర్ఘకాలిక సాంస్కృతిక ప్రభావం అని బలంగా విశ్వసిస్తోంది. మా విజయం సులభమైన, సమర్థవంతమైన వ్యూహం – అభివృద్ధి చెందుతున్న వినియోగదారుల అవసరాలను తీర్చగల వినూత్న ఉత్పత్తులను రూపొందించడం, పట్టణ మరియు గ్రామీణ ప్రాంతాల్లో పంపిణీ వ్యవస్థను విస్తరించడం, అలాగే అభిరుచి మరియు లక్ష్యాన్ని సమన్వయ పరిచే మార్కెటింగ్ ప్రచారాలను విజయవంతంగా నిర్వహించడం కు చెందిన. ఈ వేగవంతమైన పురోగతిని కొనసాగిస్తూ, వినియోగదారులకు దీర్ఘకాలిక విలువలు అందించడంలో మేము సదా సిద్ధంగా ఉన్నారు.”
ఒలింపిక్ బంగారు పతక విజేత నీరజ్ చోప్రా ప్రధాన పాత్రధారిగా ఉన్న ఈ ప్రారంభ ప్రచారం, అథ్లెట్లు మరియు ప్రతి రోజూ సాహసంతో ముందడుగు చేస్తున్న వ్యక్తులు ప్రతిధ్వనించే పట్టుదల సందేశాన్ని పంచుకుంటూ లక్షలాది వినియోగదారులకు స్ఫూర్తిని అందిస్తోంది.శ్రేష్ఠత పట్ల లిమ్కా నిబద్ధత కేవలం క్రీడా రంగం మాత్రమే కాకుండా, బ్రాండ్ నైతికతకు కూడా మూలాధారంగా ఉంది. లిమ్కా ఎప్పుడూ అసాధారణమైన భారతీయ విజయాలు గుర్తించడంలో మరియు జరుపుకోవడంలో విశ్వసించే బ్రాండ్. . ఇది వృద్ధి చెందుతూ, దేశవ్యాప్తంగా లక్షలాది వినియోగదారులకు రిఫ్రెష్మెంట్ అందిస్తోంది.

# గ్లోబల్ ఫిన్టెక్ బ్రైట్ స్పాట్‌గా భారత్ - బిసిజి నివేదిక

**న్యూఢిల్లీ :**
గ్లోబల్ ఫిన్టెక్ పరిపక్వత మరియు ఊపు యొక్క కొత్త యుగంలోకి ప్రవేశిస్తోంది. బోస్టన్ కన్సల్టింగ్ గ్రూప్ మరియు క్యూఈడి ఇన్వెస్టర్లు, ఫిన్టెక్ యొక్క తదుపరి అధ్యాయం: స్కేల్డ్ విన్నర్స్ మరియు ఎమర్జింగ్ డిస్రప్టర్స్ నుండి వచ్చిన కొత్త నివేదిక ప్రకారం, ఈ రంగం కఠినమైన నిధుల వాతావరణం నుండి బలంగా, మరింత క్రమశిక్షణతో మరియు గతంలో కంటే ఎక్కువ వృద్ధి అవకాశాలతో ఉద్భవించింది.
2024 లో, ఫిన్టెక్ ఆదాయాలు 21% పెరిగాయి – 2023 లో 13% నుండి – ఇది ఆర్థిక సేవల పరిశ్రమ కంటే మూడు రెట్లు త్వరణాన్ని సూచిస్తుంది. ఇంతలో, పబ్లిక్ ఫిన్టెక్ల సగటు ఈబిఐఇడిఏ మార్జిన్ 16% కి పెరిగింది మరియు పబ్లిక్ ఫిన్టెక్లలో 69% ఇప్పుడు లాభదాయకంగా ఉన్నాయి. ముఖ్యంగా, ఈ పనితీరులో ఎక్కువ భాగం $500 మిలియన్లు లేదా అంతకంటే ఎక్కువ వార్షిక ఆదాయాన్ని ఆర్జించే కొత్త తరగతి స్కేల్డ్ ప్లేయర్ల ద్వారా నడపబడుతోంది. వీరు ఇప్పుడు మొత్తం ఫిన్టెక్ ఆదాయంలో దాదాపు 60% వాటా కలిగి ఉన్నారు.
“గ్లోబల్ ఫిన్టెక్ కొత్త దశలోకి ప్రవేశిస్తోంది – లాభదాయకత, క్రమశిక్షణా వృద్ధి మరియు AI నేతృత్వంలోని ఆవిష్కరణల ద్వారా నిర్వచించబడింది. 2024 లో మాత్రమే, ఫిన్టెక్ ఆదాయాలు 21% పెరిగాయి, సాంప్రదాయ ఆర్థిక సేవల వేగం కంటే దాదాపు 3 రెట్లు పెరిగాయి మరియు 69% పబ్లిక్ ఫిన్టెక్లు లాభదాయకంగా మారాయి, సగటు ఈబిటిడిఏ మార్జిన్లు 16%కి చేరుకున్నాయి. ఈ వృద్ధి కథలో భారతదేశం కీలకమైన భాగం. ఆసియా-పసిఫిక్ ప్రాంతం (చైనా మినహా) గ్లోబల్ స్కేల్డ్ ఫిన్టెక్ ఆదాయాలకు 10% ($22 బిలియన్) దోహదపడింది, భారతదేశం ఒక ప్రత్యేకమైన మార్కెట్గా ఉద్భవించింది.
భారతీయ ఫిన్టెక్ల తదుపరి తరం ఈ క్షణాన్ని సద్వినియోగం చేసుకోవాలి: ఏజెంటిక్ ఏఐ పొందుపరచడం ద్వారా “భారతదేశం యొక్క డిజిటల్ మౌలిక సదుపాయాలను పెంచుకోవడం మరియు స్థిరమైన ఆర్థిక శాస్త్రంతో వెనుకబడిన వర్గాలకు పరిష్కారం చూపడం అనేది ప్రధానమైనది” అని బిసిజి లోని ఫైనాన్షియల్ ఇన్స్టిట్యూషన్స్ ప్రాక్టీస్ ఇండియా లీడర్ మరియు ఫిన్టెక్ ప్రాక్టీస్ గ్లోబల్ లీడర్ యశ్రాజ్ ఎరాండే అన్నారు.

# “చమ్ కింగ్ గమ్: చమ్ కా ముస్కాన్, జగ్ మగ్ జహాన్”

భారతదేశం అత్యధికంగా మెచ్చిన పెర్ఫెట్టీ వాన్ మెల్ ఇండియా కుటుంబానికి చెందిన చ్యూయింగ్ గమ్ లలో ఒకటైన హ్యాపీడెంట్ విడుదల చేసింది ఒక సరికొత్త యాడ్ ఫిల్మ్. చాలా నాటకీయమైనదే అయినా, ప్రయోజనాత్మకమైన మలుపు ఇందులో ఉంటుంది. ఈ కొత్త క్యాంపెయిన్ “చమ్ కింగ్ గమ్: చమ్కా ముస్కాన్, జగమగ్ జహాన్”, – కాంతులు చిమ్మే చిరునవ్వులో మహిమను, కల్పనాశక్తికి స్ఫూర్తినిచ్చే దానిలోని శక్తిని, కళ్ళను ఆకట్టుకునే ఒక గొప్ప కథా ప్రపంచానికి ప్రేక్షకులను ఆకట్టుకునే – ఒక తాజా, సినిమా తరహా లెన్స్ తో బ్రాండ్ తన చారిత్రాత్మకమైన స్టోరీటెల్లింగ్ (కథను చెప్పే) శక్తిని పునరుత్తేజింపజేసుకుంది. బాలీఉడ్ లో ప్రఖ్యాతిగాంచిన సంగీతకారుడు, శాంతనూ మొయిత్రా దీనిని స్వరపరిచారు. విడుదల సందర్భంగా మాట్లాడుతూ నిఖిల్ శర్మ, మేనేజింగ్ డైరెక్టర్, పెర్ఫెట్టీ వాన్ మెల్ ఇండియా, ఇలా అన్నారు “పెర్ఫెట్టీ వాన్ మెల్ ఇండియాలో, సంస్కృతిని మరియు మనోభావాలను ప్రతిబింబించే బ్రాండ్లను




నిర్మించటంతో పాటు ప్రభావవంతమైన వ్యాపారాన్ని అందించటం ఎల్లప్పుడూ మా లక్ష్యం. హ్యాపీడెంట్ ఈ విజన్ కు నిలువెత్తు ప్రతిరూపం. ‘చమ్ కా ముస్కాన్, జగ్ మగ్ జహాన్’ బ్రాండ్ యొక్క మూలస్వభావానికి కట్టుబడి ఉంటూనే, ఆధునిక వినియోగదారులతో అనుబంధాన్ని కలిగి ఉండే మా వ్యూహాత్మక ఉద్దేశ్యానికి ఇది ప్రతిబింబం. మెక్ కాన్ వరల్డ్ గ్రూప్ తో నిలకడైన మా భాగస్వామ్యం, విలక్షణమైన మరియు అర్థవంతమైన సృజనాత్మక అద్భుతనైపుణ్యాన్ని అందించటం కొనసాగిస్తోంది.”గుంజన్ ఖేతన్, మార్కెటింగా డైరెక్టర్, పెర్ఫెట్టీ వాన్ మెల్ ఇండియా, ఇలా అన్నారు “ఊహాత్మకమైన పద్ధతిలో కథను చెప్పే శక్తిని – వినోదాన్ని అందించేవి మాత్రమే కాక, మనసును హత్తుకునే తరహా కథనాలను చెప్పే శక్తిని హ్యాపీడెంట్ ఎప్పుడూ నమ్ముతూ వచ్చింది. ప్రయోజనాన్ని మరియు మనోభావాలను ప్రతిబింబించే కథలను కళ్ళకు నచ్చే విధంగా సృష్టించటం మాకు గర్వకారణం.” శ్రీ ప్రసూన్ జోషి చీఫ్ క్రియేటివ్ ఆఫీసర్ మెక్ కాన్ వరల్డ్ గ్రూప్ ఇండియా ఇలా అన్నారు: ‘హ్యాపీడెంట్ కోసం వ్రాయగలగటం నా మనసుకు చాలా నచ్చిన విషయం. అయితే , పెర్ఫెట్టీ టీమ్ అచంచలమైన విశ్వాసం, సహకార స్ఫూర్తి కనబరచకపోతే ఈ ప్రాజెక్ట్ సాధ్యమయ్యేది కాదు. నిఖిల్ కు, సాహసోపేతమైన అతని ఆలోచనల పట్ల అతనికి ఉన్న నమ్మకానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుకోవాలి. మాకు అవసరమైన సృజనాత్మక స్వాతంత్ర్యాన్ని ఇచ్చిన గుంజన్ కు కూడా కృతజ్ఞతలు తెలుపుకోవాలి. క్రాఫ్ట్ మరియు స్టోరీటెల్లింగ్ సామర్థ్యాలను గుర్తించే అద్భుతమైన శక్తి అతనికి ఉన్నది. ఆ సామర్థ్యం ప్రతి ఫ్రేమ్ లోనూ కనిపిస్తుంది.

## త్యానీ జ్యువెలరీ కొత్త ప్రచార సారథిగా షెఫాలీ షా




**ముంబై :** భారతదేశంలోని ప్రముఖ ఆభరణాల బ్రాండ్లలో ఒకటైన, త్యానీ జ్యువెలరీ బై కరణ్ జోహార్ తమ సరికొత్త ప్రచారమైన ‘ఫోర్సెస్ ఆఫ్ త్యానీ’ని విడుదల చేసింది. ఈ సిరీస్లో భాగంగా ప్రఖ్యాత బాలీవుడ్ నటి షెఫాలీ షాను తమ మొదటి బ్రాండ్ అంబాసిడర్గా పరిచయం చేసింది. ‘ఫోర్సెస్ ఆఫ్ త్యానీ’ మొదటి ప్రచార చిత్రంలో షెఫాలీ షా కనిపించారు, ఆమె ఆకట్టుకునే తీరు శక్తివంతమైన కథ చెప్పడం ద్వారా ఒడిసిపట్టబడినది, ఇది మహిళలు తమ బలాన్ని నిస్సందేహంగా స్వీకరించడానికి మరియు వ్యక్తీకరించడానికి ప్రేరేపిస్తుంది. బంగారం, విలువైన రత్నాలు, కట్ మరియు అన్కట్ వజ్రాలతో రూపొందించబడిన క్లాసిక్ త్యానీ నెక్లెస్లో ఆమె చూడగానే ఆకట్టుకుంటుంది. ప్రతి స్త్రీ యొక్క లయ, కథ మరియు స్ఫూర్తితో ప్రతిధ్వనించే చక్కటి ఆభరణాల అత్యుత్తమ వ్యక్తీకరణగా ఇది నిలుస్తుంది.త్యానీ జ్యువెలరీ వ్యవస్థాపకుడు కరణ్ జోహార్ ఈ ప్రచారంపై తన సంతోషాన్ని పంచుకుంటూ “ఈ కొత్త అధ్యాయం గురించి మేము పూర్తి సంతోషంగా ఉన్నాము. ‘ఫోర్సెస్ ఆఫ్ త్యానీ’ మా బ్రాండ్ సిద్ధాంతంలో అత్యంత కీలకంగా ఉంది. ఏకరూపత లేదా హోదా ద్వారా కాకుండా, వ్యక్తిత్వాన్ని వేడుక చేసుకోవడం ద్వారా విలాసాన్ని ఇది పునర్నిర్వచించనుంది. శక్తి, ప్రామాణికత మరియు ఆవిష్కరణలను ఈ ప్రచారం ముందుకు తీసుకువెళ్తోంది. ఈ అంశాల ప్రాతిపదికనే త్యానీ నిర్మించబడినది. త్యానీ కుటుంబం లోకి షెఫాలీ ని ఆహ్వానిస్తుండటం పట్ల సంతోషంగా ఉన్నాము ” అని అన్నారు.

## డాల్బీ అట్మోస్‌తో మహీంద్రా థార్ రాక్స్




దేశంలోని ప్రముఖ ఎస్‌యూవీ తయారీదారు మహీంద్రా & మహీంద్రా లిమిటెడ్ తమ నూతన వాహనం మహీంద్రా థార్ రాక్స్ ఏఎక్స్ 7 ఎల్ వేరియంట్‌తో డాల్బీ అట్మోస్ అందుబాటులోకి వచ్చింది. లీనమయ్యే మనోరంజన అనుభవాన్ని అందించడంలో అగ్రగామిగా ఉన్న డాల్బీ లాబొరేటరీస్ సహకారంతో, ప్రపంచ ఎస్‌యూవీ మార్కెట్‌లో మొదటి ఆవిష్కరణగా, డాల్బీ అట్మోస్ ద్వారా 4-ఛానల్ ఇమ్మర్సివ్ ఆడియోను వాహనంలో ఈ సదుపాయాన్ని అందుబాటులోకి తీసుకువచ్చారు.
ఇన్ఫోటైన్‌మెంట్ సిస్టమ్‌లో గానా స్ట్రీమింగ్ నేరుగా విలీనం కావడంతో, థార్ రాక్స్ వాహనదారులు ఎప్పుడైనా డాల్బీ అట్మోస్‌లో సంగీతాన్ని ఆస్వాదించవచ్చు. ఇది ప్రతి ప్రయాణాన్ని మరపురానిదిగా చేస్తుంది. ఈ భాగస్వామ్యం గురించి డాల్బీ లాబొరేటరీస్ కమర్షియల్ పార్టనర్‌షిప్స్ – ఐఎంఈఏ సీనియర్ డైరెక్టర్ కరణ్ గ్రోవర్ మాట్లాడుతూ, “మహీంద్రాతో మా భాగస్వామ్యం వినియోగదారులకు, ముఖ్యంగా భారతదేశంలోని వినియోగదారులకు అందుబాటులోకి తీసుకువస్తున్న అవకాశాల పట్ల మేము సంతోషంగా ఉన్నాము. థార్ రాక్స్ ఏఎక్స్ 7 ఎల్ లోని డాల్బీ అట్మోస్‌తో, ఇంటీరియర్ క్యాబిన్‌ను వాహనంలో పర్సనలైజ్ చేసిన కచేరీ హాల్‌గా మార్చడం ద్వారా మేము కారు ప్రయాణాన్ని పూర్తిగా సరికొత్త స్థాయికి తీసుకెళ్తున్నాము. ప్రతి రైడ్‌ను థార్ రాక్స్ ఏఎక్స్ 7 ఎల్ సాహసోపేత స్ఫూర్తితో పూర్తి చేసేలా, లీనమయ్యే ఆడియో అనుభవంగా మారుస్తున్నాము” అని తెలిపారు.

### కెఎల్ హెచ్ జిబిఎస్ ఏఐ డిజిటల్ మార్కెటింగ్ లో సర్టిఫికెట్ ప్రోగ్రామ్




కెఎల్ హెచ్‌గ్లోబల్ బిజినెస్ స్కూల్ ( కెఎల్ హెచ్ జిబిఎస్ ): హైదరాబాద్ తమ మార్గదర్శక సర్టిఫికెట్ ప్రోగ్రామ్ ను ఏఐతో డిజిటల్ మార్కెటింగ్లో ప్రారంభించినట్లు ప్రకటించింది. వేగంగా అభివృద్ధి చెందుతున్న డిజిటల్ ఆర్థిక వ్యవస్థలో అభివృద్ధి చెందడానికి, కృత్రిమ మేధస్సు యొక్క శక్తిని అవసరమైన డిజిటల్ మార్కెటింగ్ పద్ధతులతో నైపుణ్యంగా మిళితం చేయడానికి ఈ కార్యక్రమం ప్రత్యేకంగా రూపొందించబడింది. నెల రోజుల పాటు జరిగే ఈ హైబ్రిడ్-ఫార్మాట్ ప్రోగ్రామ్ జూన్ 15, 2025న ప్రారంభం కానుంది. ఇది 30 ఇంటెన్సివ్ ఆన్లైన్ సెషన్లను కలిగి ఉంది . హైదరాబాద్ ని కొండాపూర్లోని ఆధునిక కెఎల్ హెచ్ జిబిఎస్ క్యాంపస్లో ప్రత్యేకమైన 4-రోజుల లీనమయ్యే క్యాంపస్ అనుభవం దీనిలో భాగంగా ఉంటుంది . సమగ్ర కోర్సు రుసుము రూ. 30,000, మరియు ఈ కార్యక్రమం 18 సంవత్సరాలు మరియు అంతకంటే ఎక్కువ వయస్సు గల వ్యక్తులకు తెరిచి ఉంటుంది, వీరిలో అధునాతన ఏఐ సాధనాలతో వారి డిజిటల్ మార్కెటింగ్ సామర్థ్యాలను గణనీయంగా అప్‌గ్రేడ్ చేయాలనుకుంటున్న విద్యార్థులు, వ్యవస్థాపకులు, ఫ్రీలాన్సర్లు, కంటెంట్ సృష్టికర్తలు మరియు మార్కెటింగ్ నిపుణులు ఉన్నారు.కెఎల్ హెచ్ గ్లోబల్ బిజినెస్ స్కూల్ డీన్ డాక్టర్ ఆనంద్ బేతపూడి ఈ కార్యక్రమం యొక్క తక్షణ ప్రభావాన్ని మరింత విశదీకరించారు. కెఎల్ హెచ్ గ్లోబల్ బిజినెస్ స్కూల్ డీన్ డాక్టర్ ఆనంద్ బేతపూడి ఈ కార్యక్రమం యొక్క తక్షణ ప్రభావాన్ని మరింత విశదీకరించారు. విజయానికి చాలా కీలకమైన వాస్తవ ప్రపంచంలో, ఏఐ -మెరుగైన మార్కెటింగ్ నైపుణ్యాలను కలిగి ఉండటానికి ఇది అభ్యాసకులకు వీలు కల్పిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం మెరుగైన సాంకేతిక పరిజ్ఞానం మరియు వ్యూహాత్మక సృజనాత్మకత రెండింటినీ కలిగి ఉన్న ప్రపంచ వ్యాపార నాయకులను పెంపొందించడానికి పాఠశాల యొక్క విస్తృత దృష్టితో సమలేఖనం చేయబడింది. వెబ్సైట్ నిర్మాణం, ఎస్ఈఓ (సెర్చ్ ఇంజన్ ఆప్టిమైజేషన్), ఇమెయిల్ మరియు సోషల్ మీడియా మార్కెటింగ్, ఇన్ ఫ్లుయెన్సర్ ఔట్రీచ్, మీమ్ మార్కెటింగ్ మరియు ప్రచార ఆటోమేషన్ తో సహా అనేక రకాల కీలకమైన అంశాలను మహోన్నత మరియు ఆచరణాత్మక పాఠ్యాంశాలు కవర్ చేస్తాయి. చాట్ జిపిటి , కాన్వా , గూగుల్ కీబోర్డ్ ప్లానర్ మరియు మెటా యాడ్స్ మేనేజర్ వంటి అత్యాధునిక సాధనాలను ఉపయోగించి ఈ ప్రోగ్రామ్ లో పాల్గొనేవారు ఆచరణాత్మక అనుభవాన్ని పొందుతారు. ఈ ప్రోగ్రామ్ యొక్క విలక్షణమైన లక్షణం ఏఐ ఇంటిగ్రేషన్స్ పై దాని బలమైన లక్ష్యం , అభ్యాసకులు కంటెంట్ ను సమర్థవంతంగా రూపొందించడానికి, స్మార్ట్ ప్రచారాలను రూపొందించడానికి, ప్రేక్షకులను మరింత సమర్థవంతంగా లక్ష్యంగా చేసుకోవడానికి మరియు వాస్తవ-ప్రపంచ ఫలితాలను ప్రభావితం చేసే డేటా-ఆధారిత నిర్ణయాలు తీసుకోవడానికి వీలు కల్పిస్తుంది.

## తమ కొత్త ఉత్పత్తి శ్రేణిని విడుదల చేసిన బెర్గ్‌నర్

**హైదరాబాద్ :**
ప్రీమియం కుక్‌వేర్ ఆవిష్కరణలో అగ్రగామి అయిన బెర్గ్‌నర్ ఇండియా, హైదరాబాద్‌లోని తాజ్ డెక్కన్ హోటల్ లో ప్రత్యేక డీలర్ల సమావేశాన్ని నిర్వహించింది. ఈ ప్రాంతంలో కీలక వాణిజ్య భాగస్వాములను ఒకచోట చేర్చింది. రిటైల్ భాగస్వామ్యాలను బలోపేతం చేయడానికి,



తాము చేయబోయే కొత్త ఉత్పత్తి ఆవిష్కరణలను ప్రదర్శించడానికి, భారతీయ వంటశాలల కోసం ఆరోగ్యకరమైన, అధిక-పనితీరు గల వంట పరిష్కారాలకు అందించటంలో బ్రాండ్ యొక్క నిబద్ధతను పునరుద్ఘాటించడానికి ఈ కార్యక్రమం ఒక అవకాశం అందించింది.ప్రారంభోత్సవంలో బెర్గ్‌నర్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ ఉమేష్ గుప్తా కొత్త శ్రేణిపై తన ఆలోచనలను పంచుకుంటూ “పీట్‌లామ్ కేవలం వంట సామాగ్రి కంటే ఎక్కువ – ఇది మన మూలాలకు తిరిగి రావడం. అందం, పనితీరు, సాంస్కృతిక ఔచిత్యాన్ని మిళితం చేస్తూ ఆధునిక భారతీయ వంటగది కోసం మేము క్లాసిక్ ఇత్తడి పాత్రలను వైవిధ్యంగా పునరావిష్కరిస్తున్నాము. నేటి గృహ చెఫ్‌లకు, సాంప్రదాయ వంట పదార్థాలను మరింత అందుబాటులోకి తీసుకురావడంలో, క్రియాత్మకంగా మరియు కావాల్సినదిగా చేయడంలో ఈ ఆవిష్కరణ ఒక ముందడుగు.” అని అన్నారు.

# నీటి కరవుతో పాక్ విలవిల..

## సింధు జలాల ఒప్పందం రద్దుతో పెరిగిన ఇబ్బందులు.. వ్యవసాయానికి కటకట.. స్వయంకృతాపరాధమేగా?



**పాకిస్థాన్ నీటి కొరతతో విలవిలలాడుతోంది. ఇంత కాలంగా జలవనరుల విషయంలో భారత్ ఉదారతపై ఆధారపడి ఉన్న పాకిస్థాన్.. ఉగ్రవాదానికి, ఉగ్రవాదులకు అండదండలు అందిస్తూ భారత్ లో హింసను ప్రేరేపిస్తూ వచ్చింది. పహల్గాం ఉగ్రదాడితో భారత్ ఇక అమీతుమీ తేల్చుకోవాలని డిసైడ్ అయ్యింది. ఆపరేషన్ సిందూర్ తో పాకిస్థాన్ సైనిక పాటవానికి ఆయువుపట్టులాంటి వైమానిక స్థావరాలను ధ్వంసం చేయడమే కాకుండా, ఆ దేశ భూభాగంలోని ఉగ్ర స్థావరాలను సైతం లేపేసింది. అంతే కాకుండా సింధు జలాల ఒప్పందం నుంచి వైదొలగింది. దీంతో పాకిస్థాన్ ఇప్పుడు నీటి కొరతతో పహల్గాం ఉగ్రదాడి అనంతరం భారత్ వ్యూహాత్మకంగా తీసుకున్న నిర్ణయం పాకిస్థాన్ ను దిక్కుతోచని స్థితిలోకి నెట్టేసింది**

ఆర్థిక సంక్షోభం, తిరుగుబాటు, ఉగ్రవాదంతో సతమతం అవుతున్న ఆ దేశాన్ని ఇప్పుడు "నీటి సంక్షోభం" భయపెడుతోంది ఈ ఏడాది ఖరీఫ్ సాగు గణనీయంగా దెబ్బతినే ప్రమాదం నెలకొంది. మంగళా (జీలమ్ నదిపై), టర్బేలా (సింధూ నదిపై) ప్రధాన జలాశయాల్లో నీటి నిల్వ 50% కంటే తక్కువకు పడిపోయాయి.. దీనికి తోడు చీనాబ్ నది ప్రవా హాన్ని భారత్ నియంత్రిం చడం పరిస్థితిని మరింత సంక్లిష్టంగా మారింది పంజాబ్ ప్రావిన్స్లో ఖరీఫ (వానాకాలం పంటల) విత్తే కాలం దగ్గర పడుతున్న నేపథ్యంలో నీటి సమస్య తీవ్రమైంది.



### వ్యవ సాయ రంగం కుదేలు

సింధు జలాల ఒప్పందాన్ని రద్దు చేసుకుంటున్నట్లు భారత్ ప్రకటించిన సమయంలో అదే జరిగితే నదిలో పారేది నీరు కాదు నెత్తురు అంటూ ప్రగల్భాలు పలగిన పాకిస్థాన్ ఇప్పుడు నీటి చుక్కకోసం అల్లల్లాడాల్సిన పరిస్థితిలో పడింది. ఇప్పుడు పాకిస్థాన్లో తాగు నీరు, సాగునీరు కోసం వెంపర్లడాల్సిన పరిస్థితి ఉంది. ఆ దేశ వ్యవ సాయ రంగం కుదేలైంది. ప్రధానంగా మంగ్లా, తర్బేలా డ్యామ్లలో నీటి నిల్వలు ప్రమాదకర స్థాయికి పడిపోయాయి.

పాకిస్తాన్ లోని రెండు ముఖ్యమైన ఆనకట్టలు సింధు నదిపై ఉన్న తర్బెలా, జీల్ నదిపై ఉన్న మంగ్లాలో నీరు తగ్గపోతున్నట్లు అక్కడి అధికారులు చెబుతున్నారు. తీవ్రమైన వేడి వాతావరణం నీటి కొరతకు ఒక కారణం కాగా, ఇక చీనాబ్ నది నీటిని భారత్ సమర్థవంతంగా అడ్డుకోవడంతో పాకిస్తాన్ కష్టాలు మరింత పెరిగాయి. పాకిస్తాన్ ప్రభుత్వం విడుదల చేసిన తాజా డేటా ప్రకారం, జూన్ 02, 2025 నాటికి సింధు నదీ వ్యవస్థలో (పాకిస్తాన్ పంజాబ్ ప్రావిన్స్ లోపల) నీటి లభ్యత 2024 జూన్ 02తో పోలిస్తే 10.3 శాతం తగ్గింది. నైరుతి రుతుపవనాలు ప్రారంభానికి ఇంకా కనీసం నాలుగు వారాల సమయం ఉన్నందున రాబోయే వారాల్లో ఈ పరిస్థితి మరింత దిగజారవచ్చని తెలుస్తోంది.

జూన్ 2, 2025 నాటికి పంజాబ్ ప్రావిన్స్లో మొత్తం నీటి లభ్యత కేవలం 1,28,800 క్యూసెక్కులు, ఇది గత సంవత్సరం అదే నెలలో అందుబాటులో ఉన్న నీటి కంటే 14,800 క్యూసెక్కులు తక్కువ. ఖరీఫ్ విత్తే కాలం ప్రారంభమైనందున, నైరుతి రుతుపవనాలు జూన్ చివరి నాటికి పంజాబ్ ప్రావిన్స్ చేరుకునే అవకాశం లేకపోవడంతో నీటి కొరత ఆ దేశ రైతులకు పెద్ద విపత్తుగా మారొచ్చు.



### మట్టాల గురించి ముందస్తు సమాచారం

భారత్ నీటి మట్టాల గురించి ముందస్తు సమాచారం ఇవ్వకపోతే, పాకిస్తాన్కి కరువు, వరద పరిస్థితులపై అవగాహన ఉండదు. ఫలితంగా వర్షాకాలంలో వరదలు సంభవిస్తే పాక్ తీవ్రంగా నష్టపోవడం ఖాయం. ఇప్పటికే పంజాబ్, సింధ్ రాష్ట్రాల్లో ఖరీఫ్ సాగు ప్రశ్నార్థకంగా మారింది. పాకిస్థాన్ ఐఆర్ఎస్ఏ తాజా నివేదిక ప్రకారం, మొత్తం ప్రవాహంలో 21 శాతం నీటి కొరత ఏర్పడింది. రెండు ప్రధాన డ్యామ్లైన మంగ్లా, తర్బేలాలలో ప్రవాహ శాతం 50 శాతం వరకూ పడిపోయింది. ఇది వేసవి పంటల సాగుపై అత్యంత తీవ్ర ప్రభావం చూపుతుందనడంలో సందేహం లేదు. చీనాబ్ నదిలో ప్రవాహం కూడా గణనీయంగా తగ్గిపోయింది.

### ఒప్పందం తాత్కాలికంగా అమలు చేయకపోతే ?

భారత్ ఈ ఒప్పందాన్ని తాత్కాలికంగా అమలు చేయకపోవడం వల్ల పాకిస్థాన్పై తీవ్ర ప్రభావం పడుతుం దని నిపుణులు చెబుతున్నారు. గతంలో ఇండస్ వాటర్ కమిషనర్గా పనిచేసిన ప్రదీప్ కుమార్ సక్సేనా.. ప్రస్తుతం భారత దేశానికి ఉన్న అవకాశాలను వివరించారు. "భారతదేశం ఎగువ ప్రవాహ దేశంగా ఉండడం వల్ల.. అవసరమైతే ఈ నిర్ణయం ఒప్పందం రద్దుకు తొలి అడు గు కావచ్చు" అని ఆయన అభిప్రాయ పడ్డారు. ఒప్పం దంలో రద్దు గురించి స్పష్టమైన నిబంధనలు లేకపోయిన ప్పటికీ.. వియన్నా ఒప్పందం లోని ఆర్టికల్ 62 ప్రకారం.. పరిస్థితుల్లో కీలకమైన మార్పులు వచ్చినపుడు ఒప్పందాన్ని ముగించవచ్చని ఆయన అన్నారు.

### ఆర్థిక వ్యవస్థపై దెబ్బ:

నీటి సరఫరా కట్ చేస్తే.. వ్యవసాయ ఉత్పత్తి దెబ్బతిని, ఆర్థిక వ్యవస్థ తీవ్రంగా ప్రభావితమయ్యే అవకాశముంది. విద్యుత్ ఉత్పత్తి తగ్గితే, పరిశ్రమలు, గృహ వినియోగంపై ప్రభావం పడుతుంది.



### దౌత్య పరమైన సమస్యలు:

ఈ చర్యపై పాకిస్థాన్.. ప్రపంచ బ్యాంకును, అంతర్జాతీయ న్యాయ సంస్థలను ఆశ్రయించవచ్చని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఇది భారత్-పాక్ మధ్య దౌత్యపరమైన వివాదాన్ని తీవ్రతరం చేసే అవకాశం ఉంది. స్వాతంత్ర్యం తర్వాత సింధు బేసిన్ విభజన సమస్యకు పరిష్కారంగా తయారైన ఈ ఒప్పందం.. ప్రస్తుతం ఉగ్రవాద దాడుల ఫలితంగా తిరిగి వివాదాస్పదంగా మారే అవకాశముంది.

## భూగర్భ జలాలు వేగంగా క్షీణిస్తున్నాయి



ఇప్పటికే పాకిస్తాన్ వాతావరణ శాఖ తక్కువ వర్షపాతం ఉంటుందని అంచనా వేసింది . ఈ కాలంలో కరువు కూడా ఎదురవుతుందని చెప్పింది. ఈ హెచ్చరికను అనుసరించి రావల్పిండి నగర నీరు, పారిశుధ్య సంస్థ-శసనగరవాసుల నీటి అవసరాలకు సంబంధించి ముందు జాగ్రత్త హెచ్చరికను జారీ చేసింది. నగరాన్ని కరువు ప్రభావిత ప్రాంతంగా ప్రకటించింది. పాకిస్తాన్ వార్తాపత్రిక డాన్లో వచ్చిన ఒక నివేదిక ప్రకారం, రావల్పిండిలోని గారిసన్ నగరంలో నివసించే ప్రజలకు నీటి కొరత కరువు కారణంగా ఏర్పడిందని వాసా మేనేజింగ్ డైరెక్టర్ ముహమ్మద్ సలీం అష్రఫ్ తెలిపారు. దీంతో పాటు, జనాభాలో వేగవంతమైన పెరుగుదల, అనేక ఆర్థిక కార్యకలాపాలు, వనరుల కొరత కూడా దీనికి కారణమవుతున్నాయి. వర్షాలు కురవకపోవడంతో ఆనకట్టలు, భూగర్భ జల వనరులు వేగంగా తగ్గిపోయాయని, దీని కారణంగా ప్రజలు నీటి కొరతను ఎదుర్కొంటున్నారని వాసా మేనేజింగ్ డైరెక్టర్ తెలిపారు. రావల్పిండి నగరానికి ప్రతిరోజూ 68 మిలియన్ గ్యాలన్ల నీరు అవసరం కాగా, రావల్-ఖాన్పూర్ ఆనకట్టలు, 490 కి పైగా గొట్టపు బావులు సహా ప్రస్తుత వనరుల ద్వారా 51 నీరు అందించబడుతోంది. శస అధికారుల ప్రకారం, భూగర్భ జలాలు వేగంగా క్షీణిస్తున్నాయి. 1990లలో నీటి మట్టం 100 అడుగులు ఉండేది, కానీ అప్పటి నుంచి 700 అడుగులకు పడిపోయింది.



### ప్రాంతీయ ఉద్రిక్తతలు:

ఇప్పటివరకు ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాల్లో సింధూ నది జలాల ఒప్పందం స్థిరత్వాన్ని ఇచ్చింది. ఇప్పుడు భారత్ తీసుకున్న ఏకపక్ష నిర్ణయం, ఉగ్రదాడుల నేపథ్యంలో పాకిస్తాన్ తో దౌత్య సంబంధాలు మరింత క్షీణించే అవకాశం ఉంది. పరిస్థితులు ఉద్రిక్త మవుతయ్యే ప్రమాదమూ ఉంది.

వాస్తవానికి 1960లో జరిగిన సింధు జలాల ఒప్పందం ప్రకారం భారత్ తన వాటాలోని నదులన్నీ పాకిస్థాన్కు వదిలేసింది. కానీ ఇటీవల ఉగ్రదాడులు, పాక్ వ్యవహార శైలిని పరిగణనలోకి తీసుకొని, భారత ప్రభుత్వం పునఃసమీక్ష ప్రక్రియ ప్రారంభించింది. ఇది చారిత్రక దృష్టిలో ఒక పెద్ద మలుపు. ఇక ఈ పరిణామాలతో పాకిస్థాన్ లోపలే రాజకీయ ఒత్తిడులు పెరిగే అవకాశం ఉంది. ఉగ్రవాదానికి తగిన మూల్యం చెల్లించాల్సిన పరిస్థితిని భారత్ జలరహితంగా రూపొందించడం ఇప్పుడు అంతర్జాతీయంగా చర్చనీయాంశంగా మారింది.

**బి.వి.రమణ**
**94407 40015**



## సింధు జలాల ఒప్పందం ఏంటి?

సింధు నదీ జలాల వినియోగానికి సంబంధించి భారతదేశం, పాకిస్థాన్ మధ్య ప్రపంచ బ్యాంకు మధ్యవర్తిత్వంలో 1960 సెప్టెంబర్ 19న ఒక ఒప్పందం కుదిరింది. చరిత్ర ప్రకారం ఆ రోజు పాకిస్తాన్ లోని కరాచీ నగరంలో అప్పటి భారత ప్రధాని జవహర్లాల్ నెహ్రూ, పాకిస్థాన్ అధ్యక్షుడు ఫీల్డ్ మార్షల్ అయూబ్ ఖాన్.. ఈ ఒప్పందానికి అంగీకారం తెలుపుతూ సంతకాలు చేశారు. సింధు నది, దాని ఐదు ఉపనదులు అయిన.. ఝీలం, రావి,బియాస్, సట్లెజ్, చీనాబ్ లపై రెండు దేశాలకు ఉన్న హక్కులు, బాధ్యతలను ఈ ఒప్పందం స్పష్టంగా పేర్కొంది. ఈ ఒప్పందం ప్రకారం.. తూర్పు నదులైన రావి, బియాస్, సట్లెజ్ జలాల వినియోగంపై భారతదేశానికి పూర్తి హక్కులు ఉన్నాయి. అయితే పశ్చిమ నదులైన సింధు, ఝీలం, చీనాబ్పై ప్రధాన హక్కులు పాకిస్థాన్కు ఉన్నప్పటికీ.. వాటిపై భారతదేశం నిర్దిష్ట పరిమితుల మధ్య జలవిద్యుత్ ఉత్పత్తి, గృహ వినియోగం, సాగు అవసరాల కోసం నీటిని వినియోగించకునేందుకు ఒప్పందం ప్రకారం అనుమతి ఉంది. ఈ ఒప్పందం అమలు కోసం, పర్యవేక్షణ, వివాద పరిష్కారానికి 'శాశ్వత సింధు కమిషన్' ఏర్పాటైంది.



సూర్య
విజయవాడ
బుధవారం
4 జూన్ 2025



suryachitramagazine@gmail.com

సూర్య సినిమా

# 'కుబేర' నుంచి సెకండ్ సింగిల్



ధనుష్-నాగార్జున హైలీ యాంటిసిపేటెడ్ యాక్షన్-ప్యాక్డ్ డ్రామా 'కుబేర' టీం దూకుడుగా ప్రమోషన్స్ చేస్తోంది. తాజాగా రిలీజ్ చేసిన సెకండ్ సింగిల్ అనగనగ కథ సినిమా పవర్ ఫుల్ మోరల్ కోర్ కి పర్ఫెక్ట్ మ్యూజిక్ ప్రజెంటేషన్ ని అందిస్తోంది. శేఖర్ కమ్ముల దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంపై అంచనా లని పెంచుతూ కొత్త సాంగ్ సినిమా సారాంశాన్ని తెలియజేస్తోంది. ఇది దురాశ, అవినీతి మధ్యలో చిక్కుకున్న దుర్బలమైన మానవత్వం ఇతివృత్తాలతో డీప్ గా కనెక్ట్ అయ్యే సాంగ్. చార్ట్‌బస్టర్ మాస్ నంబర్‌లకు పేరుగాంచిన రాక్‌స్టార్ దేవి శ్రీ ప్రసాద్ ఈ అనగనగ కథ ని మనసుని కదిలించే ట్రాక్ గా కంపోజ్ చేశారు. గేయ రచయిత చంద్రబోస్ ఆర్థిక అసమతుల్యత, డబ్బు అవినీతి ప్రభావం వంటి సమస్యలను పరిష్కరించడానికి లోతైన పదాలతో అందించిన సాహిత్యం అద్భుతంగా వుంది. ఈ పాట నైతిక దిక్సూచిగా, ప్రేక్షకులకు ఎమోషనల్‌గా కనెక్ట్ అవుతోంది. హైదే కార్తీ, కరీముల్లా వోకల్స్ ట్రాక్ కు మరింత ఎనర్జీ నింపాయి. ధనుష్, నాగార్జున డిఫరెంట్ అవతార్స్ లో కనిపించడం ఆకట్టుకుంది. వారి ఎక్స్‌ప్రెషన్స్ డిఫరెంట్ ఐడియాలజీని ప్రజెంట్ చేస్తున్నాయి. సంపద, హోదాపై వ్యామోహంతో ఉన్న సమాజం ఒత్తిళ్ల ద్వారా రూపొందించబడిన కాంప్లెక్స్ క్యారెక్టర్స్ ని సూచించే స్నిప్పెట్‌లలో వారి పెర్ఫార్మెన్స్ ఎమోషనల్ గా వుంది. రష్మిక మందన్న హీరోయిన్‌గా నటిస్తుండగా, జిమ్ సర్బ్ కీలక పాత్రలో కనిపించనున్నారు.

# జూన్ 6న బద్మాషులు విడుదల

శంకర్ చేగూరి దర్శకత్వంలో బి. బాలకృష్ణ, రమా శంకర్ నిర్మించిన తాజా చిత్రం బద్మాషులు. ఈ చిత్రంలో మహేష్ చింతల, విద్యాసాగర్, బలగం సుధాకర్ రెడ్డి, మురళీధర్ గౌడ్, కవితా శ్రీరంగం, దీక్ష కోటేశ్వర్ కీలకపాత్రలో నటించారు. ఇటీవల విడుదలైన బద్మాషులు చిత్ర ట్రైలర్ కి మంచి రెస్పాన్స్ వచ్చింది. వినోదం అందించే సన్నివేశాలు, మంచి కామెడీ తో ట్రైలర్ బాగా వైరల్ అయింది. ఈ చిత్రం జూన్ 6న రిలీజ్ అవుతున్న సందర్భంగా చిత్ర యూనిట్ తాజాగా ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహించింది. ఈ కార్యక్రమంలో దర్శకులు తరుణ్ భాస్కర్, మాలిక్ రామ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ చిత్ర ప్రీ రిలీజ్ ఈవెంట్ కి ముఖ్యఅతిథిగా హాజరైన డైరెక్టర్ తరుణ్ భాస్కర్ మాట్లాడుతూ.. చాలామంది కామెడీ ని చాలా తేలిగ్గా తీసిపారేస్తుంటారు. కానీ ఆ కామెడీ సన్నివేశాలు వెనుక ఎంత కష్టం, నిజాయితీ దాగుందనేది చూసే వాళ్లకి అర్థం కాదు. ఆ సీన్లు రాసిన వాళ్లకే తెలుస్తుంది. పెళ్లిచూపులు చిత్రంలో కామెడీ సన్నివేశాలు



రాస్తున్నప్పుడు మా నాన్న ఆరోగ్యం చాలా సీరియస్‌గా ఉంది. చాలా టెన్షన్ పడుతూ రాత్రి వేళల్లో ఆ సన్నివేశాలు రాసాను. మన టాలెంట్ తో నిజాయితీగా ప్రయత్నిస్తే మన కష్టానికి వడ్డీతో సహా ప్రతిఫలం దక్కుతుంది. మా నాన్న కి కోపం వచ్చినప్పుడు నన్ను కామన్ గా తిట్టే పదం బద్మాష్. బద్మాషులు చిత్రం మంచి విజయం సాధించాలి. ఆరవ తేదీ ప్రతి ఒక్కరు ఈ చిత్రాన్ని చూడండి అని తరుణ్ భాస్కర్ అన్నారు. బద్మాషులు చిత్ర డైరెక్టర్ శంకర్ చేకూరి మాట్లాడుతూ.. తరుణ్ భాస్కర్ అన్న ఈ చెత్త ప్రీ రిలీజ్ కి వచ్చి బద్మాష్ లో చిత్రాన్ని మరో స్థాయికి పెంచారు. అందుకు ఆయనకు కృతజ్ఞతలు. బద్మాషులు మూవీ రెండు గంటల పాటు ఫన్ రైడ్ గా సాగుతుంది. హాస్యం అందిస్తూనే ఒక మంచి మెసేజ్ ఈ కథ ద్వారా అందించాం అని అన్నారు.

## టీఎస్ఆర్ మూవీ మేకర్స్

# 'ప్రొడక్షన్ నెంబర్ 3'

టీఎస్ఆర్ మూవీ మేకర్స్ సమర్పణలో ప్రొడక్షన్ నెంబర్3గా రూపొందిన కొత్త చిత్రం షూటింగ్ విజయవంతంగా ముగిసింది. తిరుపతి శ్రీనివాసరావు నిర్మాణ సారథ్యంలో, ఆదినారాయణ పినిశెట్టి దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రం ప్రేక్షకుల హృదయాలను ఆకట్టుకోనుంది. నటుడు హరికృష్ణ హీరోగా, భవ్యశ్రీ హీరోయిన్‌గా నటించిన ఈ సినిమా ప్రేమ, త్యాగం, కుటుంబ విలువలను ఆవిష్కరిస్తూ భావోద్వేగాలతో నిండిన కథాంశంతో రూపొందింది. సినిమాటోగ్రఫీ బాధ్యతలను ప్రభాకర్ రెడ్డి నిర్వహించగా, గౌతమ్ రవిరామ్ సంగీతం సినిమాకు ప్రాణం పోసింది. విజయ్ కందుకూరి రచించిన సంభాషణలు కథను మరింత బలపరిచాయి. ప్రేమ, త్యాగం, కుటుంబ బంధాలను ఆలంబనగా చేసుకున్న ఈ చిత్రం ప్రేక్షకులకు ఒక భావోద్వేగ అనుభవాన్ని అందించనుంది. షూటింగ్ పూర్తయిన సందర్భంగా నిర్మాత తిరుపతి శ్రీనివాసరావు మాట్లాడుతూ, "మా బృందం అంకితభావంతో పని చేసింది. ఈ సినిమా అందరి హృదయాలను తాకుతుందని ఆశిస్తున్నాం" అన్నారు. దర్శకుడు ఆదినారాయణ మాట్లాడుతూ, "ప్రేక్షకులకు ఒక అర్థవంతమైన కథను అందించడమే మా లక్ష్యం" అని తెలిపారు. త్వరలో విడుదల తేదీని, ఆసక్తికరమైన టైటిల్ తో ప్రకటించనున్న చిత్ర బృందం, ప్రేక్షకుల నుంచి గొప్ప ఆదరణ ఆశిస్తోంది.



# డిసెంబర్ 5న వరల్డ్ వైడ్ "రాజా సాబ్"



రెబల్ స్టార్ ప్రభాస్, టాలెంటెడ్ డైరెక్టర్ మారుతి, ప్రెస్టీజియస్ ప్రొడక్షన్ హౌస్ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ కాంబి నేషన్‌లో రూపొందుతున్న క్రేజీ మూవీ "రాజా సాబ్" రిలీజ్ డేట్ వచ్చేసింది. ఈ చిత్రాన్ని డిసెంబర్ 5న వరల్డ్ వైడ్ గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు తీసుకొస్తున్నట్లు మేకర్స్ ప్రకటించారు. ఈ నెల 16న ఉదయం 10.52 నిమిషా లకు "రాజా సాబ్" టీజర్ విడుదల చేయబోతున్నారు. ఈ మోస్ట్ అవేటెడ్ అనౌన్స్ మెంట్ తో రెబల్ ఫ్యాన్స్ తో పాటు మూవీ లవర్స్ హ్యాపీగా ఫీలవుతున్నారు. ఈ అనౌన్స్ మెంట్ సందర్భంగా విడుదల చేసిన పోస్టర్‌లో ప్రభాస్ డబ్బులతో నిండి ఉన్న గదిలో ఫెరోషియస్‌గా కనిపించడం ఆసక్తి కలిగిస్తోంది. మరోవైపు "రాజా సాబ్" రిలీజ్ డేట్, టీజర్ రిలీజ్ అనౌన్స్ మెంట్ సోషల్ మీడియాలో సెన్సేషన్ క్రియేట్ చేస్తోంది. "రాజా సాబ్" సినిమాను భారీ ప్రొడక్షన్ వ్యా ల్యూస్‌తో అన్ కాంప్రమైజ్డ్‌గా నిర్మిస్తున్నారు నిర్మాత టీజీ విశ్వప్రసాద్. ప్రభాస్ ఇప్పటిదాకా చేయని రొమాంటిక్ హారర్ జానర్‌లో ఈ సినిమాను దర్శకుడు మారుతి రూపొందిస్తుండటంతో ఈ సినిమా మీద అందరిలో క్యూరి యాసిటీ ఏర్పడుతోంది. "రాజా సాబ్" సినిమాతో ప్రేక్షకులకు ఎవర్ గ్రీన్ సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్ ఇవ్వబోతు న్నారు డైరెక్టర్ మారుతి. సినిమాతో ప్రేక్షకులకు ఎవర్ గ్రీన్ సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్ ఇవ్వబోతున్నారు డైరెక్టర్ మారుతి.

# జూలై 11న 'ఘాటి'



క్వీన్ అనుష్క శెట్టి, క్రిష్ జాగర్లమూడి దర్శకత్వం వహించిన మోస్ట్ అవైటెడ్ మూవీ 'ఘాటి' గ్లింప్స్‌లో ఇంటెన్స్ వైలెంట్ క్యారెక్టర్‌లో అం దరినీ ఆశ్చర్యపరిచారు. అనుష్క పుట్టినరోజున విడుదలైన గ్లింప్స్ అద్భుత మైన స్పందన వచ్చింది. దీని తర్వాత, తమిళ స్టార్ విక్రమ్ ప్రభు ఇంటెన్స్ అవతార్‌లో కనిపించిన క్యారెక్టర్ గ్లింప్‌ను మేకర్స్ విడుదల చేశారు. ఇది సినిమాపై ఉన్న బజ్‌ను మరింత పెంచింది. ఘాటిని యు.వి. క్రియేషన్స్ సమర్పిస్తుంది. రాజీవ్ రెడ్డి, సాయి బాబు జాగర్లమూడి నిర్మిస్తారు. మేకర్స్ సినిమా రిలీజ్ డేట్ అప్‌డేట్ ఇచ్చారు. ఘాటి జూలై 11న రిలీజ్ కానుంది. మేకర్స్ త్వరలో ప్రమోషన్స్‌ని కిక్ స్టార్ట్ చేయనున్నారు. రిలీజ్ డేట్ పోస్టర్‌లో అనుష్క, విక్రమ్ ప్రభు నది గుండా సంచులు మోసుకుంటూ వెళుతున్న విజువల్స్ ఇంటెన్స్ జర్నీని సూచిస్తున్నాయి. 'ఘాటి' అనుష్క శెట్టి, దర్శకుడు క్రిష్ సక్సెస్ ఫుల్ మూవీ 'వేదం'తర్వాత కలిసిన చేస్తున్న హైలీ యాంటిసిపేటెడ్ ప్రాజెక్ట్. అనుష్క, యు.వి. క్రియేషన్స్‌తో నాలుగో సారి కలిసి వర్క్ చేయడం మరో విశేషం. ఈ చిత్రానికి టాప్ టెక్నికల్ టీమ్ పని చేస్తున్నారు. మనోజ్ రెడ్డి కాటసాని సినిమాటోగ్రఫీని అందిస్తుం డగా, నాగవెల్లి విద్యాసాగర్ సంగీతం అందిస్తున్నారు. ఈ చిత్రానికి తోట తరణి ఆర్ట్ డైరెక్టర్ కాగా, చాణక్య రెడ్డి తూరుపు, వెంకట్ ఎన్ స్వామి ఎడిటర్. సాయిమాధవ్ బుర్రా మాటలు రాశారు. ఈ చిత్రం హై బడ్జె ట్‌తో, అత్యు న్నత స్థాయి సాంకేతిక ప్రమాణాలతో భారీ స్థాయిలో రూపొందుతోంది.

# 'షష్టిపూర్తి' టీమ్ ని అభినందించిన ఇళయరాజా



" మా 'షష్టిపూర్తి' చిత్రానికి ఇంత క్రేజు, గుర్తింపు లభించడానికి ప్రధాన కారణం ఇళయరాజా గారు. ఆయన ప్రోత్సాహాన్ని జీవితాంతం గుర్తు పెట్టుకుంటాను. ఇదే ఊపుతో 'మా ఆయి క్రియేషన్స్ బ్యానర్' లో మరిన్ని మంచి సినిమాలు తీస్తాను. హీరోగా, నిర్మాతగా చాలా వృద్ధి లోకి వస్తావని ఆయన నన్ను మనస్ఫూర్తిగా ఆశీర్వదించారు. ఇంతకన్నా నాకేం కావాలి" అని సంబరపడిపోయారు రూపేష్. నటకిరీటి డా. రాజేంద్ర ప్రసాద్, అర్చన, రూపేశ్, ఆకాంక్ష ప్రధాన పాత్రల్లో మా ఆయి క్రియేషన్స్ బ్యానర్ పై రూపేశ్ నిర్మించిన చిత్రం 'షష్టిపూర్తి'. పవన్ ప్రభ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రం మే 30న విడుదలై, ప్రజాదరణ పొందు తోంది. ఇళయరాజా పుట్టిన రోజు సందర్భంగా మంగళవారం ఉదయం చెన్నై వెళ్లి మరీ ఇళయరాజాకు జన్మదిన శుభాకాంక్షలు తెలియచేసింది 'షష్టిపూర్తి' బృందం. డా. రాజేంద్ర ప్రసాద్, ఇళయరాజా కు పుష్పాభిషేకం చేశారు. ఈ సందర్భంలో డా. రాజేంద్ర ప్రసాద్ 'ఏప్రిల్ 1 విడుదల', ' ప్రేమించు పెళ్ళాడు' చిత్రాల్లోని పాటల్ని పాడితే, "బాగా పాడుతున్నావ్ ప్రసాద్ " అని మెచ్చుకున్నారు. ఇళయరాజా గంటసేపు రాజేంద్ర ప్రసాద్, రూపేష్, పవన్ ప్రభ, పాటల రచయిత చైతన్య ప్రసాద్, కెమెరామెన్ రామ్ తో ముచ్చటించి, 'షష్టిపూర్తి' లాంటి మంచి ప్రయత్నం చేసినందుకు అభినందించారు.

# "చెన్నై లవ్ స్టోరీ" టైటిల్, గ్లింప్స్

సక్సెస్ ఫుల్ హీరో కిరణ్ అబ్బవరం, యంగ్ టాలెంటెడ్ హీరోయిన్ శ్రీ గౌరి ప్రియ జంటగా "కలర్ ఫోటో", "బేబి" వంటి కల్ట్ క్లాసిక్ మూవీస్ ప్రేక్షకులకు అందించిన దర్శక నిర్మాత సాయి రాజేశ్, ప్రొడ్యూసర్ ఎస్ కేఎన్ కాంబినేషన్‌లో రూపొందుతున్న క్రేజీ మూవీకి "చెన్నై లవ్ స్టోరీ" టైటిల్ ఖరారు చేశారు. బ్లాక్ బస్టర్ డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా చేతుల మీదుగా ఈ సినిమా టైటిల్‌తో పాటు గ్లింప్స్ రిలీజ్ చేశారు. ఈ చిత్రాన్ని అమృత ప్రొడక్షన్స్, మాస్ మూవీ మేకర్స్ బ్యానర్స్‌పై సాయి రాజేశ్, ఎస్ కేఎన్ నిర్మిస్తు న్నారు. సాయి రాజేశ్ కథను అందిస్తున్న ఈ చిత్రానికి రవి నంబూరి దర్శకత్వం వహి స్తున్నారు. తొలి ప్రేమేం తోపు కాదు, ఫస్ట్ లవ్ ఫెయిలైతే బెస్ట్ లవ్ ఎక్కడో మొదలువు తుందని



చెబుతూ సాగిన గ్లింప్స్ ఆకట్టుకుంటోంది. ఈ గ్లింప్స్‌లో హీరో కిరణ్ అబ్బవరం ఫ్రెష్ లుక్ లో కనిపిస్తున్నారు. శ్రీ గౌరి ప్రియ స్క్రీన్ ప్రెజెన్స్ ఇంప్రెస్ చేసింది. సముద్రపు ఒడ్డున ఈ జంట ఫస్ట్ లవ్, బెస్ట్ లవ్ గురించి మాట్లాడుకున్న సంభాషణ ఆసక్తికరంగా, ఆలోచింపజేసేలా సాగింది. 'తొలి ప్రేమకు మరణం లేదు' అనే "బేబి" సినిమాలోని ఫేమస్ డైలాగ్ ను హీరోయిన్ చెబుతూ తొలిప్రేమే గొప్పదని అంటుంది. అందుకు హీరో స్పందిస్తూ 'తొలి ప్రేమేం తోపు కాదు, ఫస్ట్ లవ్ ఫెయిలైతే బెస్ట్ లవ్ ఎక్కడో మొదలువుతుంది..' అని సమా ధానం చెబుతాడు. అంతం వరకు అనంతమై సాగే ఈ జీవితంలో తొలి ప్రేమ ఒక మజిలీ మాత్రమేనని, అదే తుది కాదనే కాన్సెప్ట్‌ను ఈ గ్లింప్స్ ద్వారా మేకర్స్ అందంగా తెలియజేశారు. ఈ గ్లింప్స్ కు 'తొలి ప్రేమే తోపు కాదే తోపు కాదే..' అంటూ మెలొడీ బ్రహ్మ మణిశర్మ బ్యూటిఫుల్ బీజీఎం సాంగ్ కంపోజ్ చేశారు.

# 'దేవిక అండ్ డానీ' వంటి వెబ్ సిరీస్ చేయటం నా అదృష్టంగా భావిస్తున్నాను



జియోహాట్‌స్టార్, డిస్నీం హాట్‌స్టార్ నుంచి జియో హాట్ స్టార్‌గా పున: నిర్మితమై ఎప్పటికప్పుడు ప్రేక్షకులకు తిరుగులేని, బెస్ట్ ఎంటర్‌టైన్‌మెంట్‌ను అందిస్తోన్న సంగతి తెలిసిందే.తాజాగా హాట్‌స్టార్ స్పెషల్స్‌లో భాగంగా, ఈ ఓటీటీ ప్లాట్‌ఫామ్ 'దేవిక అండ్ డానీ' అనే వెబ్ సిరీస్‌ను జూన్6 నుంచి అందిస్తుంది. ఈ వెబ్‌సిరీస్‌లో రీతూ వర్మ, సూర్య వశిష్ట, శివ కందుకూరి, సుబ్బరాజు ప్రధాన పాత్రల్లో నటిస్తుండగా, కోవై సరళ, సోనియా సింగ్, గోకరాజు రమణ, శివన్నారాయణ, వివా హర్ష, షణ్ముఖ్, అభినయ శ్రీ, మౌనికా రెడ్డి, ఈశ్వర్య వుల్లింగల తదితరులు ఇతర కీలక పాత్రల్లో నటించారు. బి.కిషోర్ దర్శకత్వంలో సుధాకర్ చాగంటి దీన్ని నిర్మించారు. జూన్6 నుంచి ఈ సిరీస్ జియో హాట్‌స్టార్‌లో స్ట్రీమింగ్ కానుంది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో... నిర్మాత సుధాకర్ చాగంటి మాట్లాడుతూ "'దేవిక అండ్ డానీ' వంటి సిరీస్‌తో మీ ముందుకు రానుండటం ఎంతో ఆనందంగా ఉంది. ఇది ఏడు ఎపిసోడ్స్ ఉన్న సిరీస్. జియో హాట్‌స్టార్ వారు ఎంతగానో సపోర్ట్ చేశారు. జూన్6న స్ట్రీమింగ్ కానున్న ఈ సిరీస్‌ను ఎంతగానో ఎంజాయ్ చేస్తారు. ఎంటర్‌టైన్మెంట్, ఎమోషన్స్ సహా అన్నీ ఎలిమెంట్స్ ఉండే సిరీస్ ఇది. నందినిగారికి థాంక్స్. ఆమె ఎంతో సపోర్ట్ చేశారు. దర్శకుడు కిషోర్‌గారు సిరీస్‌ను చక్కగా తెరకెక్కించారు. వెంకట్‌గారు ఫెంటాస్టిక్ విజువల్స్ అందించారు. దీపక్‌రాజ్‌గారు కథ, డైలాగ్స్ ఇచ్చినందుకు ఆయనకు స్పెషల్ థాంక్స్. దేవిక పాత్రలో రీతూవర్మ అద్భుతంగా నటించారు. ఓ పల్లెటూరులో ఉండే ఓ అమ్మాయి ఎలా ఎదిగిందనే కథతో ఇది రూపొందింది. డానీ పాత్రలో సూర్య, సుబ్బు పాత్రలో శివ కందుకూరి చక్కగా నటించారు. అందరికీ థాంక్స్" అన్నారు.

# "నరివెట్ట"లో ఎమోషన్స్ సీన్స్ లో ప్రేక్షకులను కట్టిపడేసిన "టొవినో థామస్"

మలయాళ హీర టొవినో థామస్ నటించిన లేటెస్ట్ కాప్ యాక్షన్ డ్రామా చిత్రం 'నరివెట్ట' మలయాళంతో పాటు తెలుగులో విడు దలై మంచి విజయం సాధించింది, టొవినో నటనకు ప్రసంశలు వస్తు న్నాయి. మలయాళంలో మంచి ఫాలోయింగ్ ఉన్న ఈ హీరోకు తెలుగు లోనూ మంచి గుర్తింపు దక్కింది. నరివెట్ట సినిమా చూస్తూ ఎమోషనల్ అయిన ఆడియన్స్, మలయాళంలో అలాగే తెలుగు లోను సక్సెస్ ఫుల్ గా థియేటర్స్ లో ప్రదర్శింపబడుతున్న ఈ సినిమాను చూసి ఆడియన్స్ బావోద్వేగానికి లోనవుతున్నారు, ఈ విషయాన్ని తన సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన హీరో టొవినో థామస్. 'ఐడెంటిటీ' 'ఏఆర్ఎమ్' మూవీస్‌లో టొవినో తన పాత్రతో ప్రేక్షకుల్లో మంచి ఇమేజ్ దక్కించు కున్నాడు. లేటెస్ట్‌గా నరివెట్ట సినిమా ద్వారా ఇలా పోలీస్ స్టోరీ చిత్రంతో రావడంతో తెలుగు ప్రేక్షకుల్లో బజ్ క్రియేట్ అయ్యింది. ఇక ఈ సిని మాను అనురాజ్ మనోహర్ డైరెక్ట్ చేస్తుండగా అబిన్ జోసెఫ్ ప్రొడ్యూస్ చేశారు.



PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044-